
# పాత పాటలు



మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# పాత

# సినిమా పాటలు

## ప్రముఖ గాయనీ గాయకులు పాడిన
## పాత మధుర గీతాలు


పాటల సేకరణ :

**వేమూరి సుబ్రహ్మణ్యం**

రాజమండ్రి.



ప్రకాశకులు :

**ఆకుల నరసింహమూర్తి**

బుక్ సెల్లర్స్, రాజమహేంద్రవరం.

2016 వెల : 30-00

# పాత సినీమా పాటలు

**శ్రీకృష్ణార్జున యుద్ధము** **పింగళి, పెండ్యాల** **మాధవపెద్ది సత్యం - స్వర్ణలత**

ప)డు: అంచెలంచెలు లేని మోక్షముచాల కష్టమె భామినీ
మె : కష్టమైనను ఇష్టమేనని కోరినిలచితి చినమునీ
డు : అయిన కుదురుగ ఎదుట కూర్చొని గాలి గట్టిగ పీల్చుమా
మె : స్వామీ- స్వామీ డు:ఏమి ? ఏమి?
మె : నేను పీల్చినగాలి నిలువక అకటా మీపై విసిరెనే
డు : అందుకేమరి అంచెలంచెలు లేని మోక్షము చాలకష్టమె భామిని
డు : అయిన కన్నులు మూసి చూపును ముక్కుకొనపై నిలుపుమా
మె : స్వామీ- స్వామీ డు:ఈ మారేమి?
మె : అచటనిలువక చూపులన్నీ అయ్యోమీపై దూకెనే
డు : అదేమరి అంచెలంచెలు లేని మోక్షము చాలకష్టమె భామిని

**అంతస్తులు** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **భానుమతి**

ప)డు: వినరా విస్సన్నా- నే వేదం చెబుతా వినరన్నా
పేదోళ్ళ నీతిలో బేదాలులేవన్నా ఉన్నప్పుడు హాయిగా పరిగంజి నీళ్ళు
లేకుంటే చాలులే ఆ పంపునీళ్ళు సాటోళ్ళతో సుకపడుట మేలు
చల్లని చెట్టునీడను దొరికే సౌఖ్యం కొంటె రాదులే ॥వినరా॥
1. నీరిడిసిపెడితే సేప బతికుంటదా నీతిడిసిపెడితే
మనిషి పరువుంటదా నిజమాడితే నిష్ఠూరమేగా
అయినా పేదలుకలలోకూడా కల్లాకపటా లాడరుగా ॥వినరా॥
2. లోకాన తాడిసెట్టు ఎత్తయినది ఆ సెట్టు తలదన్నేది ఒకటున్నది
అంతస్తుకి అంతెక్కడుంది ఏడంతస్తుల మేడకు కూడా
పునాది భూమిలో వుండాలి ॥వినరా॥

**అంతస్తులు** **కొసరాజు, కె.వి.మహదేవన్** **భానుమతి & పార్టీ**

ప)డు: దులపర బుల్లోడా- దుమ్ము దులపర బుల్లోడా
చిలిపి కళ్లతో షికార్లు కొట్టే మలపరాములను పిలక పట్టుకొని ॥దులపర॥
1. సిరిగల చుక్కల చీరకట్టుకొని జవాది కలిపిన బొట్టు
పెట్టుకొని వరాలగుమ్మ ముద్దుల బొమ్మ
కాలేజీకి కదిలిందంటె వెకిలి వెకిలిగా వెర్రివెర్రిగా వెంటబడే
రౌడీల బట్టుకొని తళాంగు తధికిణ తకధోం దొంమ్మని ॥దులపర॥

2. సాంప్రదాయమగు చక్కని పిల్ల సాయంకాలం సినిమా కొస్తే
ఇదే సమయమని ఇంతే చాలునని పక్క సీటులో బైఠాయించుకొని
చీకటి మరుగున చేతులు వేసేశిఖండిగాళ్ళను ఒడిసి బట్టుకొని
బృందం చింతబరికెను చేత బట్టుకొని ॥దులపర॥
3. రోడ్డుపట్టనీ కారులున్నవని మూడంతస్తుల మేడలున్నావని
డబ్బుచూసి ఎటువంటి ఆడదీ తప్పకుండ తమ వలలో పడునని
ఈలలు వేసి సైగలు చేసి గోలసేయు సోగ్గాళ్ళను బట్టి
బృందం: వీపుకు బాగా సున్నంబెట్టి ॥దులపర॥
4. మాయా మర్మం తెలియని చిన్నది మంగళగిరి తిరునాళ్లకు పోతే
జనం ఒత్తిడికి సతమత మౌతూ దిక్కుతోచకా తికమక పడితే
సందు చూసుకొని సరసాలకు దిగు గ్రంధసాంగులను కాపువేసుకొని
రమారమణ గోవిందా - ఊఁ రమారమణ గోవిందా హరి యని ॥దులపర॥

**అంతస్తులు** **కొసరాజు, కె.వి.మహదేవన్** **పిఠాపురం, మాధవపెద్దిసత్యం**

ప)డు: దేవుడు మనిషిగ పుట్టాలిరా ఈ మనుషుల భరతం పట్టాలిరా
చ1) : మనిషై పుడితే మలినం సోకీ మనలో ఒకడుగ మారిపోవురా
ధాన్యం చాటుగ దాచేవాళ్ళని దబాయించి బయటేస్తాడోయ్
తిండి కరువుతీరుస్తాడోయ్ ప్రజాసహాయం వుండకపోతే
అతడు మాత్రం ఏంచేస్తాడోయ్ ఆకలెట్లా తీరుస్తాడు- తీరుస్తాడు॥దేవుడు॥
చ1) : డోయ్ డోయ్ డోయ్ డోయ్ నయ్ నయ్ నయ్ నయ్
పాతిపెట్టినా బ్లాకు డబ్బునూ వరసబెట్టి కక్కిస్తాడోయ్
తొక్కిపట్టి సాగదీస్తాడోయ్ గుళ్ళు గోపురాల్ కట్టినవాళ్ళను
కొంత జాలిగా చూస్తాడోయ్ వీలుంటె టైమిస్తాడు- టైమిస్తాడు॥దేవుడు॥
చ3) : లంచాలను భోంచేసేవాళ్ళను రచ్చలోని కీడుస్తాడోయ్
చెవులు పట్టి సాగదీస్తాడోయ్ సరైన సాక్ష్యం చెప్పకపోతే
రుజువేలాగా చేస్తాడూ నిజమేలా రూపిస్తాడే- నిరూపిస్తాడూ
దేవుడు మనిషిగ పుట్టికూడా ఏమిచేయ లేడంటావా
ఈ మాటె వినమంటావా దేవుడెగాదా దేవదేవుడూ
మనిషై చేసే దింతేనోయ్ ఈ కలికాలం మారాలోయ్ మారాలోయ్
కాలంరా కలికాలంరా- లోకమంత ఇంద్రాజలంరా
మనిషిగ బుడితే దేవుడుగూడా మైలపడేదీ ఖాయంరా
డోయ్ డోయ్ డోయ్ డోయ్ నయ్ నయ్ నయ్ నయ్

**మంచి మనసులు** **కొసరాజు, కె.వి.మహదేవన్** **జమునారాణి**

ప)మె: ఎంతా టక్కరివాడు- నా రాజు ఏ మూలనో నక్కినాడు
పంటచేను గట్టుమీద- వంటిగ నే పోతుంటే
వెంట వచ్చినట్టులున్నదీ- ఎవరో వెనక నిలచినట్టులున్నదీగుబులు
గుబులుగా - గుండె జల్లుమని బిక్కు బిక్కు మని చూశాను పక్కున
పక్కనె నవ్వేను ఎవరూ?....... నా నీడ ॥ఎంత॥

చ1 : పొర్లిపారు ఏటిలోన - బుటుకు బుటుకు మునుగుతుంటె
బుగ్గ తాకినట్లున్నదీ- ఎవరో పైటలాగినట్లున్నదిగిలిగింతలు
బెట్టినట్లు- వొడలంతా పులకరించె నీళ్ళనంతా వెదకినాను-
త్రుళ్ళి త్రుళ్ళి పారిపోయెనూ ఎవరూ?..... చేప ॥ఎంత॥

చ2 : అర్ధరాత్రివేళ నేను- ఆదమరచి నిదురపోతే
వద్ద చేరినట్టులున్నదీ- ఎవరో ముద్దులాడినట్టులున్నది చిక్కినాడూ
దొంగయనుకొని, చేయిచాచి పట్టబోతే కంటి కేమి కానరాక-
కరిగి కరిగి పోయేను, ఎవరూ? ........ కల ॥ఎంత॥

**మంచి మనసులు** **ఆచార్య ఆత్రేయ, కె.వి.మహదేవన్** **ఎస్.జానకి**

ప)మె: ఓహో ఓహో పావురమా- వయ్యారీ పావురమా
మావారి అందాలు నీవైన తెలుపుమా 2సార్లు॥ఓహో॥

చ1 : మనసు మధురమైనది- మమతలు నిండినది
సొగసు నే నెరుగనిది- చూడాలని వున్నది
అరుపుగ నీ కనులు- కరుణతో ఇవ్వగలవా?
కరువుతీరా ఒకసారి కాంతునమ్మవారిని ॥ఓహో॥

చ2) : వలపు కన్న తీయని పలుకులు వారివి తలచుకున్న చాలును
పులకరించు నామేనుమగసిరి దొరయని మరునికి సరియని
అందరు అందురే అంత అందమైన వారా

చ2 : అందరి కన్నులు- అయ్యగారిమీదనే
దిష్టి తగలగలదనీ- తెలిపిరమ్మ కొందరు
అన్నది నిజమేనా? అల్లిన కథలేనా?
కన్నులున్న నీవైనా ఉన్నమాట చెప్పుమా ॥ఓహో॥

**శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న** **వీటూరి, ఎస్.పి.కోదండపాణి** **టి.యమ్. సౌందరరాజన్**

ప)డు: సెబితే సానావుంది! యింటే ఎంతో ఉంది
సెబుతా యినుకోరా! యెంకటసామీ!

రావుడో భీముడో ఎపుడైనగానీ పెళ్ళాలకోసమే పొట్టాడినారోయ్ ॥సెబితే॥

చ1) : సీతమ్మోరిని యముడూ! అరె! లంకకు ఎత్తుకపోతే! కర్ణుడు వచ్చాడంట
కుంభకర్ణుని తన్నాడంట కిట్టయ్య శూర్పనకా! ముక్కు సెవులు కోసేస్తే
అనుమంతుడితో సెప్పి బేరు బేరు మందంట! ఆమైన- అనుమంతుండూ!
రావణుని- పిలకా బట్టి దబ దబ దబ-దబ దబ మంటూ
దంచేసేడంట! ॥సెబితే॥

చ2) : కుండలో తాంబేలు కుండ మోస్తాదంట!
మడుసులకు- కొమ్ములే మొలుసుకొత్తాయంట! ఏనుగు పెట్టిన గుడ్డూ
అరె ఎలిక మింగుతాదంట! కోతికి పుట్టిన నక్కే అహ కోట లేలుతాదంట!
సందమామ గుడిసెకే- సీమలెగురు తాయంట
ఆకాశం సిల్లుబడీ - అగ్గికురుస్తాదంట.... !
నూరేడు గొడుగును బట్టీ... గొబ్బెల్నీ కాస్తాడంట...!
బిలబిల బిల బిల బిల మంటూ దౌడేస్తాయంట.... ॥సెబితే॥

**శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న వీటూరి, ఎస్.పి.కోదండపాణి రఘురామయ్య**

ప)డు: శ్రీకరుడు హరుడు శ్రితజన వరదుడు కరుణతో నినుసదా గాచుగాక
అజ్ఞాన తిమిరాన అల్లాడు హృదయాన విజ్ఞాన జ్యోతులే వెలుగుగాక
వనజాసనుని రాణి- వాగ్దేవి శారద నిరతమ్ము నీ నోట- నిలుచుగాక
సది సద్వివేకమ్ము, చాతుర్య విభవమ్ము అనయమ్ము నీ సొమ్ములౌనుగాక
వేలుపులకైన నీ మాటె వేదమగుచు తరతరాలుగ నీ కీర్తి వరలుగాక
మాన్యతను బొంది- మహిని రామన్న గాథఅమర కావ్యముగా నిల్చి అలరుగాక

**శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న వీటూరి, ఎస్.పి.కోదండపాణి**

**పి.బి.శ్రీనివాస్,రఘురామయ్య, పి.సుశీల, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

ప)డు: ఓ- ఏమి ఈ వింత మోహం! అహో! ఏమి కలవరము! ఏమి
కలకలము! ఏమి ప్రణయ దాహం.... ॥ఓఏమి॥
పలికెను నయనాలు! పరవశగానాలు సుధలే చిందేను మధురాధరాలు
ఉరకలు వేసెను! అంతరంగమునవలపు దొంతరలు ॥ఓఏమి॥

చ1) : రావే! కావ్యసుమబాలా! జవరాల! ప్రియురాలా!
నవభావ రాగమాలా! ఊహకు అందని నీ అందం
కని- ఊగిపోయెనే- నా డెందం దేవిని నీవే నీ దయ నాపై- రానీవే॥ఓఏమి॥

చ2) : జగమున- కనరాని- సుందర నారి!
వగలే- రగిలే- నిన్నేకోరి అలవై ఆడవె- నాట్యమయూరీ!

వలపులు చిలికించు - నయనచకోరి నీ పరువాలే- నాకు వరాలే
రావే రావే ఓ వయారీ! ॥ఓఏమి॥

చ3) : నా హృది పయనించు- శృంగార రథమా! నన్నే కరుణించు
అందాల భామా తరగని సరసాల సురశాలనీవే తపమూ- జపమూ
సకలమునీవే నీ సరి- జతగాడనే- నే-నీ సరి- జతగాడనే నే- ॥ఓఏమి॥

**శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న వీటూరి, ఎస్.పి.కోదండపాణి పిఠాపురం, పి.సుశీల**

ప)మె: మంగిడీలు- మంగిడీలు ఓ పూలభామా! సిన్నారి సిలకమ్మ- సిరునవ్వుల
సిట్టెమ్మ కురిపించు నీ ప్రేమ ఝుం ఝుం ఝుం
మె : మంగిడీలు- మంగిడీలు- ఓ తేటి రాజా!
తెలిసింది- నీ ఆట- చాలించు నీ పాట-
రాకోయి నావెంట- ఘుం ఘుం ఘుం
డు : సక్కగా పొంగి- పొంగి- పూశావు
మె : అందుకా- తొంగి - తొంగి- చూస్తావు
డు : మోహాలే దాసలేవు యిరహంతో ఏగలేవు
యికమీద నన్నిడిసి పోలేవు
మె : రెమ్మల్లో ఒదిగీపోతా చుక్కల్లో చేరిపోతా నీ కంట- పడకుండ, పారిపోతా
డు : గాలిలా- వస్తాను- గాలించి చూస్తాను పైటలా నిను సుట్టుకుంటాను॥మంగి॥
మె : సూటిగా చూడకోయి వేడుకుంటా
డు : సల్లగా గుండెలోన దాసుకుంటా
మె : పసివాడని చిన్నదాన జిగివీడని వన్నెదాన నిను నమ్మి వచ్చాను- నీదానా
డు : నా రాణిగ సేసుకుంటా ప్రాణంగా సూసుకుంటా
కసుగందీ పోకుండ- కాసుకుంటా
మె : నా కళ్ళలో నిన్ను వెలిగించుకుంటాను
వేయిరేకుల విరిసి- కొలుచు కుంటాను ॥మంగి॥

**శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న వీటూరి, ఎస్.పి.కోదండపాణి జేసుదాసు, పి.సుశీల**

ప)డు: వెన్నెల ఉందీ వేడిమి ఉందీ మరులు రేగెను నాలోనా-
మోహమాయెను నీపైనా సిగ్గు లీవేళ ఏలా? చేరరావేల బాల? ॥వెన్నెల॥
మె : అల్లరి వాడా చల్లని రేడా కన్నెమనసే కావాలా?
నాకు నేనై రావాలా? కనులు కలిసెను కాదా- చేర లాలించ రాదా ॥వెన్నెల॥
డు : నీ చెక్కిలి అద్దంలోనా నిగనిగలే చూసుకోనా
మె : నీ కౌగిలి లోగిలిలోనా నే దాగిపోనా? అంతటితో ఆగేనా?

డు : అన్నిటికీ చొరవేనా? ఆ రోజు రావాలి- నీదానగానా? ॥వెన్నల॥
మె : నీ చూపుల దారులలోనా విరబూసే పువ్వునుగానా
డు : నీ మువ్వల నవ్వులు వింటూ నే మురిసిపోనా-
మె : జీవితమే పండేనా-
డు : ఆనందం నిండేనా? మధుగీతి- పలికేను- మోహాలవీణ ॥వెన్నెల॥

**ప్రేమించిచూడు ముళ్ళపూడి, మాస్టర్ వేణు పి.బి.శ్రీనివాస్ & బృందం**

ప)డు: మేడమీద మేడగట్టి - కోట్లు కూడబెట్టినట్టి కామందూ
హలో హలో కమాన్ కమౌట్ రా ముందూ
అందుకుంటె జుట్టుపట్టి- అందకుంటె కాళ్ళుపట్టు కామందూ
హలో హలో కమాన్ కమౌట్- రాముందూ దిగి రాముందూ
బృందం బుచ్చబ్బాయ్ పని కావాలోయ్- బుచ్చబ్బాయ్ పని కావాలోయ్
బుచ్చబ్బాయ్ పని కావాలోయ్
డు : ఆడపిల్ల మాటమీద ఉద్యోగాలూడగొట్టు - ఆకతాయి కామందూ
మీసకట్టు తీసివేసి కాసెబోసి కోకచుట్టి- గాజులేసుకొమ్మందూ
డొక్క చీరివేస్తాము- డోలు కట్టి తెస్తాము
డోలు కట్టి గోలపెట్టి రచ్చకెక్కుతాం
బృందం బుచ్చబ్బాయ్ పని కావాలోయ్ - బుచ్చబ్బాయ్ పనికావాలోయ్
డు : రాత్రికి నేనొక రాక్షసినై నీ కలలో పీడిస్తా
రేపటి వేళకు నీ పని నీదని దారికి రాకుంటే
మాపటి వేళకు నీ పని నే పడతానోయ్, బుచ్చబ్బాయ్
మిన్ను విరిగి మీద పడ్డ మన్ను మిన్ను ఏకమైన
నిన్ను గెల్చువరకు మేము ఆడి తీరుతాం- పోరాడి తీరుతాం
బృందం బుచ్చబ్బాయ్ పనికావాలోయ్ బుచ్చబాయ్ పనికావాలోయ్
బుచ్చబ్బాయ్ పనికావాలోయ్

**ప్రేమించి చూడు ఆరుద్ర, మాస్టర్ వేణు ఎల్.ఆర్.ఈశ్వరి, ఎం.ఎస్.రాజు**

ప)మె: కళకళలాడె కన్నులు- తహతహలాడె వూహలు
గుమగుమలాడె గుండెలు- కులుకుచు వేసెను చిందులు ॥కళకళ॥
డు : యూడిలీ - యూడిలీ- యూడిలీ
మె : పెదవులే దొండపండట- హృదయమే పూలచెండట
పలుకులే పనసతొనలట- తలపులే వలపుగనులట

మేను నీకై పూలతోటై - మినిటు యుగమైవేచేను
కనులు వేయి ఎదురుచూచి- కాయ కాచి పండేనూ ॥కళకళ॥

డు : యూడిలీ- యూడిలీ- యూడిలీ,
దొంగవై దారి కాయకోయ్- దురుసుగా కళ్ళు మూయకోయ్
చిలిపిగా చిటికి వేయకోయ్- చెక్కిలీ నొక్కి చిదుమకోయ్
కొంటెపనులు చేయకుంటే- కొసరి నిన్నే చేరెద
జంటకోరి వెంటనుంటె- కంటిపాపై నవ్వెద ॥కళకళ॥

**ప్రేమించి చూడు** **ఆత్రేయ** **ఘంటసాల**

ప)డు: ప్రేమించి చూడు పిల్లా- పెళ్ళాడుదాము మళ్ళా
వయసున్ననాడు యిలా దొరకలే దొక పిల్లా ॥ప్రేమించి॥

చ1) : పట్టెమంచ మెక్కలేదు - పాలు పళ్ళు మెక్కలేదు
నిన్ను చూచెదాక ప్రేమంటె తెలియలేదు... 2సార్లు॥ప్రేమించి॥

చ2) : బుగ్గబుట్టాయె తల- ముడుతపడె ముఖం యిలా
పొద్దు వాలిపోయె వేళా- పొత్తుకుదిరేనె పిల్లా
పొత్తుకుదిరేనె పిల్లా ॥ప్రేమించి॥

చ3) : కాయలో రుచివేరే - పండులో పసవేరే
దుక్కవలె దేహమున్న లెక్కేమె వయసైనా
అత్తగారి పోరులేదు- మామగారి అదుపులేదు
ముసలాడె మొగుడైతే మురిపాలకు కొదవలేదు
మురిపాలకు కొదవలేదు.... ॥ప్రేమించి॥

చ4) : గడ్డాన్నిచూచి ఇంత కంగారు ఏల గుంట
పైపైన చూడవద్దు- నాలోన మెరుగుకద్దు- నాలోనమెరుగుకద్దు
మనసైన సోకుగాడె వయసున్న కుఱ్ఱవాడె
సరియైన జోడు వీడె మనువాడి చూడు నేడె
లా ల ల్లీ లా ల ల ల్లీ- లా ల లా ల ల లా
లా లల్లి లా ల ల లా- లా ల ల్లి లా లి లీ.... ॥ప్రేమించి॥

**ఉయ్యాల జంపాల** **కొసరాజు, పెండ్యాల** **గోపాలం, జమునారాణి**

ప) : కాయందదూ ఓరినాయనా పూవందదూ ఓరినాయనా
దాని నడక జూడర హంస లాగుంది- నవ్వు జూడర పై
చిలకలాగుంది చుక్కలాగుందిరా చిక్కనుపొమ్మందిరా॥కాయందదూ॥
కాయందునూ ఓరి నాయనా పూవందునూ ఓరి నాయనా

దాని మనసు జూడరా వెన్నలాగుంది మాట జూడరా
తేనెలాగుంది చిక్కకుండ పోదుర నీ చేతిలోనె వుందిరా ॥కాయందునూ॥
చ1) : చిలిపి చూపుల కవ్విస్తుంది కులుకు మాటల నవ్విస్తుంది
చేయి చేయి కలుపుద మంటే చెంగుమని గంతేస్తుంది॥కాయందదూ॥
చ2) : ఉన్నవారి కోడరికం లేనివారికి యమనరకం
ఉ అన్నా తప్పు, ఆ అన్నా తప్పు చేతనైతే చక్రం తిప్పు
నీ చేతనైతేచక్రం తిప్పు ॥కాయందునూ॥
చ3) : నిటలాక్షుడిపు డెత్తివచ్చినా పటుదర్పమ్మున తగవు తెంచినా
నిన్ను విడతునా ఎపుడైనా నన్ను విడతువా ఎపుడైనా
నన్ను నమ్మవా యిపుడైనా నమ్మితినయ్యా మావయ్యా
నమ్మక చేసే దేందయ్యా నే నమ్మ చేసే దేందయ్యా
మరి పెద్దవాళ్ళ పెడ బుద్దులు మారి న మన
యిద్దరికీ సుఖముందయ్యా ॥కాయందునూ॥

**ఉయ్యాల జంపాల** **ఆరుద్ర, పెండ్యాల** **ఘంటసాల, పి.సుశీల**

ప) : కొండగాలి తిరిగింది గుండె వూసులాడింది
గోదావరి వరదలాగ కోరిక చెలరేగింది ॥కొండగాలి॥
చ1) : పుట్టమీద పాలపిట్ట పొంగిపోయి కులికింది
గుట్టుమీద కన్నెలేడి గంతులేసి ఆడింది
పట్టపగలు సిరివెన్నెల భరతనాట్య మాడింది
పట్టరాని లేత వలపు పరవసించి పాడింది ॥కొండగాలి॥
చ2) : మొగలి పూల వాసనతో జగతి మురిసి పోయింది
నాగమల్లె పూలతో నల్లని జడ నవ్వింది
పడుచుదనం అందానికి తాంబూల మిచ్చింది
ప్రాప్తమున్న తీరానికి పడవ సాగిపోయింది ॥కొండగాలి॥

**రాముడు భీముడు** **కొసరాజు, పెండ్యాల** **మాదవపెద్ది సత్యం,జమునారాణి**

ప) : సరదా సరదా సిగిరెట్టూ ఇది దొరల్ తాగు బల్ సిగరెట్టూ
పట్టుబట్టి ఒక దమ్ము లాగితే స్వర్గానికి యిది తొలి మెట్టు ॥సరదా॥
మె : కంపు గొట్టు యీ సిగరెట్టు దీన్ని కాల్చకోయీ నాపై ఒట్టు
కడుపు నిండునా కాలు నిండునా వదిలి పెట్టవోయ్ నీ పట్టు
డు : ఈ సిగిరెట్టుతో ఆంజనేయుడూ లంకా దహనం చేశాడూ
మె : ఎవడో కోతలు కోశాడూ

డు : ఈ పొగతోటీ గుప్పు గుప్పున మేఘాలు సృష్టించవచ్చూ
మె : మీసాలు కాల్చుకోవచ్చూ ఊపిరి తిత్తులు క్యాన్సరు కిదియే కారణ మన్నారు డాక్టర్లూ
డు : కాదన్నారులే పెద్ద యాక్టర్లూ
మె : పసరు బేరుకొని కఫము జేరుకొని ఉసురు తీయు పొమ్మన్నారూ
డు : దద్దమ్మలు అది విన్నారూ ప్రక్కనున్న వాళ్ళీ సువాసనకు
ముక్కులు ఎగరేస్తారు నీ వెరుగవు దీని హుషారు
మె : థియేటర్లలో పొగ ద్రాగడమే నిషేధించినా రందుకే
డు : కలెక్షన్లు లేవందుకే కవిత్వానికి సిగిరెట్టు కాఫీకే యిది తొలిమెట్టు
మె : పైత్యానికి యీ సిగిరెట్టూ బడాయి క్రిందా జమకట్టూ
డు : ఆనందానికి సిగిరెట్టు ఆలోచనలను గిలకొట్టు
మె : పనిలేకుంటే సిగిరెట్టూ తిని కూర్చుంటే పొగపట్టూ
డు : రవ్వలు రాల్చే రాకెట్టూ రంగు రంగులా ప్యాకెట్టూ
మె : కొంపలు గాల్చే సిగిరెట్టూ దీని గొప్ప చెప్ప చీదర బుట్టూ

**రాముడు భీముడు** **పెండ్యాల, కొసరాజు ఘంటసాల, మాధవపెద్ది సత్యం**

ప) : తగునా ఇది మామా– తమరే ఇటు బల్క నగున తగునా ఇది మామా!
నిగమ మార్గములు తెలిసిన– నీవే ఇటులన జనునా ॥తగునా॥
చ1) : అల్లుడనగ నెవడు– మీ అమ్మాయికి మగడు!
నీవు కాళ్ళు కడిగి –కన్యాదానము చేసిన ఘనుడు!
ఆ ఘనుని మీద అలుక బూన నేటికి– చీటికి మాటికి ॥తగునా॥
మామ: పోపోర పొమ్మికన్! ఫోఫోఫో ర పొమ్మికన్
నా గృహమ్మునకు– భోజనమునకు– ఇక రావలదు
రా తగదు– ఛీఫో! ఫో ఫో!
అరెరే ఎంతటి మోసకాడవుర నాకే టోపీ వేసే
వాడవుర నాకే టోపీ వేసినావు ॥అరెరే॥
నీ సాహసము– పరిహాసము నీ సాహసము –పరిహాసము
నిర్భాగ్యులతోటే సహవాసము!! సహించను– క్షమించను–
యోచించను– నీమాటన్ వచ్చిన బాటన్– పట్టుము వేగన్ ॥ఫో ఫో॥
అల్లుడు: కొడుకులు లేనందుకు – తల కొరివి బెట్టువాడనే–
నీకు కొరివి బెట్టువాడనే డైరెక్టుగ స్వర్గానికి– చీటి నిచ్చువాడనే
తల్లిలేని పిల్ల ఉసురు తగులదె– వొంటిగ– ఉంచగ ॥తగునా॥

మామ: అరె ఊరికెల్లా మొనగాడినే పెద్ద మిల్లుకెల్ల యజమానినే
నీడాబుసరి భలే బిత్తిరి నిజమ్మేనని నమ్మితి పోకిరి
దురాత్ముడా! దుష్టాత్ముడా! గర్వాంధుడా! నీచుడా!
యిపుడు తెలిసెను నీ కథ యెల్లన్ ॥తగునా॥

**నవరాత్రి శ్రీశ్రీ, చలపతిరావు రాము, పి.సుశీల, వసంత, జి.మనోహరి**

ప) : ప్రేమకోసమై వీధిన పడెనే పాపం పసిబాల అయ్యో పాపం పసిబాల
పేమరు గొంతుక చించుకొని తన గ్లామరు కొంచెం పెంచమనీ
దేముని బాల వేడుకొని- ఆ రామునిదే ఇక భారమనీ

2. అద్దాల మేడ ఉందీ- ఆ ఆ ఆ మేడ చుట్టూ గోడ ఉందీయా యీ యీ
గోడ పక్క నీడ వుందీ నీడలో ఆడుకుందాం రా రా రా రా

3. నిలువవే జంటజడల దాన వయారీ కుంటి నడక దాన
నీ నడకలలో హొయలున్నవి చానా
నీవు తక్కుతు తారుతు తూలుతుఉంటే నిలువదే నా మనసూ
ఓ చెలియా- ఓ లలనా- ఓ వదినా అది నీకే తెలుసు

4. ఎంతఘాటు ప్రేమయో ఇంత లేటు వయసులో
ఎంత ఘూలు ప్రేమయో

5. డాక్టర్లు మారినారు- రోగాలు మారలేదు
యాక్టర్లు మారినారు- రాగాలు మారలేదు
అహ హ్హాహ్హాహ్హా ఇహ్హిహ్హిహీ ఉహూ హై....

6. గవరమ్మోయ్ నీ కొడుకెవరమ్మోయ్ ఎవరమ్మాయ్ - వా డెవరమ్మాయ్

7. చలివేస్తోందా- చలివేస్తోందా రగ్గు లేక రాత్రి నేను దగ్గలేక చస్తుంటే
చలివేస్తుందా నీకు చలివేస్తుందా

8. భామ భామా భామా- యేమ యేమా యేమా
చింతచెట్టు చిగురుమేసి- చిన్నదాని పొగరుచూసి
చల్లచేసి వెన్నదీయి గొల్లభామ వెన్నదీసి వెల్లవేయి సత్యభామ

9. బస్కీలు కొట్టేదానా- కుస్తీలు పట్టేదానా
బస్తీలు తిరిగేదానా- నీ అంతుచూడక వదుల్తానా
రైట్ లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్ ఎబౌట్ టర్న్

10. రాకు రాకు రాకు రోలు రోలు రోలు
ఒకటి ఒకటి రెండు -రెండు రెండు మూడు
రెండు మూడు ఏడు- ఏడు ఏడు ఒకటి

అవ్వా తాత అమ్మా నాన్న అత్తమామ అక్కాబావ
దాగుడు మూత దండాకోర్ పిల్లీ వచ్చే ఎలుక చచ్చే గప్- చిప్

**నవరాత్రి** **కొసరాజు, టి.చలపతిరావు** **ఘంటసాల, పి.సుశీల**

ప) : ఓహో...ఓహో.... ఏంపిల్లో ఎక్కడికి పోతావు
ఏం పిల్లో ఏటి అలా సూత్తావు
బెదిరి బెదిరి చూస్తూను వ్వొదిగి వొదిగి వస్తూ
సిగ్గు తెచ్చుకుంటావు చిన్నపుచ్చు కుంటావు ॥ఏంపిల్లో॥
చ1) : ఒంటరిగా వస్తుంటే పరస బెట్టి పిలిచాడు- అలాగేటి?
కట్టమీద కాపేసి కన్ను సైగ చేశాడు- అయ్యో పాపం
ఎవడు చెప్పువాడు నీ కెంత దగ్గిరోడు?
చందమామ లాంటి మొగము కందగడ్డ జేశాడా ॥ఎంపిల్లో॥
చ2) : కోడెకారు చిన్నోడు కొంగుబట్టి లాగాడు అయ్యబాబోయ్
నోరు బార వేసుకునీ దారికడ్డు తగిలాడు ఎలాగా?
ఎంతవాడు వాడు? నిన్నింత జేసినాడు
దొంగ లాగ నీమనసు దోచుకోను చూశాడా ॥ఏంపిల్లో॥
చ3) : చేయి గలిపి సైయ్యంటే చీర లిస్తనన్నాడు ఏఁఏఁ
మనసు గలిపి వూఁ అంటే మాడలిస్త నన్నాడు
ఎప్పుడైన వాడు- నా ఎదటబడక పోడు తప్పకుండ ఆనాడు
తన్నులు తిని పోతాడు ॥ఎంపిల్లో॥

**బంగారు పంజరం** **దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఎస్.రాజేశ్వరరావు ఎస్.జానకి**

ప) : గట్టుకాడ ఎవరో- సెట్టు నీడ ఎవరో
నల్ల కనుల నాగసొరము వూదేరు ఎవరో ॥గట్టు॥
పోటు పాటు సూసుకోని- ఏరు దాటి రావాలా
ముళ్ళు రాళ్ళు ఏరుకోని ముళ్ళతోవ నడవాలా
ఆగలేక- రాస కొడక- సైగ సేసేవెందుకు? సైగెందుకు?
ఏటిగట్టుకాడ- మావి సెట్టు నీడ ఎవరో...
హోయ్ ! నల్ల కనుల నాగసొరము వూదేరు ఎవరో
పైరుగాలి పడుసుపైట పడగ లేసీ ఆడేను!
గుండెపైని గుళ్ళపేరు ఉండలేక వూగేను!
తోపు యెనక రాస కొడక- తొంగి సూసే వెందుకు
నీవెందుకు? సైగెందుకు? ఏటిగట్టుకాడ-మావి సెట్టునీడ

ఎవరో...ఎవరో... హోయ్! నల్ల కనుల నాగసొరము వూదేరు ఎవరో...

**బాంధవ్యాలు సి.నారాయణరెడ్డి, ఎస్.హనుమంతరావు ఘంటసాల, వసంత**

ప) : అటు గంటల మోతలు గణ గణ ఇటు గాజుల సవ్వడి గల గల2సార్లు
అటు విందునా ఇటు విందునా 2సార్లు
ఆ అందం మెరిసెను మిలా మిలా నను తొందర చేసెను ఎలా ఎలా
ఎలా ఎలా భళా భళా 2సార్లు॥అటు॥
చ1) : పంచ వెన్నెల రామచిలుక,పలుకైనా పలకదేమి
కొమ్మ మాటున కోయిలమ్మ కూయనైనా కూయదేమి
పలికితే వరహాలు రాలునా పాడితే పగడాలురాలునా 2సార్లు
రాలితే అవి మూట గట్టి కల కాలం దాచుకోనా 2సార్లు॥అటు॥
చ2) : చిలిపి సిగ్గు మేలి ముసుగై చెలిమి మోము దాచెనేమో
కలికి నవ్వు వెలికిరాక పెదవి తెరలో ఒదిగెనేమో ॥అటు॥
చ3) : దాచితే అవిదాగునా చెయి సాచితే చెల రేగునా 2సార్లు
నా గుండెలో ఈ బండిలో ఈకుదుపులు ఊరికే ఉండునా2సార్లు॥అటు॥

**బాంధవ్యాలు సి.నారాయణరెడ్డి, ఎస్.హనుమంతరావు ఘంటసాల, పి.సుశీల**

ప) : తువ్వాయి తువ్వాయి అవ్వాయి సువ్వాయి
చెప్పవే నువ్వైనా తువ్వాయి! మరి యెప్పుడే మోగేది సన్నాయి ॥తు॥
చ1) : తువ్వాయి తువ్వాయి! అవ్వాయి సువ్వాయి
మారాడ వెందుకే తువ్వాయి రేపో మాపో మోగుతుంది సన్నాయి
కళ్ళల్లో కళ్ళుంచీ తుళ్ళి పడ జేశాడే
కిల్లాడి మాటలతో వల్లోన వేశాడే ఓలమ్మీ! ॥తు॥
చ2) : పన్నీటి వలపులతో కల్లాపి జల్లిందే ముత్యాల నవ్వులతో ముగ్గులే వేసిందే
చీకటి మాటికి వస్తాడే నీ చెక్కిట చిటెకలు వేస్తాడే
చప్పున దూసుకు పోతాడే! నను కొప్పున దాచుకు పోతాడే
పొద్దంత నా మదిలో పొంచింది చాలక
అద్ద రేతిరి కలలో ముద్దులొలికిస్తాడే ॥తు॥
మె : పిట్టగోడెక్కి నన్ను పిలిచిందిచాలక
ఊర బావి కెళుతుంటే దారి కడ్డ మొస్తాడే
డు : ఆ సొంపు ఆసోకు తందాన అరిటాకంత నాజూకు తందాన
మె : ఆ నిక్కు ఆ టెక్కు తందాన రెండు అందాల డీడిక్కు తందాన ॥తు॥

**బాంధవ్యాలు** **దాశరథి, ఎస్.హనుమంతరావు జమునారాణి, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : కనులే కలుపుదాం వలపే తెలుపుదాం
కలసీ ఆడుదాం పాడుదాం సోలుదాం ॥కను॥

చ1) : చిందే అందాలు అందిస్తాను అందుకో
నాలో బుసబుస పొంగే వెచ్చని మనసూ దోచుకో
యీరేయి మళ్ళీరాదు జతజతగా అల్లుక పోదాం
మధువులో తేలుదాం మత్తుగా సోలుదాం ॥కను॥

చ2) : నాతో కలిసీ నవ్వుకో ప్రేమలోతులే తెలుసుకో
నీలో నిషా కుషీ కలకాలం నిలుపుకో
మనసూ మనసూ కలిసే వేళా ఒకటై ఊగుదాం ॥కను॥

**దేశమంటే మనుషులోయ్** **దాశరథి, ఎస్.రాజేశ్వరరావు పి.బి.శ్రీనివాస్, జానకి**

ప) : దేవా! కరుణామయా– కమలా ప్రియా శేషగిరి నిలయా!
మా ఇలవేల్పు నీవయా– మా ఇలవేల్పు నీవయా ॥దేవా॥

చ1) : సూర్య చంద్రులేనీ నయనాలు– నాల్గు వేదములెనీహస్తాలు
భూగోళమె నీపాద పీఠము–విశ్వరూపమే నీవయ్యా ॥దేవా॥

ఇద్దరు: అజ్ఞానమనే అంధకారమున– సుజ్ఞానమనే జ్యోతిని నీవే
పావనమైన నీదు పదములే– భక్తుల ముక్తికిపథములయా ॥దేవా॥

**దేశమంటే మనుషులోయ్** **దాశరథి, ఎస్.రాజేశ్వరరావు జానకి**

ప) : దేవా! కరుణామయా– కమలాప్రియా శేషగిరినిలయా!
మా ఇలవేల్పు నీవయా– మా ఇలవేల్పు నీవయా
మాయా జగమే నిత్యమనీ– మమతా మోహం సత్యమనీ
నిన్నే మరచిన ఈ జీవులకు– నిజముగ కన్నుల నీయవయా
దేవా! కరుణామయా– కమలాప్రియా– శేషగిరినిలయా
మా ఇలవేల్పు నీవయా మా ఇలవేల్పు నీవయా ॥దేవా॥

**దేశమంటే మనుషులోయ్** **దాశరథి, ఎస్.రాజేశ్వరరావు పి.బి.శ్రీనివాస్**

ప) : దేవా! కరుణామయా! కమలా ప్రియా– శేషగిరి నిలయా
మా ఇలవేల్పు నీవయా– మా ఇలవేల్పు నీవయా ॥దేవా॥
జగమే వైకుంఠపాళీ–జననమరణముల కేళీ
ఆశల నిచ్చెనలే ఎక్కేము–నిరాశల పాములకే చిక్కేము
ఆశనిరాశల కతీతమైన– ఆ పరమ పదం అందింపవయా
దేవా! దేవా! దేవా!

**సోమవార వ్రతమహాత్మ్యం గబ్బిట, మాస్టర్ వేణు రఘురామయ్య**

ప) : కలహ భోజనుడంచు చులకనైతిని గాని చే కూరునది సదా లోక హితము
జగడాలమారి యం చెగతాళి యే గాని అక్షయంబగు దుష్ట శిక్షణమ్ము
దేశ ద్రిమ్మరి యంచు తెగనాడుటే గాని సమకూరు ధర్మ సంస్థాపనమ్ము
అగ్గిపెట్టునటంచు అపరాధమే గాని ప్రాప్తించునది భక్తి రక్షణమ్ము

తే. నా యొనర్చెడి సర్వయత్నాల వలన
నిందలే గాని సత్ఫల మందు జగము
ఇది గ్రహింపక నను విమర్శింతు రకటా
నా రదుడటంచు నా గ్రహచార మౌర॥

**సోమవార వ్రత మహాత్మ్యం ఆత్రేయ, ఎమ్.వేణు జానకి, పి.బి.శ్రీనివాస్**

ప) : రాజ రాజ చంద్రమా రావోయి ప్రియతమా
రసిక లోక రాజమా రాజ రాజ చంద్రమా రావోయి ప్రయతమా
రాగసుధా రూపమా– రాగసుధా రూపమా
రమ్య మధుర స్వప్నమా– రాగము నా కోసమా రాగసుధా రూపమా.
నీ పిలుపులోని తలపేమో వలపుల సీమంతి 2సార్లు
నీ తలపులోని వలపె నిన్ను పిలిచె రమ్మనీ
రావోయి ప్రియతమా రసిక లోక రాజమా
రాజరాజ చంద్రమారావోయి ప్రియతమా
ఆకసాన సొగసుకు అవనిపైని మనసుకు
అనుబంధం కలుగునా(రాగం)
నేలనున్న కడలికే నింగిలోని జాబిలికి చెలిమి కలదు తెలియునా
రావోయి ప్రియతమా
సాగరాన రత్నమనే సాధించగలననీ వెతికి వెతికి
వచ్చితిని బ్రతుకు ఆరణ మిచ్చితిని
నీ సిగలోని పూవుగా నిలిచిపోదు రాగిణీ
అందితే చేయినీ అనుకో నీవాడనీ (రాగం)
రాగసుధా రూపమా కలలాగ.... అలలాగ
కలలాగ అలలాగ కదిలించిన నెచ్చెలీ కమ్మనైన
తలపు వదలి కరిగిపోదామా మరీ
వెచ్చనైన కౌగిలిని వెన్నవంటి వెలదినీ

కరిగిపోయి సెలయేరై గలగలా నవ్వనీ (రాగం)
రాగసుధా రూపమా రమ్యమధుర స్వప్నమా రాగము నా కోసమా
రావోయి ప్రియతమా... రసిక లోక రాజమా
రాజ రాజ చంద్రమా... రావోయి ప్రియతమా రావే నా ప్రియతమా

**సోమవార వ్రత మహాత్మ్యం** **అనిశెట్టి, ఎమ్.వేణు** **పి.బి.శ్రీనివాస్, జానకి**

ప) : మధుర మధురానురాగం లోకమున వెన్నెలైనిండెను
లేత హృదయాల మధురాశ పండెను
ఆహా హృదయాల మధురాశ పండెను
చ1) : గగన తారకలే చలించెనో కనుల కొనలందె నటించెనో
నీదు చిఱునగవే నవజ్యోతిగ జగతిని వెలిగించెనూ ॥లేత॥
మె : ప్రియుడు జాబిలియే వరించెనో కలువ జీవితమే తరించెనో
నీదు చరణాల చెంతను నా తపమే ఫలించెనూ ॥లేత॥
డు : విరియు విరజాజి విలాసమే
మె : మలయ పవనాలవిహారమే 2సార్లు
ఇద్దరు: స్వర్గ సుఖమే ఈ యిలయందు వెలయించగ సాగెను
మధుర మధురానురాగం లోకమున వెన్నెలై నిండెను ॥లేత॥

**దేవాంతకుడు** **ఆరుద్ర, అశ్వద్ధామ** **పి.బి.శ్రీనివాస్, జానకి**

ప) : గో-గో -గో- గో గోంగూర
జై-జై- జై-జై ఆంధ్రా గోంగూర- జై ఆంధ్రా
కోరుకో- కోరుకో- మనసారా ఓ మనసారా
మె : ఘాటుఘాటు ఎర్రమిరపకాయలు కమ్మనైన వెల్లుల్లి పాయల్లు
పిసరంత ఇంగువ పేరిన నెయ్యి
డు : కలిపికొట్టు- కలిపికొట్టు- కావేటిరంగా
మె : తనివితీర అన్నంతో కలుపు దానిముందు అమృతం దిగదుడుపు
తినరా గోంగూర యిది తెలిసి
డు : తిన్నవాడు సాటిలేని ఉక్కుమనిషి ॥గోంగూర॥

**దేవాంతకుడు** **ఆరుద్ర, అశ్వద్ధామ** **పి.బి.శ్రీనివాస్, జానకి**

ప)మె: ఎంత మధురసీమ ప్రియతమా
సంతతము మన మిచటే! సంచరించుదామా! ॥ఎంత॥
డు : విను వీథుల తారకలే- విరజాజుల మాలికలై
కనులముందు నిలవగా- నీ కురులలోన ముడిచెదనే ॥ఎంత॥

మె : గగనగంగ అలలలోన - కదలియాడు తామరలే
కరములందు వచ్చి జేర- నీ చరణ పూజచేయుదును ॥ఎంత॥
డు : ఎటుచూచిన అందమే- చిందును మకరందమే
యీ వన్నెల వెన్నెలలో- ఓలలాడి సోలుదుమా ॥ఎంత॥
మె : కమ్మని యీ వనమందున కలసి మెలసి యాడుదమా
కల్పవృక్ష చాయలోన- కాపురమే చేయుదుము ॥ఎంత॥

**చదరంగం** **దాసరథి, టి.వి.రాజు** **ఘంటసాల, పి.సుశీల**

ప) : జీవితమే చదరంగం అడుగు అడుగున ఆటంకం
గెలిచినవాడే మొనగాడు ఓడిన ఎందుకు కొరగాడు ॥జీవితమే॥
చ1) : భటులను కొట్టీ- మంత్రిని పట్టి రాజును చుట్టీ ఆటను కట్టిస్తారూ
అడవులు పట్టిస్తారూ ॥జీవితమే॥
చ2) : ఎత్తుకు పై యెత్తేస్తారు- జిత్తులతో బెల్లిస్తారు
అమాయకంగా ఉన్నావంటే - అట్టుడుగుకు తోసేస్తారు
పట్టపగలే దోచేస్తారు ॥జీవితమే॥
చ3) : చాలా తెలివిగ మెలగాలి- జాగ్రత్తగ అడుగేయాలి
బహు జాగ్రత్తగ అడుగేయాలి
తప్పటడుగులే వేశావంటే- తల బట్టుకు కూర్చోవాలి
తల బట్టుకుకూర్చోవాలి ॥జీవితమే॥

**చదరంగం** **దాశరథి, టి.వి.రాజు** **ఘంటసాల, పి.సుశీల**

ప) : నవ్వని పువ్వే నవ్వింది- తన తుమ్మెద రాజుని రమ్మంది
డు : రమ్మంటేనే చాలదులే- నీ కమ్మని వలపులు కావాలి
మె : మక్కువ గొలిపి మనసును చిలికి- మధువులుగ్రోలాలి నీవే
డు : అలాగా దాచిన తేనెలు దోచే సమయం ఎన్నడు రా నున్నదో ॥రమ్మంటే॥
మె : ఇద్దర మొకటై సరె అనుకుంటే - పెద్దలు దీవింతురోయీ
డు : ఓహోయ్, అందాలొలికే పందిరి కింద బంధము వేసేరులే
డు : ఇరువురి నడుమా దూరాలన్నీ
మె : కరిగి పోయేనులే
ఇద్దరు: నీలోనేనై నాలోనీవై కలసి పోయేములే నవ్వని పువ్వే నవ్విందీ
మనయిరువురి నొకటై పొమ్మందీ

**చదరంగం** **దాశరథి, టి.వి.రాజు** **మాధవపెద్ది సత్యం**

ప) : జై సీతారాం నీ వెవ్వరన్నా- నే నెవ్వరన్నా
నీలోను నాలోను- శివుడొక్కడన్నా ఆప్పిచ్చి అడిగేది- తప్పోరన్నా॥నీవెవ్వ॥
చ1) : పెళ్ళామ బిడ్డలూ- నీవారు కారు డబ్బిచ్చినన్నాళ్ళే- నీవారు వారు
సంసార నరకం- వద్దోరన్నా సన్యాస మొక్కటే సరియెసదన్నా ॥జైసీతా॥
చ2) : యెండ మావుల్లోన నీ రెంత ఉందో సంసార మందున్న- సార మంతేలే
కాషాయవస్త్రం కట్టరోరన్నా గో సాయమంత్రం-చదువోరన్నా ॥నీవెవ్వ॥
చ3) : నవరంధ్రముల- కాయమన్నా నిన్ను నట్టేట ముంచునోరన్నా
నీది అన్నది నీది- కాదోరన్నా గురుడు చెప్పినమాట- ఖాయమోరన్నా
నీ వెవ్వరన్నా నేనెవ్వరన్నా నీదేది నాదేది
ఈలోకమందు కట్టుకుని పోయేది- లేదింకముందు
నీ వెవ్వరన్నా- నేనెవ్వరన్నా నీ వెవ్వరన్నా- నేనెవ్వరన్నా

**ఆత్మీయులు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **పిఠాపురం**

ప)మె: ఏం పిల్లో తత్తర బిత్తర గున్నావు
ఎందుకోగాభర గీభర తిన్నావు
చిలిపి నవ్వులతో కవ్వించు మోము
చిన్నబోయింది ఈ నాడదేమో ॥ఏంపిల్లో॥
చ1) : అందని కొమ్మలకు నిచ్చెన వేశావు
అయ్యో గాలిలోన మేడలు కట్టావు
వలచిన పేదవాణ్ణి చులకన చేశావు బులుపేగాని వలపేలేని
టక్కరి వాళ్ళ నమ్మి చిక్కులపాలైనావు ॥ఏంపిల్లో॥
చ2) : నీవయ్యారపు వాలు చేపులతో ముసలివాణ్ణి ఊరిస్తున్నావు
పడుచువాడ్ని చేసేస్తున్నావూ బంగారు బొమ్మా
పలుక వటమ్మా మోజుతీర్చవే ముద్దులగుమ్మా
చ2) : నీపై కన్నేసి వేషాలేశాను మెత్తని నీ మనసు గాయం చేశాను
చేసిన తప్పులకు చెంపలేసుకుంటాను నువు దయజూపితే
నను పెళ్ళాడితే నిందలు వేసినోళ్ళ నోళ్ళు బందుచేస్తాను ॥ఏంపిల్లో॥

**సిపాయి చిన్నయ్య** **ఆరుద్ర, ఎమ్.ఎస్.విశ్వనాథం** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : ఒరె మావా ఒరె మావా ఓవోయ్ ఒరె మావా ఏసుకోర సుక్కా
తెచ్చి పోసేను.... సక్కని...సుక్క ఏసుకో సుక్క ఏసుకోరా

ఒరె మావా ఆ మావా ఆమావా అరె బావా నంజుకోరా ముక్క
అది నవిలేవు దాసిన సెక్క నంజుకో... నంజుకో...నంజుకోరా ముక్క ॥ఒరె॥

చ1) : ఈ రేత్తిరి సేయరా జలసా హోయ్! ఎక్కాలి తగ్గని నిషా
ఏసే సుక్క కొరికే ముక్క రెండు కలిత్తే వరెవ్వా మేగాలలో ఊగాలిరా
తాగర మల్లీ మల్లీ ఈ కైపులో మైమరపులో యాదుంచుకోరా పెళ్ళి ॥ఒరే॥

చ2) : ఆహా సోకిరి చూపులు నీవి హై పొగరూ వగరూ నాది
వేడీ చలవా తీపి కారం ఇద్దరిలోనా ఉన్నాయి
నీకంటికి సోకైనదీ నేనే నేనే కాదా రంగేళినీ సింగారినీ
రంభా మేనక నవుతా ॥ఒరే॥

చ3) : ఆహా పిల్లే కదరా కులాసా అది కల్లుని మించిన నిషా
పిల్లా కల్లూ పెదమల కొస్తే అల్లీ బిల్లీ తమాషా
మందెందుకూ మగరాయడా అందం అగ్గి బరాటా
అందాలనూ తాగెయ్యరా అప్పుడు సూడు మజాకా ॥ఒరే॥

**ఖైదీబాబాయ్ సి.నారాయణరెడ్డి, కె.వి.మహదేవన్ రామకృష్ణ,ఎల్,ఆర్.ఈశ్వరి**

ప)డు: ఒట్టంటే మాటలుకావు చిలకమ్మా అవి
ఉత్తుత్తిఆటలుకావు తిలకమ్మా జంక్షన్ తిలకమ్మా
ఒట్టంటే మాటలుకావు– నీటి మూటలుకావు
ఏటి ఊటలుకావు– పూల బాటలుకావు
అవే సయ్యాటలు కావు ॥ఒట్టంటే॥

మె : కులుకుతో ఓ రాజా కులాసా యిస్తాను
తళుకుతో నారాజా! తమాషా చేస్తాను
నవ్వుతో ఒళ్ళంతా జివ్వుమనిపిస్తాను
సై అ ంటే నారాజా– సొర్గాలే అందిస్తాను ॥ఒట్టంటే॥

డు : నాయాల్ది పొయ్యే (వచనం)
నీ కులుకులే మరిగినవాడు– కొంపలే తగలేస్తాడు
తళుకులో మునిగినవాడు– తడిసి ముద్దయిపోతాడు
నవ్వులో నలిగినవాడు– నగుబాటు పాలౌతాడు
నవాబుగ వచ్చినవాడు– గులామై పడిపోతాడు
ఓనరైనగాని ఎక్కించే మరిక్లీరనైనగానీ, నువ్వుప్రతిమెట్టు
యెప్పుడో ఒకప్పుడు బోల్తా కొట్టు
నాకుతెలుసులే నీ గుట్టు ఇక కట్టిపెట్టవే నీఒట్టు ॥ఒట్టంటే॥

మె : నా జుత్తులోని మెలికలు- నీ తారురోడ్డు మలుపులు
నా మత్తెక్కిన చూపులు- మహా డేంజరులైటులు
పంచరైన బతుకైనా- పరుగెత్తును ననుచూస్తే
వేడెక్కని మనసైనా- స్పీడెక్కును నేనొస్తే

డు : అహ! గేరుమార్చకుండానే- జోరును పుట్టించేవు
స్టీరింగులు ముట్టకనే-టర్నింగులు పట్టేవు
హారన్నంటేనీకు- అబ్బబ్బో చెడ్డచిరాకు
నువ్వేసే ప్రతిబ్రేకు - గుండెగుండె కొకషాకు
నువ్వు తికలమ్మవైనా మరి తిలక శ్రీవైనా
ఒక్కరికే మనసివ్వటం నీ ఒంటికే సరిపోదు
ఒట్టు నిలుపుకోవడం- నీ పుట్టుకలోనేలేదు
ఉత్తుత్తి మాటలుకావు తిలకమ్మా- జంక్షన్ తిలకమ్మా
ఒట్టంటే మాటలుకావు చిలకమ్మా!

**బాలరాజుకథ　　కొసరాజు, కె.వి.మహదేవన్　　ఘంటసాల, పి.సుశీల**

ప)డు: అడిగానని అనుకోవద్దు చెప్పకుండ దాటెయ్యద్దు
ఏమిటీ రహస్యం స్వామి ఏమిటీ విచిత్రం　　॥అడిగానని॥

చ1) : ఒక్కరాయినీ కాలికిందేసి తొక్కుతువుంటారెందుకు
యింకొక్క రాతికే చేతులెత్తుకొని మొక్కుతువుంటారెందుకు
అది వీధిలోన పడివున్నందుకు
యిది గుడిలోన బొమ్మై కూర్చున్నందుకు
మనిషికి ఒక పెళ్ళే చాలంటూ దేవుడి కేటేట పెళ్ళెందుకు
ఊరిమీదపడి చందాలెందుకు
లోకులు చూచి తరించుటకు
పలుగాకుల బొజ్జలుపెంచుటకు
మహమ్మదీయులు పిలిచే దేవుడు క్రైస్తవులంతా కొలిచే దేవుడు
ఏడుకొండలా వెంకటేశ్వరుడు- గోవిందా గోవిందా
శ్రీశైలంలో మల్లిఖార్జునుడు వారూ వీరూ ఒకరేనా వేరువేరుగా వున్నారా
సర్వవ్యాపి నారాయణుడు ఎక్కడ జూచిన వుంటాడు
ఆ స్వామి కొరకే నే శోధిస్తున్నా తీర్థాలన్నీ తిరుగుతువున్నా
ఆ అట్టారండి దారికి అక్కడ ఇక్కడ ఎక్కడ జూచిన దేవుడు ఉంటాడన్నారు

మీరొక్క దెబ్బతో తేల్చారు ఎక్కడ పడితే అక్కడ ఉంటే ఇక్కడ
కెందుకొచ్చారురా ఏ రాతిని మొక్కను వచ్చారురా ॥అడిగానని॥

**ఉండమ్మా బొట్టుపెడతా దేవులపల్లి కృష్ణశాస్త్రి, కె.వి.మహదేవన్ పి.సుశీల**

ప)మె: ఎందుకీ సందెగాలి- సందెగాలి తేలి మురళి
ఎందుకీ సందెగాలి- సందెగాలి తేలి మురళి
తొందర తొందర లాయె- విందులు విందులు చేసే ॥ఎందుకీ॥
చ1) : ఆగలేక నా లాగే ఊగే ఈదీపము ఆగలేక నా లాగే ఊగే ఈ దీపము
పరుగు పరుగునా- త్వర త్వరగా ప్రభుని పాదముల వాలగ
తొందర తొందర లాయె- విందులు విందులు చేసే ॥ఎందుకీ॥
చ2) : ఏ నాటిదోగాని- ఆ రాధా పల్లవ పాణీ
ఏ మాయెనో గాని- ఆ పిల్లన గ్రోవిని విని
ఏ నాటిదోగాని-ఆ రాధా పల్లవ పాణీ ఏ మాయెనో
గాని ఆ పిల్లన గ్రోవిని విని విని- విని ఏదీ ఆ యమున
యమున హృదయమున గీతిక ఏదీ బృందావనమిక-
ఏదీ విరహ గోపిక ॥ఎందుకీ॥

**ఉండమ్మా బొట్టుపెడతా దేవులపల్లి కృష్ణశాస్త్రి, కె.వి.మహదేవన్ బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల**

ప) : చాలులే- నిదురపో జాబిలి కూనా ॥చాలులే॥
ఆ దొంగ కలవ రేకుల్లో తెమ్మెదలాడేనా
నీ సోగకనుల రెప్పల్లో తూనీగ లాడేనా ॥చాలులే॥
చ1) : ఆ దొంగ కలువ రేకుల్లో తెమ్మెదలాడేనా
నీ సోగకనుల రెప్పల్లో తూనీగ లాడేనా
తుమ్మెద లాడేనా- తూనీగా లాడేనా
అంత దవ్వునుంచే అయ్యడుగులు తెలిసేనా
ఓసి- వేలెడేసి లేవు- బోసి నవ్వులదానా
అంత దవ్వునుంచే అయ్యడుగులు లెలిసేనా
మూసే నీకనుల- ఎటుల- పూసేదే నిదర- ఆదర జాబిలి కూనా
ఆ దొంగ కలవ రేకుల్లో తెమ్మెదలాడేనా-
నీ సోగకనుల రెప్పల్లో తూనీగ లాడేనా-
తుమ్మెద లాడేనా- తూనీగ లాడేనా
కృష్ణ: అమ్మను బులిపించి- నీ అయ్యను మరిపించావే
కానీ చిట్టితమ్ము డొకడు నీ తొట్టిలోకి రానీ

అమ్మను బులిపించి– నీ అయ్యను మరిపించావే
కానీ చిట్టితమ్ము డొకడు నీ తొట్టిలోకిరానీ

**అగ్నిపరీక్ష** **శ్రీశ్రీ, ఆదినారాయణరావు** **ఘంటసాల**

ప) : ఇదా మీ సభ్యత ఇదా మీ నాగరికత
ఇదేనా సాంస్కృతి ఈ తరగని పరుగుల జోరేనా ప్రగతి ॥ఇదామీ॥
చ1) : పతితులకే సమాదరణా పవిత్రులకే నిరాదరణా
పతివ్రత లెవరో కానరా అపనిందలు వేయుట మానరా
అనురాగమె– అభిమానమె
కరువైన జగాన విషాదపు గాథలు కాక సుఖము కలదా ॥ఇదామీ॥
చ2) : నాయకులే వినాయకులా వినాయకులే విధాయకులా
అసత్యమె రాజ్యం చేసెనా అధర్మమె చిందులు వేసెనా
రహదారిలో పెడదారులా పెనుచీకటి
చాటున సాగే మోసపు తీరు చూడలేరా ॥ఇదామీ॥
చ3) : కృత్రిమమే ప్రశస్తమనీ కుతంత్రములే స్వతంత్రమనీ
విచ్చల విడియే నీతిగా పిచ్చెక్కినకోతుల రీతిగా
పొరపాటులే అలవాటుగా
తిరుగాడు షరాబుల ఫోజులు మారే రోజు రాకపోదా... ॥ఇదామీ॥

**అగ్నిపరీక్ష** **దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆదినారాయణరావు** **పి.సుశీల**

ప) : ఎలాగనీ ఎలాగనీ నిండిన మనసందాకా
నిలుచుండలేక పాడాలనీ ఎలాగనీ ఎలాగనీ ॥ఎలాగనీ॥
చ1) : వాకిటి తలుపిక వేయను ఈ కన్నులు మూయనె మూయను
తొందర తొందరలైతే ఆనందమె సాగరమైతే
కనువిందుగా నా ముందర కనుపించేదాకా ఎలాగనీ ॥ఎలాగనీ॥
చ2) : దాచిన అశ్రుల జల్లులలో తడిసిన చూపుల మల్లెలతో
దాగని నవ్వుల దివ్వెలతో దాగని నవ్వుల దివ్వెలతో
స్వాగతమిచ్చే తొందరలో చిరుగాలిలో విరుతీగలా
ఒడలూగేపోతే ఎలాగనీ ॥ఎలాగనీ॥
చ3) : ఆ అడుగుల సడి నా కెరుకే ఆ నడకల వడి నాకొరకే
దవ్వు దవ్వులనే వినిపించగా రివ్వు రివ్వుననే నెదురేగగ
తన కౌగిట నను చేరిచి దయ చూపేదాకా ఎలాగనీ ॥ఎలాగనీ॥

**ప్రాయశ్చిత్తం** **విశ్వనాథం రామ్మూర్తి, అనిశెట్టి** **ఘంటసాల**

ప) : మదిలో ప్రేమను కానుక యిచ్చీ పలుకులోనా మాధురి నుంచి
శోకమయ మీ జీవన యాత్ర తోడునీడగ లభించి నావె ॥మదిలో॥

చ1) : ఒడిని జేర్చి పాటలు పాడీ హృదయ మిచ్చీ సరసమ్మాడీ
కంటి రెప్పగ నను కాపాడు కాంతయె నాకీ భువితోడు ॥మదిలో॥

చ2) : ముగ్ధముగమూ విరియనెలేదు ముద్దు మాటల మురిపెంలేదు
అందం చందం కనపడదేలా ఆశవీడి తపింతువేలా ॥మదిలో॥

చ3) : కన్నతల్లియె లేదాయె నాకు నాకు దైవం వేరెవ్వరింక
నిన్ను గావన్ వృథ నా జన్మ వేదనందూ కనలేద వేలా ॥మదిలో॥

**ప్రాయశ్చిత్తం** **అనిశెట్టి, ఎమ్.ఎస్.విశ్వనాథం రామ్మూర్తి** **ఘంటసాల,పి.సుశీల**

ప) : నీపేరేనాప్రాణం నీ మాటె వేదం నీ తోటె భువిలోన వెలసేను స్వర్గం
డు : నాకనులు కోరేను నినుగాంచుభాగ్యం నీచెంత మనసంత నిండేను సౌఖ్యం
మె : మదిలోన మధురాశ లూహించుకొందు
ముదమారమురిపింతు ప్రణయాలవిందు
బాధల్లో ఓదార్చు నీ తల్లి నౌదు నీ తల్లి నౌదు
ప్రియమార ఒడినాదు చిన్నారివందు, చిన్నారివందు
మె : వలపించు ప్రియులల్లె పవనాలు పాడే విరులన్ని కన్నెలై సల్లాపమాడే
హృదయాలు వేరైన ఒకటేలె ప్రాణం, ఒకటేలె ప్రాణం
లోకాల ఈనాడు ముంచెత్తు ప్రణయం, ముంచెత్తు ప్రణయం

**కోటీశ్వరుడు** **ఎమ్.ఎస్. విశ్వనాథం- రాఘవులు టి.ఎమ్.సౌందర రాజన్**

ప) : నేలపయి చుక్కలు చూడు పట్ట పగ లొచ్చెను నేడు
ఎంతో వింత... ఏదో వింత మనసునె వూరించెనే
ఎంతో వింత భావాలు రేగించెనే ... ఏదో వింత ॥నేల॥

చ1) : వన్నె చిన్నెల వసంత నువు మనసీ రాదా రవంత
వగలే నగలై కులికెను కాదా వయ్యారీ నావసంతా ॥నేల॥
నేనే నీకు కానుక... మాలా నువు సై అంటె మరి చాలిక
నా తలపే నీ తలపై కవ్వించేనే వేడుక...

చ2) : జపాన్ రిటర్న్ జయంతీ నీ మేని వన్నె చామంతీ
పరువం పూచే జాజిపువ్వలా తేనెలు చిందే సుగంధీ

చ3) : హృదయం చేసే సందడి ...మీనా ఉర్రూగించిందే సుందరీ
చేశావ్ నా మదిని ఓ మురిపాల దోపిడి

చ4) : చక్కదనాల గులాబీ నీ కొంటె మాటలు జిలేబీ
దొంగ చూపులా బుంగమూతినే పొందే వీడు నవాబు
నీ కళ్ళలోని అందము నా కాళ్ళకు వేసే బంధము
నీ పిలుపే నా తలపై నను మరపించు ప్రేయసీ ॥నేల॥

**కోటీశ్వరుడు ఆచార్య ఆత్రేయ, ఎమ్.ఎస్.విశ్వనాధన్ టి.ఎమ్.సౌదర రాజన్**

ప) : దైవమా...... దైవమా ఎంత భాగ్యం దైవమా కంటినే కంటినే
నా కరువు తీరా తల్లినే ॥దైవమా॥
చ1) : పసుపు కుంకుమ పొలుపు అనుగు మహీలక్ష్మి నాతల్లి
కంటినే నేటికీ కంటినే కన్నులా పంటగా నేటికి ॥దైవమా॥
వచనం: ఆ అందాల దేవత బిడ్డడా వీడు? ఆఁ....
ముత్యెం వంటి నా తమ్ముడు వస్తే ముద్దీరాయని కోరినా
సోదరా సోదరా... నారాజా నా తమ్ముడివిరా
అన్నా నేను అన్నా అన్నాయని... నువ్వాయని అంటాడని... నవ్వాలని
పక్కకు పక్కకు చేర కుర్రాడు నా చెయ్ కరచి వెళ్ళాడు పోరా పో..॥దైవమా॥
చ2) : తల్లినే పాశమో ఇంత వేగం సార్థమై ఎంతగా పొంగి పోయే
మాతృభావం సొంతమై వేరైనామే మనము, ఒకటైనా మీ దినము
కలగన్నా మా తల్లీ అంతా వింత ॥దైవమా॥
చ3) : ఇంత మంచి దినం అంత మంచి మొఖం చూస్తుండాలి నిత్యమై
కన్నీటనే ఉదయించులే ప్రేమ స్వర్గలోకం
విధియనునది ఒక పక్కమాత్రమే ఒరుగుతుంది... పోనీ పో....
తీయని భావమే తెలుసుకొంది హృదయమే
ధర్మమే తల్లి తండ్రిని కాచి బ్రోచును కవచమై ॥దైవమా॥

**కోటీశ్వరుడు రాజశ్రీ, ఎమ్.ఎస్.విశ్వనాథం ఘంటసాల, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: చక్కనైన రామచిలకుంది- కలలు కందీ తపించిందీ
డు : ఆకతాయీ గోరువంకుందీ మనసు తెలిసీ మసలుకొందీ ॥చక్క॥
డు : వెన్నెల పండే కన్నుల సొగసూ వెన్నవంటి నీలో మనసూ-రాగాల పూరించెనే
మె : విరిసే మురిసే ఊహలుపొంగి సిగ్గులు మొగ్గలు పువ్వులుపూసి
ఎదలోన సుధ నింపెను ॥మనసు॥
డు : వెచ్చని ఆశలు వేధించేనే- తియ్యని బాధ రగిలించేనే ననుచేర బిగువెందుకో
మె : చెంతను చేరే సమయం ఉంది అందనినాడే అందం ఉంది
ఆనాడు నన్నందుకో ॥మనసు॥

డు : నీవే నాకు పాఠశాల– ప్రేమే నాకు కమ్మని పాఠం చదివించు గరు
వీవులే– లేనే లేదు మనలో బేదం నేనూ నీవూ ప్రేమకు అందం
మన జంట విడరానిదే ॥మనసు॥

**ఆత్మబలం** **ఆచార్య ఆత్రేయ, కె.వి.మహదేవన్** **ఘంటసాల, పి.సుశీల**

ప) : ఎక్కడికి పోతావు చిన్నవాడా నా చూపుల్లో చిక్కుకున్న పిల్లవాడా...
కళ్ళుకళ్ళు కలిసినాక వెళ్ళలేవు వెళ్ళినా మూణ్ణాళ్ళు వుండలేవు
మనసు మనసు తెలిసినాక మారలేవు మారినా మనిషిగా బ్రతకలేవు ॥ఎక్కడికి॥
నన్నిడిచి నీ వెళితే నీ వెంట నేనుంట నిన్నిడిచి నే వెళితే నువ బ్రతుకలేవంట
ఇది నీగొప్ప నా గొప్ప కాదుపిల్లోడా ప్రేమంటే అంతేరా పిచ్చివాడా...

డు : ఎక్కడికి పోతావు చిన్నదానా నా చూపుల్లో చిక్కుకున్న పిల్లదానా
పాడు... ఊc.... పాడు....

మె : పాడమంటే పాడేది పాటకాదు ఆడమంటే ఆడేది ఆటకాదు
ఇవ్వమంటే ఇచ్చేది మనసుకాదు పువ్వయినా నవ్వయినా నీకోసం పూయదు
ఎక్కడికయినా పోవోయి చిన్నవాడా నీ చూపులను ఓపలేను పిల్లవాడా

డు : ఆహా! ఎక్కడికి పోలేను చిన్నదానా నీ చూపుల్లో చిక్కుకొంటి పిల్లదానా
డాన్స్... ఊc... డాన్స్.... ఐ సే డాన్స్....

**ఆత్మబలం** **ఆచార్య ఆత్రేయ, కె.వి.మహదేవన్** **పిఠాపురం, స్వర్ణలత**

ప) : రంజు రంజు భలే రామచిలకా అబ్బబ్బ నీసోకు ఓయబ్బ నీ
టీకు నీసోకు నీటీకు హోయ్ రంజు రంజు రంజు భలే రామచిలకా

మె : రంజు రంజు రంజు భలే గోరింకా ॥రంజు॥
అబ్బబ్బ నీ సోకు ఓ యబ్బ నీ టీకుసోకు నీ టీకు
హోయ్ రంజు రంజు రంజు భలే గోరింకా

డు : కందిరీగ నడుముదానా కందిరీ నవ్వుదానా ॥కందిరీగ॥
కందిపప్పు ఛాయదానా అందినావే నేటికైనా ॥హోయ్ రంజు॥

మె : పిందెమనసు పిల్లగాడా సందెవేళ సోగ్గాడా
ముందు ముందు చాల వుంది తొందరేల మొనగాడా

డు : ఓహో!

మె : ఓహోయ్ రంజు రంజు రంజు భలే గోరింకా

డు : మనసుతోటి మింగివేయనా, కళ్ళతోటి నమిలి మింగనా ॥మనసు॥
అట్టాటిట్టాటిదాన వూరికే పోనిద్దునా
హోయ్ రంజు రంజు రంజు భలే రామచిలకా

మె : కొత్తకుండ నీరుతీపి కోరిన పెండ్లామే తీపి
అత్తగారి అడ్డులేని కాపురమే భలేతీపి
డు : ఓహో మె:హోయ్ రంజు రంజు రంజు భలే గోరింకా
డు : అబ్బబ్బ నీ సోకు మె:ఓ యబ్బ నీటీకు
డు : నీ సోకు మె:నీ టీకు
డు : ఓయ్ రంజు రంజు రంజు భలే రామచిలుక
మె : ఓహోయ్ రంజు రంజు రంజు భలే గోరింకా

**నేనంటే నేనే** **కొసరాజు, ఎస్.పి.కోదండపాణిమాధవపెద్ది, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: అంబవో శక్తివో అంకాళ దేవివో మా వూర వెలిసినా జడల మారెమ్మవో
అల్లూరిలో వున్న పోలేరమ్మా అనకాపల్లిన ఉన్న నూకాలమ్మా
కలకత్తా మహంకాళి వచ్చిందమ్మా గండ్రగొడ్డల బట్టినిలిచిందమ్మా
కొట్టేరి కూతిరికి కళ్యాణమా పళ్ళకోతి పోతురాజ పెళ్ళికొడుకువా
పట్టలమ్మ పుట్టలమ్మ తోడబుడితివా
వక్కలాకులందుకోను వచ్చి యుంటివా
గంటలమ్మ మెడకు తాళి గట్టవస్తివా అబ్బబ్బ నీ సోకు చూప వస్తివా
డు : తప్పెట్లు తాళాలు ధింధిమ్మి మ్రోగంగ ఉగ్రంగ తాండవం చెయ్యాలమ్మా
సాంబ్రాణి గుగ్గిలం ధూపాలు వేయంగ శివమెక్కి నాట్యాలు చెయ్యాలమ్మా
వేప మండల్ని మెడవెయ్యనా గావు గొర్రెల్ని బలి యివ్వనా
దేవి ఆవేశం తగ్గించవా, తల్లి నీ శివం చాలించవా దిక్కులేని కన్నెలను
మొక్కుకునే పడుచులనూ కాపాడే అమ్మవే కాళీయమ్మా
ఇనుము కరుగ నిప్పుంది మురికి కడుగ నీరుంది 2సార్లు
మనసు కరుగు మార్గమేదో చెప్పాలమ్మా 2సార్లు
అంబా నీవే అలిగిననూ కుంబిని కుప్పగ కూలుగదే
కాళీ నీవే ఉరిమిననూ ఫెళ ఫెళ పిడుగులు రాలుగదే 2సార్లు
జిగి జిగి చింతన చిందులు దొక్కు భగ భగ భగ్గున మంటలు గక్కు
ఇష్టం గాని యెదిరి మూకలను వీపులు చిట్లగ గొట్టు
ధింతనక్క...ధింతనక్క ధింతనక్క...ధింతనక్క దిగు...
దిగనూ దిగుతావా లేదా? దిగుతాను......దిగితాను....దిగుతాను

**నేనంటేనేనే** **సి.నారాయణరెడ్డి, ఎస్.పి.కోదండపాణి** **ఎస్.జానకి**

ప)మె: నేనే ఉన్నాను నీకోసం యెదురుచూస్తున్నాను 2సార్లు
నువ్వే నువ్వే నన్ను చేరుకోవా 2సార్లు

నా కళ్ళలోన నీ కళ్ళు దాచి అందాలు దోచుకోవా ॥నువ్వే॥

చ1) : నీ జాడలే కన్నాను నీ నీడగా వున్నాను
నా మేడ నీదన్నాను నీతోడు రాజా.....
చెక్కిలి కెంపులు కావాలా చక్కని సొంపులు
కావాలా కావాలా కావాలా కావాలా ఈ వేశ ॥నువ్వే॥

చ2) : సెలయేరులాగా వస్తా అలలాగ నిను పొంగిస్తా
చెలరేగి కవ్విస్తా చిన్నారి రాజా....
మబ్బుల పానుపు కావాలా మల్లెల దిండులు
కావాలా కావాలా కావాలా కావాలా యీ వేళా ॥నువ్వే॥

**తల్లితండ్రులు** **ఆత్రేయ, ఘంటసాల** **ఘంటసాల,ఎస్.జానకి**

ప)డు: మనిషిని చూశాను ఒక మంచి మనిషిని చూశాను
మనసు నిద్దురలేచింది మమత దగ్గరలాగింది మానవత్వం ఉంది
ఉందని లోన ఏదో పలికింది ॥మనిషిని॥

మె : మనిషిని చూశాను మనిషిలో మృగమును చూశాను
మనసు వికలమైపోయింది మమత వికలమై తోచింది
మానవత్వం లేదు లేదని లోన ఏదో అరిచింది ॥మనిషిని॥

డు : మమతే మనసులు కలిపేది మనసే మనిషిని తెలిపేది
మనసూ మమతా లేదనుకుంటే మనుగడ ఒకటే బీడయ్యేది
మహాత్ములందుకే వెలిశారు మానవతనే బోధించారు ॥మనిషిని॥

మె : స్వార్థమె నేడు ఏలుతున్నది త్యాగమూర్తులను తరుముతున్నది
ధనమే అన్నిట గెలుస్తున్నది మనసును మమతను కొలుస్తున్నది
మంచికి ఎక్కడ తావేలేదు మనిషి మనిషిగా లేడీనాడు ॥మనిషిని॥

డు : మానవు డెదుగుతువున్నాడు దేవుని కెదురై నిలిచాడు
తన యిల్లూ వాకిలి ఎల్లలుదాటి విశ్వమానవుడు తానైనాడు
పెరిగిన హృదయమె దేవాలయము ప్రేమేదానికి ధ్వజారోహణము॥మనిషిని॥

**తల్లితండ్రులు** **సి.నారాయణరెడ్డి, ఘంటసాల** **ఘంటసాల, ఎస్.జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : ముద్దులు కురిసే ఇద్దరి మనసులు ముచ్చటలాడాలి
ముచ్చట గొలిపే పచ్చలపల్లకి ముంగిట వాలాలి

మె : నయనాలలో హృదయాలలో అనురాగ గగనాల అంచులు చూడాలి॥ముద్దులు॥

మె : తొలకరించే వలపులన్నీ కలికి చూపుల పులకించనీ

డు : చిలిపి పరువాల చిరుగాలిలోన అందాలన్నీ
మందారాలై అలలై ఊయలలై నన్నలరించనీ ॥ముద్దులు॥
మె : నయనాలలో హృదయాలలో అనురాగ గగనాల అంచులు చూడాలి
డు : బ్రతుకులో మధురిమ ప్రణయమే ప్రియతమ
మె : రాగహృదయాలు రవళించు వేళ మరులే శిరులై సిగలో విరులై
మమతలూగును ఆనందడోల ॥ముద్దులు॥
మె : నిన్నుకోరీ నీనీడచేరీ మిన్నులే అందుకున్నానులే
డు : వలచి వలపించు చెలి కౌగిలింత ఏదలోవీచీ నిదురేదోచీ
మధువు లూరించు మనసైనవింత ॥ముద్దులు॥

**బంగారు సంకెళ్ళు ఆచార్య ఆత్రేయ, ఎమ్.పూర్ణచంద్రరావు ఘంటసాల, పి.సుశీల**

ప) : అందం ఉరికిందీ వయసుతో పందెం వేసింది
మనసులో బందీ అయ్యింది ఇదేమి బంధం అంటూంది....
అందాలొలుకు చంద్రుని అందుకోవాలనుకొని ఎగసే అలలు తెలిపే దేమని?
మె : ఏమని
డు : జగమంతా ప్రేమ బంధం సొగసంతా నీది నీదే రారమ్మని
మె : విరిసే నిండు జాబిలి కడలి పూచిన పూవులు ఎగసే
అలలబాల అదే కడుపున పంటలే అది అన్నా చెల్లి బంధం
హృదయాల జన్మ జన్మల అనుబంధం.....
డు : ఎదిగే మావి కొమ్మల కౌగలించాలనుకొని ఒదిగేమాధవీలత
వలపు పిలుపే యేమని? మె: ఏమని?
డు : తనలోనే కరిగి పొమ్మని 2 తనువంతా నీదినీదే రారమ్మని
మె : ఎదిగే గున్న మావిని పుడమితల్లే కన్నది ఒదిగే మాధవీలత
తోడబుట్టిన చిన్నది అది అన్నా చెల్లి బంధం హృదయాల
జన్మ జన్మల అనుబంధం.....

**డబ్బుకు లోకం దాసోహం కొసరాజు, కె.వి.మహదేవన్ మాధవపెద్ది సత్యం**

ప)డు: తాగుతా నీయవ్వ తాగుతా తాగుబోతునాయాళ్ళ తల్లోదూరెల్లుతా
తాగనీ నా కొడుకు కెందుకు లోకంలో సొరగలోక
మగపడతది మైకంలో ॥తాగుతా॥
చ1) : దేవేంద్రుడు తాగాడు, రంభతోటి ఆడాడు బలరాముడు చుక్కేసి
బజార్లంట పడ్డాడు కాళిదాసు తాగితాగి కథలెన్నో పాడాడూ
తాగినోడికున్న తెలివి చెప్పడాని కెవిడికలివి ॥తాగుతా॥

చ2) : తాటకి చాటుగవచ్చి తాటిచెట్టు ఎక్కింది
విశ్వామిత్రుడు తనకు లొట్టిడియ్యమన్నాడు
మారీచుడు సుబాహుడు మా కెచాలదన్నారు
మహామహా వాళ్ళయినా మందులేందే బతకలేరు ॥తాగుతా॥

చ3) : యీవాడ కెల్ల పేరుబడ్డ రౌడీగాణ్ణి ఏయ్! కోపమొచ్చెనంటె చెడ్డతప్పుడోణ్ణి
ఎదురు చెప్పినోడి పీక నొక్కేస్తా
గుంటలోన బెట్టి గంటవాయిస్తా ॥తాగుతా॥

చ4) : చిల్లి గవ్వకైన గూడ చెల్లనివాళ్ళు ఏసుకుంటె పెద్దమనుషులవుతారు
గవర్నమెంటు వాళ్ళుకూడా తాగమన్నారు
డబ్బులొస్తే అదే మాకు చాలునన్నారు, అందుకే ॥తాగుతా॥
తాగుతా నీయవ్వ తాగుతా తాగుబోతు నాయాళ్ళ తల్లో దూరెల్లుతా
తాగని నాకొడు కెందుకు లోకంలో సొరగలోక మగపడతది మైకంలో
సొరగలోక మగపడతది మైకంలో సొరగలోక మగపడతది మైకంలో

**డబ్బుకు లోకం దాసోహం కొసరాజు, కె.వి.మహదేవన్ పిఠాపురం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : చెప్పాలని ఉన్నది- నీకొక్క మాట నువ్వు
సిగ్గుపడక వింటావా ముద్దులమూట ॥చెప్పాలని॥

మె : చెప్పాలనుకున్నదంత చెప్పేసెయ్యి
నువ్వు చెయ్యాలనుకున్నదంతా చేసెసెయ్యి

డు : సైc సైc పిల్లా వయ్యారిభామ రావె! వగలమారి బుల్లీ రావె!
చక్కలిగింతలు పెట్టుకు సరసమాడుకుందామె
ఇద్దరమూ ముచ్చటగ ముద్దులాడుకుందామే
లడ్డులాంటి ముద్దొచ్చే పాపాయిని కందామె ॥చెప్పాలని॥

మె : లాటరీ బుల్లోడా! లక్కపిడత మొగమోడ
నువ్వు చెప్పేదంతగూడ చిత్రంగ వుంది చూడ ఇంతలోనె పాపాయిని
ఎక్కణ్ణుంచి తెస్తావు? వివరంగ నాకు చెప్పు- ఏంచేస్తావు
నువ్వేం చేస్తావు ఓ బుల్లోడా

డు : గోపెమ్మని నీవనుకో- కృష్ణయ్యను నేననుకో
చల్లంగ చెయ్యివేసి- కౌగిట్లో అదుముకో

మె : అబ్బబ్బో నా కేమొ అంతుబట్టకున్నదీ
చెప్పబోతె నోరురాక చెడ్డ సిగ్గుగున్నదీ

డు : ఆటల్లో గమ్మత్తులు అన్నీ నీకు చూపిస్తా మాటల్తో
పని ఎందుకు చూస్కో గుమ్మెత్తిస్తా ॥చెప్పాలని॥

**డబ్బుకు లోకం దాసోహం** **సి.నారాయణరెడ్డి, కె.వి.మహదేవన్**
**మాధవపెద్ది, పిఠాపురం, పి.బెనర్జీ, మోహనరాజు**

ప) : మూడనాళ్ళ ముచ్చటకోసం ఈ లోకంలో ఎంతమోసం
అంతు తెలియదు విధినడక అనుభవించవే ఓ చిలకా ॥మూడు॥
కోరస్: మూడునాళ్ళ ముచ్చటకోసం! గణనాథా
ఈ లోకంలో ఎంత మోసం గణనాథా
ప) : డబ్బుకులోకం దాసోహం గణనాథా ఇది దాచాలన్నా
దాగని సత్యం గణనాథా
చ1) : కులమున్న వాళ్ళూ గోత్రాలున్న వాళ్ళూ
విద్దెలెన్నో నేర్చామని విర్రవీగేవాళ్ళూ గద్దెల నేలే
పెద్దమనుషులు డబ్బున్నవాని బానిస కొడుకులు
చ2) : దేవుణ్ణి నిలిపేది డబ్బుకోసం ఆదేవుణ్ణి మింగేది డబ్బుకోసం
నీతులు చెప్పేది డబ్బుకోసం వెనక గోతులు తవ్వేది డబ్బుకోసం
పార్టీలు కట్టేది డబ్బుకోసం నైటు పార్టీలు ఇచ్చేది డబ్బుకోసం
అబ్బబ్బో మారదు ఈ వింతలోకం డబ్బుముందు అది దాసానుదాసం
అడియేనిదాసోహం
చ3) : డబ్బు పెట్టి ఆలినికొంటారు– వున్నారుబాబూ వున్నారు
ఆ! డబ్బుకోసం ఆలినమ్ముకుంటారు డబ్బుకోసం కాళ్ళబేరాలాడుతారు
ఆ డబ్బు దక్కితే నెత్తికెక్కి ఆడుతారు! తల తిరిగి తైతక్కలాడుతారు
తల్లైనా! తండ్రైనా! తమ్ముడైనా! అన్నైనా డబ్బుముందు ఎవ్వరైనా
బలాదూరురా డబ్బుకు లోకం నాడూ నేడూ దాసోహంరా!
చ4) : అరెరెరె ...డబ్బు... డబ్బు... డబ్బు...
పాతరవేసిన నల్లడబ్బు పైకిలాగే రోజులురా
వంచనతో కబళించిన భూములు పంచిపెట్టే రోజులురా
కలగినోళ్ళూ కులుకుతుంటే ఏడంతస్థుల మేడల్లోన
దిక్కులేని పేదాసాదా ఎక్కికూర్చునే రోజులురా ఇవి
పల్లవి: అమ్మమ్మో నువ్వెన్నయిన సెప్పు డబ్బుకులోకం దాసోహం గణనాథా
ఇది దాచాలన్నా దాగని సత్యం గణనాథా

**నాదీ ఆడజన్మే** **దాశరథి, ఆర్.సుదర్శనం** **పిఠాపురం, పి.సుశీల**

ప)డు: బంగారు బొమ్మా కళ్ళల్లో గంతులువేసే బొమ్మా నీపేరెమమ్మా?
గుండెల్లో గుసగుసలాడే కొమ్మా నీవే గుండమ్మా
రెక్కల గుఱ్ఱం ఎక్కి మనమూ చుక్కల లోకం చూద్దాం రావమ్మా...
మె : అల్లరివాడా... కాలేజి డ్రామాలందు హీరో వేషం నీదేలే
సైకాలజీ పేపర్లో జీరో మార్కు నీకేలే
డాబులు కొట్టే వీరుడి పేరు డబ్బారేకుల సుబ్బారాయుడే...
డు : వన్నెల చిలకా వైజయంతిమాల వలపుల మొలకా చెలి మధుబాల॥వన్నెల॥
వచ్చిందయ్యా వాసంతి తింటోందయ్యా బాసోంది అంతా రంగులగారడీ...
మె : జాకెట్ బుష్ కోట్ జోకరుగారు పాకెట్ కాళీ షోకిల్లాగారు ॥జాకెట్॥
సోడా బుడ్డి కళ్ళద్దం దానికి వడ్డీ పిల్లి గడ్డం అంతా సర్కస్ బఫూన్లే...
డు : టింగురంగా రాణీ సీమ దొరసాని పైన పటారం లోన లొటారం॥టింగు॥
వెళ్లొచిందా ఇంగ్లాండు? అంతా బొట్లర్
ఇంగ్లీషు యస్. నొ, ఆల్‌రైట్ మిస్సమ్మా ॥కళ్ళల్లో॥

**నాదీ ఆడజన్మే** **ఆర్.సుదర్శనం, దాశరథి** **పిఠాపురం**

ప)డు: హోయ్ .... ఒహు..హోయ్ నామాట నమ్మితి వేల నామీద కోప మదేల
నన్ను వీడి పోవుట మేలా, ఏనాటికి నిన్ను విడజాల ॥నామాట॥
చ1) : లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్... అబౌటర్న్....కన్నులే సైగతో
నన్ను రమ్మన్నవే అయ్యయ్యో అంతలో వద్దుపొమ్మన్నవే ॥కన్నులే॥
చ2) : ఈ తైతై నాట్యాలేల, ఈ పైపై కోపాలేల
నన్నువీడి పోవుటమేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥
చ3) : లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, అబవుటర్న్....నవ్వులే పువ్వులై
నన్ను కవ్వించెనే ముక్కుపై కోపమే నన్ను మురిపించెనే ॥నవ్వులే॥
చ4) : నీ మదిలో రగిలే ప్రేమ, ఇక దాచేవెందుకె భామా
నన్నువీడి పోవుటమేలా, ఏనాటికి నిన్ను విడజాల ॥నామాట॥
లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్.... అబవుటర్న్......

**మైరావణ** **ఆరుద్ర, ఎస్.రాజేశ్వరరావు** **ఎస్.జానకి, రఘునాధ పాణిగ్రహి**

ప)మె: మెల్లగా మెల్లగా మేను తాకకోయీ చల్లగా చల్లగా చనువు చేయకోయీ
డు : మెల్లగా మెల్లగా మేలమాడనిమ్ము చల్లనీ కోమలీ నీవు నాసొమ్ము॥మెల్లగా॥
డు : చక్కగా చక్కగా నీవు నవ్వవేల చాటుగా మాటుగా మోముదాచనేల

మె : సూటిగా సూటిగా చూడ సిగ్గాయె సుందరా నా మేను పులకించసాగె
డు : హాయిగా హాయిగా నాతో ఆడవేల తీయగా తీయగా చెంత చేరవేల
మె : చిలిపిగా చిలిపిగా సైగ చేయకోయీ అలుసుగా అలుసుగా వలపు దోచకోయీ
డు : వెచ్చగ వెచ్చగ వేయాలి బిడియం
పచ్చగ పచ్చగ పండాలి ప్రణయం ॥మెల్లగా॥

**మైరావణ** సదాశివబ్రహ్మం, ఎస్.రాజేశ్వరరావు ఘంటసాల, బాలమురళికృష్ణ

ప) : ప్రభవించినంతనే భాస్కరు ఫలముగా భక్షింపజనిన ప్రభావశాలి
డు : అవునురా, ఢింభకా అందుకే హనుమంతుడను పేరుగల్గెనా కతనివల్ల
: హుమ్మని దాటినా డొక్కంజలో వార్ధి మేరుభూధరమంత మేటి యతడు
డు : వనధి లఘించినవాడు వీడేనురా సందేహ మేలరా మందబుద్ధి
: వ్రేలెడున్నావు హెచ్చుగా ప్రేల కింక చూపరా నాకుఆనాటి రూప మిపుడు
డు : నను పరీక్షింపగా నెంచినావు గాన విశ్వరూపంబు చూడరా వెర్రివాడ

**చదువుకున్న అమ్మాయిలు** ఆరుద్ర, ఎస్.రాజేశ్వరరావు ఆశాలత కులకర్ణి, పి.బి.శ్రీనివాస్

ప)డు: ఓహో చక్కని చిన్నది ఒయ్యారంగా వున్నది
ఊరించేటి కన్నులతో నన్నే చూడన్నది
మె : చిన్నది చాలా మంచిది నిన్నేనమ్ముకున్నది
నీవే తప్ప వేరేవరూ లేనే లేరన్నది
డు : వెచ్చగ జవ్వని తాకితే, పిచ్చిగ ఊహలు రేగునే
రెపరెపలాడే గుండెలలలోన- ప్రేమ నిండేనే
మె : అయ్యో పాపం డు: తీరని తాపం
మె : భావకవిత్వం చాలునోయి- పైత్యంలోన జారకోయి
పెళ్ళికి ముందు ప్రణయాలు- ముళ్ళబాణాలు ॥ ఓహో॥
మె : పెద్దల అనుమతి తీసుకో- ప్రేమను సొంతం చేసుకో
హద్దూ పద్దూ మీరినావో- ఆట కట్టేను
డు : యస్సంటారు మావాళ్ళు మె:నో అంటేను తకరారు
డు : తల్లీ తండ్రి కూడదంటే- గుళ్ళో పెళ్ళి చేసుకుందాం
ధైర్యంచేసి నీవేగా దారి చూపావు ॥చిన్నది॥
డు : మనసే దోచిన సుందరి- మమతే మల్లెపందిరి
పందిరిలోన మేనులు పరచి పరవశించాలి
మె : అపుడే కాదు.... డు: ఎపుడంటావు

మె : తొందరలోనే మూడుముళ్ళూ అందరిముందూ వేయగానే
తోడూ నీడై కలకాలం సాగిపోదాము

**చదువుకున్న అమ్మాయిలు కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు మాధవపెద్ది, స్వర్ణలత**

ప)డు: ఏమిటి ఈ అవతారం ఎందుకు ఈ సింగారం?
పాతరోజులు గుర్తొస్తున్నవి - ఉన్నది ఏదో వ్యవహారం
మె : చాలును మీ పరిహాసం– ఈ సొగసంతా మీకోసం
డు : పౌడరు దెచ్చెను నీ కందం– బాగా వెయ్ వేలెడు మందం
తట్టెడుపూలు తలను పెట్టుకుని తయారైతివా చిట్టివర్ధనం
మె : చాలును మీ పరిహాసం – ఈ సొగసంతా మీకోసం
మె : వయసులోన నే ముదురుదాననా వయ్యారానికి తగనిదాననా
వరుస కాన్పులై వన్నె తగ్గినా అందానికి నే తీసిపోదునా ॥ఏమిటి॥
డు : దేవకన్యయిటు దిగివచ్చిందని భ్రమసి పోదునా కలనైనా
మహంకాళి నా ప్రక్కనున్నదని మరచిపోదునా ఎపుడైనా ॥చాలును॥
మె : నీళ్ళు కలపని పాలవంటిది– పిండి కలపని వెన్నవంటిది
నిఖార్సైనది నా మనసు– వూరూ వాడకు యిది తెలుసు ॥ఏమిటి॥

**పెళ్ళిసందడి సముద్రాల,ఘంటసాల ఘంటసాల, పి.లీల**

ప)డు: చమక్ చమక్ తారా, ఝుణక్ ఝుణ సితారా
మె : చమక్ చమక్ తారా ఝుణక్ ఝుణ సితారా– నాతారను విడిచి పోతారా
డు : చమక్ చమక్ తారా–నా తారను విడిచిపోతానా
మె : కలలామైకములో కనుమూసి నేనుంటే సెలవూ గైకొనకుండ తరలీ పోతారా
డు : కాలికి బందాలై నీ అందచందాలూ–కలకాలం నన్నూ నీ ఖైదీచేసేనే ॥చ॥
మె : ఈ రాగాలు సరాగాలు యేనాటికీ– ఇలా సాగిపోయేన ముమ్మాటికీ
డు : ఏచోట నున్నా యేనాటికైనా నా–నద చెలివి నీవె అనూ ఔనౌననూ

**పెళ్ళిసందడి ఘంటసాల,ప్రియంవధ- గుర్నాధం రాఘవులు, జిక్కి**

ప)మె: బైతో బైతో పెళ్ళికొడకా
డు : ఆల్‌రైతో రైతో నా పెండ్లికూతురా
మె : బైతో బైతో పెండ్లికొడకా
డు : అడ్రసు తెలియక అల్లాడిపోతి అందాల పూబంతి మె:ఓహో!
డు : నిన్నూ చూచినాదినం మొదలునేమజ్నూ నైపోతినే– హోయ్ మజ్నూనైపోతినే
మె : హో–బైతో బైతో పెండ్లికొడకా అయ్యోపాపం నీరు కాదా
డు : ఆహా మె: వెళ్ళి వెదకు నీచెలీ లైలను ఎడారీదారులా

డు : హోయ్ ఎడారీదారులా మె: హో–బైఠో బైఠో పెండ్లికొడుకా
డు : లైలా! లైలా! నువ్వేనా నాలైలా మె: హో
డు : వలచినన్ను దయతలచకున్న నాతలకోసుకుంటా
మె : హో– తలతీసుకొనుపనేలేదురానిన్నే చేసుకుంటా
డు : హో బైఠో బైఠో పెండ్లికూతురా
మె : ఆల్ రైఠో రైఠో పెండ్లికొడుకా

**వారసత్వం** **ఆరుద్ర, ఘంటసాల** **ఘంటసాల, పి.సుశీల**

ప)డు: ప్రేయసీ మనోహరీ వరించి చేరవే
తీయనీ మనోరథం నా ఫలింపజేయవే ॥ప్రేమసీ॥
మె : దరిజేరి పోవనేల హృదయ వాంఛ తీరువేళ తారకాసుధాకరా
తపించ సాగెనే... హాయిగా మనోహరా.. వరించి చేరుమా....
మురిసింది కలువ కాంత చెలుని చేయి సోకినంత
రాగమే సరాగమై ప్రమోద మాయెనే హాయిగా మనోహరా
వరించి చేరుమా పెనవేసె మల్లెతీగె
మనసులోన మమతరేగె ఊహలూ వయ్యారమూ–నా ఉయ్యాల లూగెనే
డు : ప్రేయసీ మనోహరీ వరించి చేరవే

**వారసత్వం** **నార్ల చిరంజీవి, ఘంటసాల** **ఘంటసాల, పి.లీల**

ప)డు: చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటి ఆ స్వామితో నీవు అన్నింట సాటి
జో జో...జో జో.... చెరసాలలో పుట్టి రేపల్లెలో వెలసి
గొల్ల తల్లుల మనసు కొల్లగొని నాడ ఏ తల్లి వొడిజారి ఏలాగు చేరావో
ఆపదలే కాపుదల లాయేనె నీకు
మె : జో అచ్యుతానంద జో జో ముకుందా రార పరమానంద రామగోవిందా
జో..జో... పలువేసములు పూని పగవారు హింసింప
బల్ పోకడలు చూపె బాలగోపాలుడు
డు : ఈ ఈడుకే ఎన్ని గండాలు గడిచాయొ
ఎంత జాతకుడమ్మ అనిపించినావు
మె : జో అచ్యుతానంద జో జో ముకుందా రార పరమానంద రామగోవిందా జో జో..
కాళింది పొగరణచి కంసుణ్ణి పరిమార్చి కన్నవారికి చెరలు తొలగించినాడు
డు : వసుదేవ తనయునీ వారసత్వము నిలిపి నీవారి వెతలెల్ల నీవే తీర్చేవు
ఇద్దరు: చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటి ఆ స్వామితో నీవు అన్నింటసాటి
జో.....జో.... జో జో...........

**వెలుగు నీడలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **మాధవపెద్దిసత్యం**

ప)డు: శివగోవింద- గోవింద హరిగోవింద- గోవింద ॥శివగోవింద॥

చ1) : సంతానమే లేక స్వర్గమే లేదని చిట్టిపాపను తెచ్చి పెంచుకుంటారు
సంతు కలిగిందంటె చిట్టిపాపాయిగతి
శ్రీమతే రామానుజాయనమః ॥శివ॥

చ2) : తమ బాగుకోసమై తంటాలు పడలేరు ఎదుటి కొంపకు ఎసరు పెడతారయా
పొరుగుపచ్చకు ఓర్వలేని వారిగతి శ్రీమతే రామానుజాయనమః॥శివ॥

చ3) : ఒరులకోసం త్యాగ మొనరించువా రొకరు పరుల మోసంచేసి బ్రతుకువారింకొకరు
ఉపకారికే కీడు తలపెట్టు వారిగతి శ్రీమద్రమారమణగోవింద ॥శివ॥

చ4) : కలిమిలేనన్నాళ్ళు కలిసి మెలిసుంటారు కలిమిచేరిననాడు కాట్లాడుకుంటారు
కలిమిపెంచే కాయ కష్టజీవులపని శ్రీమతే రామానుజాయనమః
॥శివ॥

చ5) : ఆనాడు శ్రీయోగి వీరబ్రహ్మంగారు కాలజ్ఞానము బోధ చేసేరయా
ఈనాడు కొసవెర్రి వెంగళప్పామాట అక్షరాలా జరిగి తీరేనయా॥శివ॥

**కొడుకు కోడలు** **ఆత్రేయ,కె.వి.మహదేవన్** **పి.సుశీల, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: ఆహాహా..... మె: ఆహాహా....
నువ్వు నేను ఏకమైనాము మె: నువ్వునేను ఏకమైనాము

ఇద్దరు: ఇద్దరము, మనమిద్దరము ఒక లోకమైనాము
లోకమంతా ఏకమైనా వేరుకాలేము వేరు కాలేము....
వేరు కాబోము... వేరు కాబోము....................
వేరు కాలేరా...? నా పేరు విన్నారా? మె:ఎవరు నువ్వు

మె : ఎవరు నువ్వు? మనుషులు చేసిన సంఘం నేను
మతాన్ని నేను.... కులాన్నినేను ....ధనాన్ని నేను
అనార్కలిని ఆహుతిగొన్నాము మజ్నూ ప్రేమను మసి చేశాము.....

మె : ప్రియా ॥ప్రియా॥

మె : ప్రియా ఈ నీడలను, పీడలను జయించి వస్తాను నీ కోసం మరలి వస్తాను

మె : నీకోసం బ్రతికి వుంటాను ప్రాణం నిలుపుకుంటాను
వెడలిపోయే వసంతమా వెదకి ప్రియునికి చెప్పుమా
ఎండకాలం ముందువున్నది- మండిపోతూ మనసువున్నది ॥వెడలి॥
నల్లనల్లని మబ్బులారా నా కళ్ళకు తోబుట్టులారా

గుండెపగిలి కురిసినారా– గొల్లునా కన్నీటిధారా ఆకులు రాలినవి
ఆశలు కూలినవి అలసిపోనీ కన్నులుమాత్రం అతని రాకకై వేచినవి
మనసిచ్చిన నేనే నిన్ను మరచి విడిచి పోతున్నాను
ప్రేమకన్న త్యాగం మిన్న అదీ మిగిలిపోనీ నా జీవితాన
నన్నూరగిలిపోనీ, రగిలిపోనీ నీ ప్రేమలోన–

**భలేరంగడు** **కొసరాజు, కె.వి.మహదేవన్** **పిఠాపురం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : అబ్బబ్బబ్బో చలి అహ– ఉహు– అహ– ఉహు– గిలి
నీ ప్రేమకు నే బలీ– బలి బలి బలి బలి బలీ
అబ్బబ్బబ్బో– చలి అహ ఉహు– అహ ఉహు గిలి
ఈ దెబ్బతో నువ్వు ఖాళీ ఖాళి ఖాళి ఖాళి ఖాళీ!
నిండు ప్రేమలో పడ్డాను నిట్ట నిలువునా తడిశాను
నిట్ట నిలువునా తడిసాను తడిశీ తడిశీ దారి గానకా
నీ కౌగిటిలో తేలాను నీతో నేనూ తడిశాను
నీ పైజాలి తలిచాను యీ భాగ్యానికె వణుకుతు ఉంటే
చేయి చేయీ కలిపాను గంగీ నీపై నాకుందీ
అందుకె ఊపిరి నిలిచింది కొంగు బట్టుకొని నీతో ఉంటే
వెచ్చవెచ్చగా ఉంటుందీ ఒళ్ళు చల్లబడి పోయిందా ఆఁ
వేడి వేడి యని అంటుందా ఊఁ
ఒంటిగ కూర్చొని మంటవేసుకుని యింట్లో ఉంటే సరిపోదా
దివానుకే మస్కా వేశాను బంగారపు నగ కొట్టేశాను
రంగుగ నీ మెళ్ళో తగిలించి రంజు రంజుగ చూస్తాను
బంగారపు నగలొద్దయ్యో ఆఁ !
సింగారం పని లేదయ్యో ఏఁ!
బొంగరమ్ములావున్న నీవే నా హంగుకు సరిపోతావయ్యో

**అమాయకురాలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **పిఠాపురం, వసంత**

ప)డు: చిలకలాంటి చిన్నదానా! రావే వయ్యారి జాణ!
మె : తప్పుతాగి తన్నావులే, సిగ్గులేక చేరావులే
చాకులాంటి కుర్రవాడా చాల్లే సరసాలుపోరా
డు : నీవక్కడా, నేనిక్కడా, నా మోజు తీరేది ఇంకెక్కడా?
మె : అయ్యగారి సీసాలో అడుగుబొడుగు చుక్కేసి తిక్కకాస్త రేగ్గానె తైతక్కలాడేవు

డు : ఈ తప్పు కాయమంటా, నే చెంపలేసుకుంటా
నువు చెప్పినట్టు వింటా ఓ పిల్లా! రసగుల్లా ॥చికల॥
మె : పెళ్ళిగాకముందేమొ ప్రేమ ఒకలబోశావు
మోజు తీరిపోయినాక ప్లేటు ఫిరాయించావు
డు : మందులోని మహిమగాని, మనిషిలోని మార్పులేదు
అమ్మతోడు ఒట్టేసి అసలు మాట చెప్పేశా
మె : నీ మాటలన్నీరఘూటా, అరెనీటిలోన మూట
నీ కిప్పుడిదేపాట, యీతంట వద్దంటా ॥చికల॥
డు : ఇంటింటా యింతేలే ఆలూమగలతగువుమామూలే!
మె : తగువులాడుకుంటేనే తమాషాగ ఉంటాది
రోజు రోజుకు మోజు రేకెత్తుతుంటాది ॥చికల॥

**రుణానుబంధం** **సముద్రాల,టి.వి.రాజు** **పి.బి.శ్రీనివాస్, జానకి**

ప) : ఓ అందమైన బావా- వహ్వా ఆవు పాలకోవా- వరేవా
విందుగా పసందుగా ప్రేమనందుకోవా
ఓ హాటు హాటుగారి- వెరీ వెరీ సారీ
స్వీటు స్వీటుబూరీ- వైహై హరీ
వలపుతలపు కలపి వండినానోయ్- అమ్మోయ్
రాగాల రవ్వట్టు- భోగాల బొబ్బట్టు
నా ప్రేమ పెసరట్టు భుజింపరావా, ఓ మైగాడ్
ఓ నిన్నే కోరివచ్చా - కన్నెమనసు ఇచ్చా
తళుకు బెళుకు కులుకులన్నితెచ్చా, మెచ్చా
మెచ్చావ బావయ్యా- నచ్చావు లేవయ్యా
చచ్చినా పోనయ్యా అంతేనయా- అయ్యబాబోయ్
అందమైనబావా- ఉహుంహుం ఆవుపాలకోవా
నోనో- గో- గో- బైబైబై...... .... .......

**రుణానుబంధం** **కొసరాజు, టి.వి.రాజు** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)డు: ఏహేం ఏహేం ఒహోం- ఒహోం- నీళ్ళు తోడాలే
యీ మడవలన్ని మార్చి మర్చి మళ్ళుగట్టాలే - అమ్మీ
మె : అహో అహోం- యీడేయీడే తోడువున్నానోయ్
యీ బోదెలన్ని బారుజేసి మలుపుతున్నానోయ్- అన్నా

డు : పొద్దు పొడుపుటెండ అదరగాసే చద్ది బువ్వమూట ఎదురు జూసే
మె : యిసిరి యిసిరి ఓరుగాలి యేసె యిగిరి యిగిరి నేల మెర్రెలేసే
తడుపు బాగపడాలోయ్- తలపులన్ని పండాలోయ్
ఓరన్నా- ఓలమ్మీ- ఔనా!
డు : ఎహేఁ ఎహేఁ ఓహో! ఓహోఁ నీళ్ళు తోడాలే
యీ మడవలన్ని మార్చీ మార్చీ మళ్ళు గట్టాలే అమ్మీ
మె : అహఁ అహఁ యీడే యీడే తోడువున్నానోయ్
యీ బోదెలన్ని బారుజేసి మలుపుతున్నానోయ్ అన్నా
డు : కోడికూతతోనె మేలుకుందాం- కాయాకసరూ పైరు జేసుకుందా
మె : ఒళ్ళువొంచి పాటు జేసుకుందాం ఒకరికింద లొంగకుండ ఉందాం
దిగులుమాని తిరుగుదాం- మగసిరిగా బతుకుదాం ఓరన్నా- ఓలమ్మీ

**ఇద్దరు అమ్మాయిలు** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **పి.సుశీల**

ప)మె: ఓ మిష్టర్ బ్రహ్మచారి ఒకటో రకం బ్రహ్మచారి నా ఓర ఓర చూపులో
వయ్యారాల కైపులో పడగానే అవుతావు సంసారి ॥ఓమిష్టర్॥
చ1) : కోటిలో ఒకడే మునికాగలడు కోటకు ఒకడే రాజవగలడు ఒక్కొక్క
వ్యక్తి ఒంటిగ వుంటే- ప్రపంచమే హఠాత్తుగా సమాప్తి కాదా... ॥ఓమిష్టర్॥
చ2) : ఈ జగమంతా జంటల మయము ఇంపూ సొంపూ కలసిన జయము
ముద్దూ మురిపెం ముచ్చట తీరాఇద్దరి హాయికి హద్దులేదులే?.... ॥ఓమిష్టర్

**ఇద్దరు అమ్మాయిలు** **కొసరాజు, కె.వి.మహదేవన్ పిఠాపురం, పి.సుశీల**

ప)డు: ఎప్పుడు- ఎప్పుడు- ఎప్పుడు పెళ్ళి ఎప్పుడు మన పెళ్ళి ఎప్పుడు
రోజులు జరుగుతు వున్నాయి మోజులు తీరక వున్నాయ్ ॥ఎప్పుడు॥
మె : పెళ్ళి పెళ్ళి పెళ్ళి అవుతుందిలే పెళ్ళి అవుతుందిలే నీవు
చంద్రమండలాని కెళ్ళి వచ్చినప్పుడు అక్కడున్న మన్ను కాస్త తెచ్చినప్పుడు
అప్పుడు అప్పుడు అప్పుడు పెళ్ళి అవుతుందిలే పెళ్ళి అవుతుందిలే
డు : అట్టయితే అమెరికాకు పోతాను రాకెట్టు పట్టుకొని ఎగురుతాను
మె : కొయ్ కొయ్ కొయ్ కొయ్
డు : గాలిలోన తేలిపోయి నీ ఒళ్ళో వాలిపోయి
చందమామలోన వున్న జింకను తెచ్చేస్తాను
మె : అప్పుడు అప్పుడు అప్పుడు పెళ్ళి అవుతుందిలేపెళ్ళి అవుతుందిలే
డు : మబ్బులోన నీళ్ళుకూడ తెస్తాను- నీ మనసులోనకోర్కెలన్నీ తీరుస్తాను

మె : సోపు వేయ వచ్చావా, సోగ్గాడా ఆహా ఆపవోయి
డాబుసరి బుల్లోడ– అయ్ పెళ్ళంటే గోంగూరా బెండకాయ సాంబారా
అది నూరేళ్ళ పంట, నువ్వు ఆత్రపడితే తంట
డు : మరైతే... ఎప్పుడు? ఎప్పుడు? ఎప్పుడు?

**మంచికుటుంబం ఆరుద్ర,ఎస్.పి.కోదండపాణి జేసుదాసు, సుశీల, జానకి,షావుకారు జానకి, రాళ్ళబండి**

ప)డు: ఓ నవభారత యువతీ యువకుల్లారా వారి పవిత్ర జననీ జనకుల్లారా
వినండి వినండి ప్రేమ పురాణం వివరించి చూడండి పురాణసారం
అందరూ: ప్రేమించుట పిల్లలవంతు దీవించుట పెద్దలవంతు
పెద్దలు ఔనంటే ఇది ప్రణయం వద్దని విడదీస్తే అది ప్రళయం
డు : వాడని పూవేనీవు 2 నినువీడని తుమ్మెద నేను
మె : విరిసిన జాబిలి నీవు 2 నినువిడలేని వెన్నెలనేను
డు : ఓ పయనమయ్యే పెళ్ళి కుమారికా... వినుమా, నా కన్నీటి నివేదిక
మనసు నాదైతే నీ మనువు వేరొకరితోనా
మమత నాదైతే నీ మనుగడ వేరొకరితోనా
మె : కన్నుగన్న వారిని ఎదురాడలేను మనసైన నినుబాసి మనజాలలేను
డు : లైలా ! లైలా! లైలా! లైలా
డు : ఆనాడు పెద్దలే అంగీకరిస్తే ఈ గాథ వేరుగా మారేది కాదా
కాబట్టి.............. ॥ప్రేమించుట॥
డు : ఇంకో ఉదాహరణ (రచన: షేక్స్పియర్)
మె : ఓ రోమియో... యిఫ్ దట్‌దై బెంట్ ఆఫ్ లౌ బి హానరబుల్
దై పర్ పస్ మారేజ్– సెండ్ మి వర్డ్ టుమారో
ఎ థౌజండ్ టైమ్స్ –గుడ్ నైట్ రోమియో
డు : మైడియర్
మె : ఎట్ వాటోక్లాక్ టుమారో షల్ ఐ సెండ్ టుదీ?
డు : బైది అవర్ ఆఫ్‌నైన్
మె : ఐవిల్ నాట్ ఫెయిల్ ...గుడ్‌నైట్, గుడ్‌నైట్ పార్టింగ్ యీజ్ స్వీట్ సారో
దట్ ఐ షల్ సే గుడ్‌నైట్ టిల్ యిట్ బి మారో
డు : సాప్ దై ఆన్ హాలోడ్ టాయిల్ వైల్ మాంటేగ్
కెన్ వెంజన్స్ బి పర్స్యూడ్ పర్ధర్ దాన్ డెత్?

కండెమ్డ్ విలన్ ఐ డూ అప్రెహెండ్ దీ
ఒబే ఆన్డ్ గో విత్‌మి ఫార్‌దౌ మస్ట్ డై
డు : హియర్ యీజ్‌టు మెలౌ దస్ విత్ ఎకిస్ ఐడై
మె : ఉదాహరిస్తే ఎన్నో గాథలు హృదయ విదారక విషాద చరితలు
స్వయం పరంలో ఎంచుకున్నదీ రాణీసంయుక్త
చాటెను జనకుడు కూడదన్ననూ చెలుడే తనభర్త
దేవునివంటి ప్రియుడే దొరికిన జీవితమే ధన్యం
తెగించి చివరకు దీవనలందిన రుక్మిణి కథ పుణ్యం
అందరు: దేశం ఏదైనా కాలం ఏదైనా.... 2సార్లు
సందేశం మాత్రం ఒకటే,సందేశం మాత్రం ఒకటే డు:కాబట్టి
అందరు: ప్రేమించటం పిల్లల వంతు దీవించడం పెద్దలవంతు
పెద్దలు ఔనంటే అది ప్రణయం వద్దని విడదీస్తే అది ప్రళయం

**మంచి కుటుంబం కొసరాజు, ఎస్.పి.కోదండపాణి పిఠాపురం**

ప)డు: నెరా నెరా నెరబండి జరా జరా నిలుపుబండి
లేడీ సైకిల్ బండి బోల్తా కొట్టిందండి ॥నెరా॥
చ1) : జబ్బలదాకా జాకెట్టు జానెడు బెత్తెడు లంగాకట్టు
తాటిపీచు తలకట్టు రయ్యినబోయే రాకెట్టు
అబ్బదాని సోకుజూడ ఎవరికైనా మోజుపుట్టు ॥నెరా॥
చ2) : కొరా కొరా చూచుకుంటూ బరాబరా తొక్కుకుంటూ
డింగ్ డాంగ్ బెల్ కొడుతూ టిప్పు టాపుగ పోతుంటే
అబ్బదాని టాపుచూడ ఎవరికైన మోజుపుట్టు ॥నెరా॥
చ4) : సీతాకోక చిలుకలాగా,బొండుమల్లి చెండులాగ
మనసును గుంజేస్తుంటే మత్తున ముంచేస్తుంటే
అబ్బదాని మత్తుచూడ ఎవరికైన మోజుపుట్టు ॥నెరా॥

**మంచి కుటుంబం ఆరుద్ర ఘంటసాల, పి.సుశీల**

ప) : ఎవరూ లేనిచోట, ఇదుగో చిన్నమాట ఇంకా ఇంకా ఇంకా
చేరువకావాలీఇద్దరు ఒకటై పోవాలీ 2సార్లు
చిలిపి వూహలే రేపకు సిగ్గు దొంతరలు దోచకు 2సార్లు
జిలిబిలి ఆశలు పెంచకు పెంచకు పెంచకు పెంచి నన్ను వేధించకూ...

డు : ఒంపులతో వూరించకు ఉసిగొలిపి వారించకు
కలిగిన కోరిక దాచకు దాచకు దాచకు.....దాచి నన్ను దండించకు.... ॥ఎవరూ॥
కాదని కౌగిలి వీడకు, కలలో కూడ కదలకు కలిగే హాయిని
ఆపకు, ఆపకు, ఆపకు ఆపి నన్ను ఆడించకూ
ఒడిలో చనువుగ వాలకు, దుడుకుతనాలు చూపకు
ఉక్కిరి బిక్కిరి చేయకు, చేయకు, చేయకు చేసి మేను మరిపించకు ॥ఎవరూ॥

**కోడలుదిద్దిన కాపురం** **కొసరాజు, టి.వి.రాజు** **మాధవపెద్ది, పిఠాపురం**

ప)డు: ఓం సచ్చిదానంద ఈ సర్వం గోవింద
సత్తులోవున్నది యావత్తు చిత్తులోవున్నది గమ్మత్తూ సత్తూ
చిత్తని బోధలుచేస్తూ చెయ్యాలె లోక మరమ్మత్తూ (ఓం)
చ1) : తీర్థంలోనే వున్నది కిటుకూ తీర్థంలేనిదె వ్యర్థం
బ్రతుకూ ఈ పరమార్థం తెలిసినవారికి బొందితోనే కైలాసం దొరుకు(ఓం)
ఆత్మలోవున్నది జీవాత్మ జీవాత్మలోవున్నది పరమాత్మ
అంతు తెలియని అయోమయం–ఇష్ అదే అదే బ్రహ్మానందం (ఓం)

**కోడలుదిద్దిన కాపురం** **కొసరాజు, టి.వి.రాజు** **బాలసుబ్రహ్మణ్యం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: అమ్మమ్మమ్మ! అవ్వవ్వవ్వ ఏం మొగుడివీ నువ్వేం మొగుడివీ
నీటూగోటూలేని నాటు సరుకువీ శుద్ధ నాటుసరుకువీ!
క్రూకటింగు క్రాపులేదు గొట్టాము ఫ్యాంటులేదు
ఈవెనింగు షైరులేదు సినిమాల మోజులేదు
ఛారస్తంమొగుడివి చెప్పుకోను ఏముంది
మంగళిగిరి గోపురంలా నెత్తిమీద పిలకుంది ॥అమ్మమ్మ॥
డు : అమ్మమ్మమ్మ గొట్టాంఫ్యాంటు కూచుంటే పుర్రూ
ఎండలోన క్రూకటింగు మాడంతా చుర్రూ
మాయల ఫకీరు ప్రాణమూ చిలుకలోనె వున్నది
మానాన్న ప్రాణము నాపిలకలోనే వున్నది
ఎందుకు నీ వెటకారం పెడదాం పద సంసారం
ఆరునూరు చెప్పినగాని మారదు మా వ్యవహారం!!
మె : డ్రాయంగు హాలులేదు డ్రెస్సింగు రూములేదు
డైనింగు టేబుల్లేదు స్ప్రింగు కాటులేనేలేదు
నీ లాంటి ఒల్డు మోడల్ కాపురమ్ముఘోరం! ఘోరం
వట్టి మొద్దు అవతారం కట్టుకున్న ఆలికి భారం ॥అమ్మమ్మ॥

**శ్రీకృష్ణ అవతారం** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **పి.లీల & బృందం**

ప) : విన్నారా విన్నానా వన్నెల కృష్ణుని వరాల పాటలు విన్నారా విన్నారా
పల్లవాధరల గుండెలు ఝల్లన ఆఁ పిల్లన గ్రోవిని ఊదెనే
మెల మెల్లగ ఎటనోదాగెనే ఊఁ ఎక్కడే ఎక్కడే? ఆచక్కని చెలికాడెక్కడే
ఊఁ నా చెక్కిలి మీటెను– ఇక్కడే ఓహో నా చెంగును దూసెను– యిప్పుడే
ఓహో ఓహో ఎక్కడే? ఎక్కడే?
ఇక్కడే ఆ యమునాతటి ఆటలు ఆ మాయల మురళీ పాటలు
ఏలరా? ఇంకేలరా? మానరా ఇక మానరా

మె : లీలా కృష్ణుని మనసు బేలలు మీకేమి తెలుసు
కాదది యమునా తీరం అది కైవల్యానికి ద్వారం
కాదది మురళీ గానం అది కాంతి సౌధ సోపానం

**శ్రీకృష్ణావతారం** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **ఎల్.ఆర్. ఈశ్వరి**

సాకీ : శిశుపాల చేది భూపాలా మధుపాన గాన రసలోలా
అందాలు చిందు నెలరాజా గంధాలు చిల్కు వలరాజా

ప : చిలుకల కొలికిని చూడు నీ కళలకు సరిపడు జోడు
చెంగు చెంగున పొంగి దూకె నీ ముంగిట తానే నేడు ॥చిలుకల॥

చ1) : కువకువలాడే మనసే నీది నవనవ లాడే వయసే నాది
కైపురేపు నీ చూపులు విరిసిన ఓపని తాపము రగిలేనురా॥చిలుకలు॥

చ2) : కోరమీసమును మీటినంతనే గుండెలు ఝల్లని అదరునురా
కాలుడైనా గోపాలుడైనా కలనైన నీసాటి కాలేరురా ॥చిలుకలు॥

**అభిమానం** **శ్రీశ్రీ**

ప) : తల్లినిమించి ధారుణి వేరే– దైవము లేనే లేదుగా
చల్లని తల్లి దీవెనలున్న – ఇల్లే సర్గముగా ॥చల్లని॥

చ1) : చేరగ వచ్చే లేగను చూచి– కోరిక తీరగా– దరి చేరగ....
కడు తీయని పాలు త్రాగించి మురిసే గోమాత మా జననీ ॥తల్లిని॥

చ2) : తీగల నిండి పూచిన మల్లి– పూవుల తావితో– ఎల తీగల...
అనురాగము లొలికి ఆనంద మొసగే– భూమాత మాజననీ ॥తల్లిని॥

చ3) : ఇంటను వెలసి కంటను మెరిసే– ఈ తులసీ సతి– మా ఇంటను....
కలకాలము బ్రోచి కష్టాలు మాపి– పాలించు మా జనని ॥తల్లిని॥

**మూగనోము** **ఆరుద్ర, ఆర్. గోవర్ధనం** **పి.సుశీల& బృందం**

ప)మె: తల్లివి నీవే తండ్రివి నీవే చల్లగ కరుణించే దైవము నీవే ॥తల్లివి॥

చ1) : వేడుకొన్న దయదలిచే వెంకట రమణా
తోడు నీడవై మాపై చూపుము కరుణా
వెంకట రమాణా,వెంకట రమణా నీ కన్నా మాకెవరూ లేనేలేరూ
నీ దీవెనలే మాకు చాలు వెంకట రమణావెంటక రమణా వెంకట రమణా ॥తల్లివి॥

చ2) : గాలిలోన దీపంలా వున్నామయ్యా నీ జాలివల్లనే వెలుగు నిలిచేనయ్యా
నీ పూజకొరకు పూచినా పువ్వులమయ్యా నీ పాదాలే మాకు శరణు
వెంకటరమణా వెంకట రమణా వెంకట రమణా ॥తల్లివి॥

**ఇంటికి దీపం ఇల్లాలే** **ఆత్రేయ,విశ్వనాథం రామ్మూర్తి** **ఎల్.ఆర్.ఈశ్వరి & బృందం**

ప)మె: పొంగి పొంగి వచ్చినది సంబరాల సంక్రాంతి
సంపదలు పెంపుచేయు సంక్రాంతి

అందరు: ఆహాహా సంపదలు పెంపుచేయు సంక్రాంతి

ఇద్దరు: పాటుబడి రాటుబడి పండించె రైతులంతా పండుగనాడు
ప్రమాణాలు చేయాలి ఆహా పాడుగుణ మొకటైనా విడవాలి ॥పొంగి॥

డు : వడ్డీమీద వడ్డీ ఇంత తీసుకోను వాకిలివద్ద కాపుకాచి తీసుకోను
దోచుకున్న డబ్బులన్నీ ఏరుకోను కొంపలన్నీ గుల్లచేసి పూనుకోను అహ
కొంపలన్నీ గుల్లచేసి కులకబోను ॥పాటుబడి॥
జూదగాడు-పేకాట చిగులాట పెట్టుకోను పార్టీలు లేవదీసి బ్రతుకబోను ఆఆఆ
గుఱ్ఱాలమీద డబ్బు కొల్లబెట్టబోనూ
బోనెక్కి తప్పుసాక్ష్య మివ్వబోను ॥పాటుబడి॥
తాగుబోతు-సీసాలు సీసాలు తాగినాను తాగేసి ఏదేదో వాగినాను
స్వర్గాన వున్నట్టె తలచినాను జలతారెని తెలవారె తెలిసినాను-ఆఆఆ
కన్నెత్తి కల్లువంక జూడబోను కన్నతల్లి మాట కెదురు ఆడబోను
నా ఇల్లే స్వర్గంగా చేసుకుంటా మనిషిలాగ ఇకమీద మసులుకుంటూ
పొంగి పొంగి వచ్చినది సంబరాల సంక్రాంతి సంపదలు పెంపుచేయు సంక్రాంతి

**ఇంటికిదీపం ఇల్లాలే** **ఎమ్.ఎస్.విశ్వనాథం,రామ్మూర్తి,శ్రీశ్రీ** **పిఠాపురం,రాజేశ్వరి**

ప)డు: అమ్మాయిగారికి మనస్సులోన ఆశచేత దడాదడా
నా అడుగుల చప్పుడు వినబడినప్పుడు అయిసైపోవును ఎడాపెడా

మె : అబ్బాయిగారికి మనస్సులోన ఆశచేత దడాదడా
నా అడుగుల చప్పుడు వినబడినప్పుడు చిందులాడుదురు చెడామడు
డు : మీమదరేవుంటే మన మేరేజికి మంచి ముహూర్తం పెట్టిస్తా
మీ ఫాదరు గారి పనిపట్టిస్తా- నీ మెడలో తాళి కట్టేస్తా
మె : అష్టమిజ్యోస్సుల పేరేవింటే వూరే హడలను గ్రహించుమా
ఆయనగారి అల్లుడివయితే అదియేగొప్పని తలంచుమా
డు : మందులకోసం మాకుల కోసం వందల రోగులు వస్తారు
నీ అందం తలచీ మందులు మార్చగ అందరు ఠారని చస్తారు
మె : నాకు మందులు మార్చావంటే నా ప్రాణాలే సరీసరి
నీ చేతిమాత్రా వైకుంఠయాత్రా నేటి జనాభా హరీహరి
డు : రాణిని నీవు రాజుని నేను రాజ్యం చేద్దాం లోకాన్ని
మె : అరె చాలు చాలు నీ సల్లాపాలు అదిగో వచ్చెమానాన్న
అబ్బాయిగారికి మనస్సులోన ఆశచేత దడాదడా
నా అడుగుల చప్పుడు వినబడినప్పుడు చిందులాడెదరు చెడామడా

**ఆలీబాబా 40 దొంగలు** **దాశరథి,ఘంటసాల** **జయలలిత**

ప) : చల్లచల్లని వెన్నెలాయె మల్లెపూల పానుపాయె
ఒంటిగ నేనుండజాలరా నావన్నెకాడా వయసెవ్వరి పాలుసేతురా....
చ1) : చల్లగాలి సోకితే వొళ్ళుఝల్లుమంటాది నీళ్ళు ఝల్లుకుంటేనే నిప్పులాగుంటాది
నీవురాక నిదురరాదురా నా సిన్నవాడా నీవులేక బతుకులేదురా॥చల్ల॥
చ2) : నీడలా నీ వెంట తోడుగావుండాల నీ కౌగిట వుయ్యాల నేనూగుతుండాలా!
నా కలలూ నిజముసేయురా నా కోడెకాడ నా అందం విందు సేతురా ॥చల్ల॥

**ఆలీబాబా 40 దొంగలు** **కొసరాజు, ఘంటసాల** **ఘంటసాల**

ప) : లేలోదిల్ బహార్ ! అత్తర్ దునియా మస్తానా.... అత్తర్
లేలోబాయ్- దేఖోబాయ్ లేలోదిల్ బహార్ అత్తర్
దునియా మస్తానా అత్తర్ ఒక్కసారి రాసిచూస్తే గుం గుం గుం ఘుమార్
చ1) : గులాబీలు కుమ్మరించి మల్లెపూలు మెలాయించి
వట్టివేళ్ళు కొట్టిపోసి- సువాసనల్ జమాయించి
తాజాగా తెచ్చామండి అడిగితేనే యిస్తామండి ॥లేలో॥
చ2) : బడా బడా పాదుషాలకు ఖుషీదెచ్చు అత్తరిదీ
గొప్ప గొప్ప సర్దారులకు మొహబత్తును యిచ్చునిది-
ముసలివాళ్ళకైనా వాహ్వా దసరాపండుగ చేస్తుందీ ॥లేలో॥

చ3) : మొగవాడంటేనే అబ్బో ఎగిరిపడే బుల్లెమ్మాయియా ! దీనిమజా
తగలంగానే చూస్కోరా మేరాభాయియా మొగుడో... మొగుడో మొగుడో
అంటూ ఎగబడి వస్తుంది ! హోయ్ ! హోయ్ ! ॥లేలో॥

**చిక్కడు దొరకడు** **వీటూరి, టి.వి.రాజు** **పి.బి.శ్రీనివాస్**

ప) : విరిసిన ఇంద్ర చాపమొ భువిన్ ప్రభవించిన చంద్రబింబమో
మరు పువు బంతియో రతియో మల్లెల దొంతియొ మోహకాంతియో
సరసకవీంద్ర కల్పిత రసాకృతియొ నవ రాగ గీతియో
వర సరసీరు హాసన బిరాన వరించి తరింప జేయవే

**చిక్కడు దొరకడు** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు ఘంటసాల, పి.సుశీల**

ప) : పగటిపూట చంద్రబింబం అగుపించెను- ఏదీ ఏదీ
అందమైన నీ మోమే- ఆదిగాకింకేది కానరాని మన్మథుడేమొ
కనుపించెను- ఏడీ ఏడీ ఎదుటవున్న నీవేలే ఇంకా ఎవరోయి

చ1) : వన్నె వన్నె తారలెన్నో కన్నుగీటి రమ్మన్నాయి-ఏవీ ఏవీ
అవి నీ సిగలోనే ఉన్నాయి, పదును పదును బాణాలేవో
ఎదను నాటుకుంటున్నాయి- ఏవీ ఏవీ అవి నీ ఓరచూపులేనోయి ॥పగటి॥

చ2) : ఇంత చిన్న కనుపాపలలో ఎలా నీవు దాగున్నావు
ఇంత లేత వయసున నీవు ఎంత హోయలు కురిపించేవు
ఏమో- ఏమో ఇరువురి మనసులు ఒకటైతే ఇంతే ఇంతేనేమో ॥పగటి॥

**రాజకోటరహస్యం** **కొసరాజు, విజయా కృష్ణమూర్తి** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: హ హ హ హ సుందరా చూడరా నా దొరా రావా ఇటురావా
నిన్ను చేరాను,చేరిపిలిచాను చెంతవున్నాను చేయిచాచాను రారా

డు : కామినీ మోహినీ ఆడూఆడూ, పాడూ పాడూ

మె : నావల్లో హోయ్ నావల్లో చిక్కినవాడు పోనేపోలేడు
హాయ్ గమ్మత్తు కైపులోన ముంచేస్తాను చూడు చూడు ॥నావల్లో॥

మె : నవ్వులతోటి ఎవ్వరినైనా వూరిస్తాను నాటకమాడి కాళ్ళచుట్టూ తిప్పిస్తాను
వాలుచూపుతోనే తిమ్మిని బమ్మిని చేస్తాను వయ్యారంతోనే వుక్కిరి
బిక్కిరి చేస్తాను నెరజాణ తునకను నేను రాజ రాజ రారా

డు : హ్వా హ్వా బలే బలే ఆ ॥నావల్లో

మె : గడ్డబెంచిన స్వాముల్నైనా కవ్విస్తాను హాయ్ జింతర్ మంతర్ బొమ్మల్లాగా ఆడిస్తాను
అరచేతిలోన వైకుంఠం చూపిస్తాను. అందాల కౌగిట్లో, ఆనందం కురిపిస్తాను
చేయి చేయి కలుపుతాను సిగ్గుకాస్త దులిపేస్తాను రాజ రాజ రా! రా
డు : ఆ ! ఆ ! బాగు ! బాగు ! ఆ ! ॥నావల్లో॥

**లక్ష్మీకటాక్షం** **చిల్లర భావన్నానారాయణ, ఎస్.పి.కోదండపాణి పి.లీల, ఎస్.జానకి & కోరస్**
కోరస్: స్వాగతం స్వాగతం శాత్రవ జనజైత్ర స్వాగతం ॥స్వాగ॥
మె : సుకృతావతార దయసేయుమురా
రతనాల బాట పయనింపుమురా రతి రాజ సార రణరంగ ధీర
కోరస్: వర శుభ గుణ సువదన భూరి భూరమణ పూజతాబ్జ చరణా॥స్వాగ॥
మె : పూబాల వికసించె నీ నవ్వులో భూమాత పులకించె నీ దారిలో
పున్నెము పురివిచ్చె వెన్నెల సిరి హెచ్చె
ఇద్దరు: అందాలె నిను మెచ్చె ఈపు యేజనని నోముపంట వవురా ॥స్వాగ॥
మె : శ్రీదేవి నెలకొన యీ మందిరం రారాజ వరులైన రాదుర్లభం
రమ్మిటు జయశీల రంజిత జనపాల
ఇద్దరు: నీ మ్రోల రసలీల మువ్వలే పలికె దివ్వెలే కులికెరా ॥స్వాగతం॥

**లక్ష్మీకటాక్షం** **చిల్లర భావన్నారాయణ, ఎస్.పి.కోదండపాణి ఎస్.జానకి**
ప) : శుక్రవారపుపొద్దు సిరిని విడువద్దు
దివ్వె నూదగవద్దు బువ్వ నెట్టద్దు
తోబుట్టువుల మనసు కష్ట పెట్టద్దు
తొలి సంజమలిసంజ నిదుర పోవద్దు
మాతల్లి వరలక్ష్మి నిను వేడదపుడు
ఇల్లాలు కంట తడి పెట్టనీ యింట
కల్లలాడని యింట గోమాత వెంట
ముంగిళ్ళ ముగ్గుల్లో పసుపు గడపల్లో
పూలల్లో పాలల్లో ధాన్య రాసుల్లో
మా తల్లి మహాలక్షి స్థిరముగానుండు

**లక్ష్మీకటాక్షం** **విశ్వప్రసాద్, ఎస్.పి.కోదండపాణి ఎల్.ఆర్.ఈశ్వరి**
ప)మె: అందాల బొమ్మను నేను చెలికాడ మందార వల్లిని నేను విలుకాడ
ముద్దు ముద్దుగా హాయి హాయిగా చేరరారా...
చేరిపోరా మోహన రాజా మన్మద రాజా రాజా ॥అందాల॥

చ1) : నీలో కదిలే కోరికలేవో నీలో మెదిలే లాలసలేవో
మారాము చేసెను లేరా గారాలు ముగించి రారా
తనువంతా తీయని తాపమురా తనువంతా తీయని తాపమురా ॥అందాల॥
చ2) : నాలో మెరిసే అందము నీదే, నాలో కురిసే చందము నీదే
జాగేలా వేగిర లేరా– కౌగిట్లో బిగించ రారా
నిను కోరి చేరిన భామనురా ॥అందాల॥

**మంచీ - చెడు ఆచార్య ఆత్రేయ, విశ్వనాథం రామ్మూర్తి ఎస్.జానకి**

ప) : ఘల్ ఘల్ ఘల్లని మోగాలీ గలగలలాడుచు సాగాలీ
చకచక కోడెలు వురకాలీ సందెకు ముందే చేరాలి ॥ఘల్॥
చ1) : దారిన నన్ను ఆపాడు దాచిన దిమ్మని అడిగాడు
కన్నియ దాచిన సొమ్మనుచు కన్నుల నున్నది యిచ్చాను ॥ఘల్॥
చ2) : అతడే దొంగని తలిచాను అతనిని నేనే దోచాను
అనుభవం లేని కన్నియను అంతా దోచుట మరిచాను ॥ఘల్॥
చ3) : అతనిని నేడే బంధిస్తా ఆజన్మాంతం చెరవేస్తా
వివరాలడుగను వీల్లేదు విడుదల చేసే పనిలేదు ॥ఘల్॥

**గులేబకావళికథ సి.నారాయణరెడ్డి, జోసెఫ్,కృష్ణమూర్తి ఎస్.జానకి,వసంత**

ప) : ఓ.... ...... ..... ........ ఉన్నది చెబుతా వింటారా
నేనన్నది ఔనని అంటారా తండ్రులకోసం త్యాగం చేసిన
తనయు లెందరో ఉన్నారని నే ॥ఉన్నది॥
తండ్రిబాస కాపాడి– తనరాచగద్దె విడనాడి నారచీరలను దాల్చి కానలకు
తరలిపోయెనా దశరథరాముడు ॥ఉన్నది॥
తండ్రి వలపు చెల్లించి పినతల్లికోర్కెపాటించి బ్రతుకు సొంతముగ
బ్రహ్మచర్యమును వ్రతముగ బూనెను భీష్మాచార్యుడు
తండ్రి ఆశ గమనించి– అతని తలంపు మన్నించి
మిసిమి యౌవనము ధారపోసి– తా ముసలి తనమ్మును గైకొనె పూరుడు ॥ఉన్నది॥

**గులేబకావళికథ సి.నారాయణరెడ్డి, జోసెఫ్, కృష్ణమూర్తి పి.లీల**

ప) : అంబా జగదాంబా నా ఆర్తినే ఆలించవా ఏడి నాకన్నయ్య ఏడీ జాడనే
చూపించవా నీవే చూపిన కంటి వెలుగును నీవే మాయము సేతువా
ఏమిటీ అన్యాయమమ్మా ఎందుకింత పరీక్షలమ్మా ॥అంబా॥
ఎన్నోనోములు నోచి కొడుకును కన్న ఫలమేమున్నదీ
అమ్మాయని పిలుచు నాపాపాయి ఒడిలేనిది ॥అంబా॥

**గులేబకావళికథ సి.నారాయణరెడ్డి, జోసెఫ్, కృష్ణమూర్తి ఎస్.జానకి & కోరస్**

ప) : కాలిగజ్జె కదలకముందె ఖంగారై పోతారెందుకు
పాచికలను విసరకముందే పరవశమై పోతా రెందుకు
మా గజ్జెలు ఘల్లంటేనే మీ గుండెలు ఝల్లంటాయి మా అందం
మా చందం మీ అందరి కాళ్ళకు బంధం
మీ ఆటలింక సాగవుమాముందు దొరబాబులంతా బందీలికముందు
కుచ్చుల తలపాగా చూసి పచ్చలపిడి బాకునుచూసి
పతి తిరిగిన మీసం చూసి జడుసుకునే దానను కానోయి
మా చూపే గిలిగింత మా రూపే పులకింత
మా చూపే మా రూపే మీ గుండెల చక్కలగింత
మీ ఆటలింక సాగవు మాముందు దొరబాబులంతా బందీలికముందు
నిరుపేదల నోళ్ళనుగొట్టి నిలవుంచిన బంగరు మొహరీల్
పడతి పొందుకై ఘల్లనిపిస్తే భ్రమసిపడే దానను కానోయి
పందానికి మేం పిలిచాము పంతానికి మేం నిలిచాము
పందెంలో పంతంలో మిమ్మందరినీ మేం గెలిచాం
మీ ఆటలింక సాగవు మా ముందూ దొరబాబులంతా బందీలికముందు
వెకిలి నవ్వులను ఒలకిస్తూ వెర్రి మొర్రి చేష్టలు చేస్తూ గుడ్లప్పగించి గుటకలు
వేస్తే మీ గోడు వినేదానను కానోయీ
పందానికి మేం పిలిచాము పంతానికి మేం నిలిచాము
పందెంలో పంతంలో మిమ్మందరినీ మేం గెలిచాం
మీ ఆటలింక సాగవుమాముందు దొరబాబులంతా బందీలిక ముందు

**గులేబకావళి కథ సి.నారాయణరెడ్డి, జోసెఫ్, కృష్ణమూర్తి పిఠాపురం**

ప)డు: విన్నావా తత్వం గురుడా కనుగొన్నావా సత్యం నరుడో నరుడా
విన్నావా తత్వం గురుడా నువ్వు విన్నావా తత్వం గురుడా
జుట్టు మట్టమై పోతుందంట బొట్టు మాయమై పోతుందంట
మిస మిసలాడే కోరమీసాలకు అసలుకే మోసం వస్తుందంట ॥విన్నావా॥
కన్నతల్లి విషమౌతుందంట పెళ్ళామే బెల్ల మౌతుందంట
అత్తల నెత్తికెక్కి కోడళ్ళు పెత్తనాలు వెలిగిస్తారంట ॥విన్నావా॥

**వరకట్నం కొసరాజు, టి.వి.రాజు జమునారాణి, పిఠాపురం**

ప) : మల్లెపూల పందిట్లోనా చందమామ వెన్నెట్లోనా
చల్లగాలికి లేపుకొస్తినిగదవే నా చిలకలకొలికీ

ముద్దుముద్దుగ చేరదీస్తినిగదవే
మె : ఇంటిలోన అత్తగారూ పంచలోన మామగారూ
చుట్టు వున్నది ఊరు వారురా నాసామిరంగా
ఆరుబైట తొందరెందుకురా
డు : ఇంటివాళ్ళు లేస్తేనేమి ఇరుగుపొరుగు చూస్తేనేమీ
ఆలుమగలకు అడ్డమేముందీ నా చిలకలకొలికీ
నాకు నీకు కుదిరిపోయింది ॥మల్లెపూల॥
మె : ఏమినోములు నోచినానో ఎన్న జన్మల పుణ్యఫలమో నీవే నాకు
స్వామి వైతివిగదరా నాసామిరంగా నిండుమనసే కాన్కనిస్తినిగదరా
ఇద్దరు: మల్లెపూల పందిట్లోనా చందమామా వెన్నెట్లోనా
మనసులొకటై మిగిలిపోయాము ఎడబాటుకానీ మమతలోనా కరిగిపోయాము

**వరకట్నం కొసరాజు, టి.వి.రాజు జమునారాణి, పిఠాపురం**

ప)మె: గిలకలమంచం వుండీ చిలకల పందిరియుండీ
యిల్లూవాకిలి యుండగా నాసామి యీ గూడు చాటేందయా
డు : అక్కడ జరిగేదేంది ఇక్కడ తరుగేముంది
ఎక్కడ మనజంట ఉంటే– నా లచ్చిమి అక్కడనే స్వర్గముండేను
మె : బులిబులిమాటలతో బలవంతం చేస్తారు
ఊరించి ఉబ్బించి మొగమాట పెడతారు
అత్తచాటుదాన్ని నేనయా– నాసామి ఆమెచూస్తే మండిపడునయో
డు : భర్తే నిత్యమని అత్త స్థిరముగాదని జ్ఞానులు చెప్పుమాటలే
నా లచ్చిమి పతివ్రతలకు పోవుబాటలే ॥గిలకల॥
"అమ్మబాబోయ్ అమ్మ"
మె : ఆడవాళ్ళ ముందేమో సొరకాయలు నరుకుతారు
అమ్మపేరు చెప్పగానే ఆరామడ ఉరుకుతారు
మగవారి కల్ల మాటలు– నాసామి నమ్ముకుంటె నీళ్ళమూటలు
డు : అమ్మమీది భక్తిచేత అలా అలా వున్నానే
పెళ్ళామంటేభలే ప్రేమేలే– నాలచ్చిమి
పిడకల గుడిసైతేనేమిలే– నాలచ్చిమి పిడకల గుడిసైతేనేమిలే ॥గిలకల॥

**మూగమనసులు ఆచార్య ఆత్రేయ, కె.వి.మహదేవన్ జమునారాణి**

ప)మె: కుహుఁ– ముక్కుమీద కోపం నీ ముకానికెఅందం నా
బుంగమీతి సందం నీ ముందరి కాళ్ళ బందం ॥ముక్కు॥

చ1) : అడపదడప ఇద్దరూ అలిగితేనే అందం
అలకతీరి కలిసేదే అందమైన బంధం ॥ముక్కు॥
చ2) : సిన్నదాని బుగ్గలకు సిగ్గొస్తే అందం
ఆ బుగ్గమీద సిటికేసి దగ్గరొస్తే బందం ॥ముక్కు॥
చ3) : ఈడొచ్చిన పిల్లకు జోడుంటే అందం
ఈడుజోడు కుదిరినాక మూడుముళ్ళే బందం ॥ముక్కు॥
చ4) : తల్లీ గోదారికీ ఎల్లువొస్తే అందం
ఎల్లువంటి బుల్లోడికి పిల్ల గౌరి బందం ॥ముక్కు॥

**చిట్టిచెల్లెలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: వన్ టూ త్రి -ఇటు రావయ్యా అయ్యయ్యో- ఏమయ్యో ॥వన్॥
చ1) : ఓ హో దొరగారూ! దర్జాగా వచ్చారూ సై సై సై ! హై హై హై
ముందుందీ హుషార్ ఒయ్ ఒయ్ ఒయ్ ॥వన్॥

చ2) : చిన్నదాన్ని చేసీ! నా చిలిపి వయసు దోచీ
జపాను బొమ్మలాగ కూర్చున్నావురా నెరజాణనురా ! నీ రాణినిరా
మురిపాలు కురిపించి ముద్దీయరా ॥వన్॥

చ3) : నీవంటే నాకు మోజు! కుదిరింది మంచిరోజు
నీతస్సాదియ్యా చూస్కో గుమ్మవు తావురా! సరదాదీరా ! సరసకురారా
వారెవా కౌగిట్లో చిక్కావురా ॥వన్॥

**గాలిమేడలు** **శ్రీ రామచంద్, టి.జి. లింగప్ప** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)మె: నవరాగాలు పాడింది ఏలా, మది నాట్యాలు ఆడింది చాలా
డు : హృదయాలు రెండు దరిచేరాయిగాని- పలికాయి ఆలాపనా
మె : ప్రియ నీవేను నాతోడునీడ, నేజీవింతు నీ అడుగుజాడ
డు : మురిపాలుమీఱ మన సరదాలు తీర జతగాను ఉందాము ఈరీతిగ ॥నవ॥
మె : ఈవిరజాజి వికసించెనోయి- నా తొలిపూజ ఫలియించెనోయి
నీ దాననోయి నను విడనాడకోయి- నీ చెంత బ్రతుకెంతో హాయిహాయి ॥నవ॥
డు : ఇక ఆకాశమే విరిగిపడనీ- ఒక క్షణమైన విడిపోము రాణీ
కలనైనగానీ ఈ ఇలలోనగానీ- యెడబాటే దరిరాదు నా మోహినీ
మె : నవరాగాలు పాడింది ఏలా- మది నాట్యాలు ఆడింది చాలా
డు : హృదయాలు రెండు దరిచేరాయిగాన- పలికింది ఆలాపనా

**గాలిమేడలు** **కొసరాజు, టి.జి. లింగప్ప** **పిఠాపురం, రాణి**

ప)డు: టీ షాపులోని పిల్లా షోకైన కొంటెపిల్లా
యీ వెర్రి చూపులేలా వినరాదటే నాగోలా
మె : ఇదియేమి పాడుగోలా నా వెంట బడుదు వేలా
చాలించు ప్రేమలీల- సంతోషమాయె చాలా ॥టీషాపు॥
డు : వేశావు మారువేషం చేశావు బలే మోసం
చిక్కావులేవె కనకం ఇకనాకు నీవె లోకం
మె : అబ్బబ్బో ఆంధ్రపులివి వలపించు పెద్దగిలివి
నినుపొగడ ఎవరికలవి తెలిసిందిలే నీ తెలివి ॥టీషాపు॥
డు : సరసాలు కట్టిపెట్టు నన్నొదిలిపెడితే ఒట్టు
మె : మనకెందుకు ఇక బెట్టు నా మనసు నీదే ఒట్టు ॥టీషాపు॥

**భట్టి విక్రమార్క** **అనిశెట్టి, పెండ్యాల** **జిక్కి**

ప) : కన్నెపిల్ల సొగసుచూడు- మహారాజ వన్నెలాడి నగవు నాది- మహారాజ
వన్నెలొలుకు మొగము చూడు వెన్నలాంటి మనసు నాది
సిగలో పూవులే సిగ్గు రాలెరా అందెల రవళిలో వీణెలు మ్రోగెరా
నా చిరునవ్వులా తేనెల జల్లులో గుండెలు ఘల్లనగా కోరికలూరెరా
ఈ సింగారమూ ఇంత వయ్యారమూ ఎందున లేదురా పందెము వేతురా
ముద్దలగుమ్మను మోహించేనురా మురిపెం తీర్చెరా ముచ్చట గూర్చరా
చల్లని చూపులా లాలించేనురా సల్లాపాలలో తేలించేనురా
ఆటపాటలే ఆనందించరా ఆశలు తీర్చుమురా ఆదరించుమురా

**భట్టివిక్రమార్క** **అనిశెట్టి, పెండ్యాల** **జిక్కి**

ప)మె: కొమ్ములుతిరిగిన మగవారూ కొంగు తగిలితే పోలేరు-
మా కొంగు తగిలితే పోలేరు
కత్తులు దూసే మగవాడు ఎత్తులు వేసే మొనగాడు
గాజుల గలగల గజ్జెల ఘణఘణ
విన్నాడంటే తిన్నాడే కన్నెకు దాస్యం చేశాడే
కొమ్ములు తిరిగిన మగవారూ మా కొంగుతగిలితే పోలేరూ
కన్నులు సైగలు చేశాయంటే పెదవుల నవ్వులు విరిశాయంటే
ముదుసలియైనా ముచ్చటపడులె పడుచుదనమ్మే కోరునులే
ప్రణయంలో పడిపోవునులే..........

కొమ్ములు తిరిగిన మగవారూ మా కొంగుతగిలితే పోలేరూ
పడతుల తీయని కౌగిలిలో ప్రభువైనా పసిబాలుడెలే
మంచిని చెడుగా చెడును మంచిగా మార్చేశక్తి ఆడుయుక్తి ఆడదంటే
యీ జగతి కొమ్ములు తిరిగిన మగవారూ.......

**భట్టివిక్రమార్క అనిశెట్టి, పెండ్యాల మాధవపెద్ది, సత్యం**

ప) : సత్యామయా గురుడ నిత్యామయా నిత్యామయా గురుడ సత్యామయా
సత్యామయా గురుడ నిత్యామయా నిత్యామయా గురుడ సత్యామయా
గురుడు చెప్పినమాట నరుని కిచ్చినమూట
మూట నున్నది మాట మర్మమయా –ఆ
మూట నున్నది మేటి మర్మమయా– గురుడ
సత్యామయా గురుడ నిత్యామయా........
సహవాస దోషంబుకన్న చెడ్డది వేరె
లేదు లేదని చాటుమన్నారయా
కలనైన స్త్రీలతో చెలిమికోరినవాని
ముక్కు చెవులూ కోయమన్నారయా– గురుడు
సత్యామయా గురుడ నిత్యామయా...........
కలికాలధర్మాన కళ్ళుమూసుకుపోయి
ఆడుదానిని నమ్మమోసమయా
ప్రేమంటు గీమంటు పెద్దకబురులు చెప్పి
నమ్మించి నట్టేట ముంచేనయా– గురుడ
సత్యామయా గురుడ నిత్యామయా ॥సత్యామయా॥

**భట్టివిక్రమార్క పెండ్యాల, అనిశెట్టి మాధవపెద్ద, జిక్కి**

ప)మె: జాయిరే– జంభాయిరే ఒక్కసారైన రావేమి సుందరీ
డు : నీ మాయమాటల నాటకం వట్టి బూటకం–
నా చెంతకు రాబోకు మావయ్యా
మె : ముచ్చటైన రామచిలుకా నీ కెందుకొచ్చెనీ అలుకా
ముద్దులగుమ్మా దానిమ్మరెమ్మా మోజును తీర్చే తాజాబొమ్మా॥జాయి॥
డు : మాయలు చాలించు మావయ్యా నీ వేషాలు సాగవు పోవయ్యా
ముచ్చట తీరినవెనుక నీవు మోసంచేసి పోదువయ్యా
జాయిరే జంభాయిరే అంత తేలికగా రాను మావయ్యా

మె : చేశా నీకు సింగారం ఇచ్చా నీకు బంగారం
నెత్తినెట్టుకొని పూజించినా రాతిరి పగలూ సేవించినా ప్రేమిస్తేనే పాపమాయె
పెళ్ళేనాకు శాపమాయె ॥జాయిరే॥
డు : మతిలేనట్టి ప్రతిమగాడు మహాఘనుడ నంటాడు
బ్రతిమాలితె బెదిరిస్తాడు భయపడితే లొంగుతాడు
చాలించవోయ్ అధికారం సాగదింక వ్యవహారం ॥జాయిరే॥

**శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం ఆత్రేయ, పెండ్యాల ఎస్.వరలక్ష్మి**

ప)మె: వరాల బేరమయా వనరౌ బేరమయా
పరాకు సేయకు పదేపదే దొరకదయా ॥వరాల॥
చ1) : కొన్నవారికన్ని సిరులు కూర్చు గంగిగోవయా
పచ్చనీ లచ్చిమికి పసుపు కుంకుమ పెట్టి దినము
పొద్దున్నే మొక్కుకుంటే పోతుంది పాపము ॥వరాల॥
చ2) : పాత్రచూచి పాలను మనసుతూచి మంచిని
ఇచ్చేది యీ ఆవు ఇదే కామధేనువు ॥వరాల॥
చ3) : మనిషికున్న తెలివున్నది మనిషిలోని చెడులేనిది
కొందామని అందరూ కొమ్ముపడితె కుమ్ముతుంది
కోరుకున్నవారి వెంట గోవులాగె వస్తుంది ॥వరాల॥

**శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం ఆత్రేయ, పెండ్యాల పిఠాపురం, బాల స్వర్ణలత**

ప)డు: సిలకో సిక్కావె యినాడు సింగార మొలుకుతూ సేరవే వాజోడు॥సిల॥
మె : పిల్లగో ఏ మొచ్చె యీనాడు సెల్లదుర నాకాడ నీ యెర్రిగోడు ॥పిల్ల॥
డు : ఎర్రగా బుర్రగా ఎదుటా నీవుంటేను ఎర్రెత్తిపోతాదె ఏమేమో ఔతానె ॥సిల॥
మె : ఏవయ్యో మావయ్యా ఎగిరెగిరి పడతావు
సగమీడు దాటింది వగలు పోతావేల
డు : మిగిలింది సగమేనె వగలైన పడనీవె కస్సుబుస్సుమంటె
ఉసూరనిపోతానె నీ యిసురు మానవే నా భామా ॥సిలకి॥
మె : పిల్లగో ఏమొచ్చె యీనాడు
డు : మెడ యిసిరి జడ యిసిరి మిడిసిపోతూంటేను
సత్తెభామలాగ సత్తెంగవుండావె
మె : ఓయబ్బో ఓయబ్బి వుబ్బేస్తూవుంటావె అల్లరీ
కిట్టయ్యవవుతావ నువ్వూ భామ నేనౌతానురా మావా
డు : సిలకో సిక్కావె యీనాడు ॥పిల్లగో॥

**చరణదాసి** **సదాసివబ్రహ్మం, ఎస్.రాజేశ్వరరావు పితాపురం, నాగేశ్వరరావు, స్వర్ణలత**

ప) : నేడేకదా హోయి యీనాడె కదా హోయి
మన ఆలుమగల నడుమ మరి లేరెవరీ రేయి
మనలో మన మాటలకే మధ్య నొక్క తడక
పైగా మామయ్యొక్కడు– పానకంలో పుడక
చాలు సమాళించుకొండి ఏమిటి మీ పాట
ఇరుగు పొరుగువారు వింటె యిదో నవ్వులాట
మగడు పెళ్ళామైతే మాత్రం మంచీ చెడ్డా లేదా
ఎగబడి నడివీధికెక్కితే ఏమిటి మర్యాద
మర్యాదా గిర్యాదా మనకెందుకు పోని
నేడె కదా నేను నువ్వు దొర దొరసాని
ఇద్దరమే కదా యిపుడు మాటా మంతీ మానీ
ముద్దు మొగము చూపవు మోమాట మెందుకే రాణీ ॥నేడె॥

**కలెక్టర్ జానకి** **సి.నారాయణరెడ్డి, వి.కుమార్ జమునారాణి, పి.సుశీల**

ప) : వలచిన మనసే ఆలయం అది ఒకేదేవునికి నిలయం
ఆ దేవిని అలరించు దారులు రెండు ఒకటి అనురాగం ఒకటి ఆరాధనం
నీ వన్నది నీవనుకున్నది నే నన్నది ఇలలో వున్నది
నీ మదిలో మెదిలే స్వప్నమది స్వప్నంకాదు సత్యమిది
మాయని జీవిత సత్యమిది ఒక హృదయంలో నివసించేది
ఒకే ప్రేమికుడు కాదా ఆ ప్రేమికుని మనసార చూసే
కన్నులు రెండు కాదా శ్రీనివాసుని ఎదపై నిలిచేది శ్రీలక్ష్మియేకాదా
అలివేలుమంగ దూరానవున్నాఆతని సతియేకాదా
బ్రతుకుదారిలో నడిచేవారికి గమ్యం ఒకటేకాదా
పదిలంగా ఆగమ్యం చేర్చే పాదాలు రెండు కాదా
కృష్ణుని సేవలో పరవశమొందిన రుక్మిణి నా ఆదర్శం
అతని ధ్యానమున అన్నీమరచిన రాధయె నా ఆదర్శం
రాధయే నా ఆదర్శం ॥వలచిన॥

**బొమ్మలు చెప్పిన కథ** **దాశరథి, మాస్టర్‌వేణు ఘంటసాల, పి.సుశీల**

ప) : గండు తుమ్మెద రమ్మంటుందీ కొండ మల్లె రానంటుంది
రెంటి సరసం సూడాలంటే రెండు కళ్ళూ సాలవులే

మె : సెట్టు సూసే పుట్టా సూసే గట్టు సూసే పిట్టా సూసే
గుట్టు గుట్టుగా సాగే సరసం బట్ట బయలు సేయకులే ॥గండు॥
డు : సెట్టూలేదు పుట్టూలేదు గట్టూ లేదు పిట్టా లేదు
నువ్వూ నేనే యెవ్వరూ లేరు రివ్వు రివ్వున రావే పిల్లా
మె : నిదర బోయే సెరువులోనా నీలి అలలే లేపావయ్యా
ఏమి తెలియని మనసులోనా యెంత వలపో నింపావయ్యా
డు : తీయ తీయని నవ్వులతోటి గాయమేమో మాయం చేశావ్
నిలిపి సిలిపీ సూపులతోటి మనసులోనే గాయం చేశావ్ ॥గండు॥

**జమీందారు గారమ్మాయి** **కొసరాజు, జి.కె.వెంకటేష్ రమేష్, పుష్పలత**

ప) : చాకిరేవుకాడ నీ సోకు చూడగానె జిల్లంది నాకు
రాసిపెట్టి వున్నాది మనకు ఇలా రాసిపెట్టి వున్నాది మనకు
ఇలా రాసిపెట్టి వున్నాది మనకు మంగమ్మా నువ్వు
ఉతుకుతూంటే అందం అబ్బ వేశావె బంధం
ఒరె, నీ సోకు ఆపరా రాజూ- గంగరాజు
రాజూ- నిన్ను వదలకుండ ఉతుకుతా
బండనేసి రాస్తా- రాతి బండనేసి రాస్తా
నీ పైటలోనె ఉన్నాది బింకం మె: ఏం వొళ్ళు తీపుగా ఉందా?
నీ వొంపు సొంపులో వుంది పొంకంమె: ఏం వొళ్ళు జిలగా వుందా?
నీ కోపంలో వున్నాది కైపు నా చెయ్యి పడితె తెలుస్తుంది తీపు
అబ్బ మంగమ్మా.... నువ్వు నడుస్తుంటె అందం- అబ్బ వేశావే బంధం
తడిసిన నీ వొళ్ళు తాకుతూంటే- తాకుతూంటే?
వెచ్చవెచ్చగా వేడి పుడుతూంటే- ఆః ! అలాగా
ఎక్కడో వున్నట్టు నాకుందీ ఇక్కడే వున్నట్టు నాకుందీ
అబ్బ మంగమ్మా.... మనం కలిసుంటే అందం అబ్బ వేశావెబంధం
ఒరే; నీ సోకే సోకురా రాజూ- గంగరాజూ
మంగమ్మా- రాజూ- మంగమ్మా- రాజూ

**జమీందారిగారమ్మాయి** **దాశరథి, జి.కె.వెంకటేష్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

ప) : మ్రోగింది వీణా - పదే పదే హృదయాలలోన- ఆ దివ్యరాగం
అనురాగమై సాగిందిలే, అధరాలమీద- ఆడింది నీవే
కనుపాపలందు కదిలింది నీవే ఆ రూపమే- మరీ మరీ నిలిచిందిలే ॥మ్రోగింది॥

సిరిమల్లె పువ్వు- కురిసింది నవ్వు నెలరాజు అందం- వేసింది బంధం
ఆ బంధమే మరీ మరి- ఆనందమే

**మంచిరోజులు వచ్చాయి సి.నారాయణరెడ్డి, టి.చలపతిరావు ఎల్.ఆర్.ఈశ్వరి, పి.సుశీల**

ప) : ఎందుకే పిరికితనం చాలునే కలికితనం
రా-తెంచుకొని రా- తెలుసుకొని రా
బంధనా లెందుకు ఎందుకు ఎందుకు ॥ఎందుకే॥

చ1) : పెళ్ళంటే ఒక ఒప్పందం అది కోరేదే అనుబంధం
ఆ అనుబంధం లేనినాడు మనువూ, మనసూ కలవని నాడు
మంగళ సూత్రమే ఉరితాడు- ఉరితాడు- ఉరితాడు రా-తెంచుకొని
రా-తెలుసుకొని రా పంజరాలెందుకు-ఎందుకు ఎందుకు॥ఎందుకే॥

చ2) : మంగల్యమే సతీమణి ప్రాణమందురే పసుపు కుంకుమ పడతి
సౌభాగ్యమందురే సౌశీల్యమేమగువ సహజ గుణమందురే
సహనమే స్త్రీజాతి మూలధనమందురే ॥ఎందుకే॥

చ3) : నువు చెప్పేది పాతపురాణం నువ్వు మెచ్చేది కొత్త సమాజం
స్వార్ధపరులూ సౌఖ్యం కోసం చల్లని సూక్తులు వల్లించి- స్త్రీ
జాతికి వేసిరి సంకెళ్ళు- సంకెళ్ళు- సంకెళ్ళు
రా తెంచుకొని రా- తెలుసుకొని రా
ఉక్కు తెరలెందుకు ఎందుక- ఎందుకు, ఎందుకు ॥ఎందుకే॥

చ4) : ఈ తాళి ఏ రీతి విడనాడనే ? ఎటుల ఈ సంఘాని కెదురీదనే?
పది మంది నను చూచి పకాపకా నవ్వరా?
నా పేరు నా పరువు గంగలో కలపరా ॥ఎందుకే॥

చ5) : నీ నరాల నిండా పిరికి మందు అరె కలేజ వుంటే ఉరుకుముందు
రాజ్యాలైనా రాకెట్లయినా రమణులు నడిపే ఈ రోజుల్లో
ఇంకా యెందుకు- వాదనలు- వేదనలు- రోదనలు
రా- తెంచుకొని రా- తెలుసుకొని రా
బంధనాలెందుకు ఎందుకు ఎందుకు.... ॥ఎందుకే॥

**ఉమా చండీ గౌరీ శంకరుల కథ పింగళి నాగేంద్రరావు,పెండ్యాల ఎల్.ఆర్.ఈశ్వరి బృందం**

ప) : నన్నూ వరించు వీరుడు నన్నూ జయించు ధీరుడు
నన్నూ భరించు మొనగాడూ ఎవడే ఎవడే వాడెవడే ॥నన్నూ॥

చ1) : నాతో పందెము లాడగనే నాజిగి నాబిగి చూడగనే
డింకకొట్టక డొంకపట్టక జంకక నిలిచే వాడెవడే ॥నన్నూ॥
చ2) : నా వరవడికి ఆగేనా నా ఉరవడికి తూగేనా
నను కనిపెట్టీ నా చెయిపట్టీ వనరుగ వలచే వాడెవడే ॥నన్నూ॥
చ3) : వడిగల వాడూ వచ్చేనా వగలూ వలపూ తెచ్చేనా
భువిలో లేడని దివినుండైనా దిగి రాగలిగిన వాడెవడే ॥నన్నూ॥

**ఉమా చండీ గౌరీ శంకరుల కథ** **పింగళి, పెండ్యాల** **ఎస్.జానకి**

మె : నన్నేల మరచినావో ఓ దేవా దేవా ॥నన్నేల॥
మన ప్రాణ మొకటి కాగా నిను కొలిచి యుంటినే
మన మేను లొకటికాగా నిను వలచి యుంటినే ॥నన్నేల॥
చ1) : ఈ పాపి జగతిలోన నాజనన మేలనో
ఈ మూఢ జనుల హింస నేనోర్వజాలనే ॥నన్నేల॥
చ2) : మొర నాలకింపవేలా మనజాలనో ప్రభూ
నన్నేలుకొనగ రావా నే కొలుచు దేవదేవా ॥నన్నేల॥

**సంసారం- సాగరం** **కొసరాజు, రమేష్‌నాయుడు** **చక్రవర్తి**

ప) : నారాయణో నారాయణ కళ్ళులేని కబోదిని బాబు రండి...రండి
నారాయణో నారాయణ నీపేరు నాపేరు నారాయణ
ఉన్న తేడా అల్ల నారాయణ దారిద్రమొక్కటే నారాయణ రండి...రండి...

చ1) : కళ్ళువుండి గుడ్డివాళ్ళవలె వుంటారు వాళ్ళకే జనమంత డబ్బు లేస్తుంటారు
అసలు గుడ్డోళ్ళంత ఆవురావురుమంటె
దొంగ గుడ్డోళ్ళంత దోచుకుంటున్నారు ॥నారాయణో॥

చ2) : సినిమాహాలుకడ గుంపులో వుంటారు
టిక్కెట్టుకోసమని తోసుకుంటుంటారు
దొంగలుంటారని హెచ్చరిస్తుంటారు
గమ్మత్తుగా జేబు కత్తిరిస్తుంటారు ॥నారాయణో॥

చ3) : గుళ్ళోకి చల్లగా దూరుతుంటారు
పరమభక్తుడిలాగ తిరుగుతుంటారు
సందుచిక్కిందంటె నారాయణా అంటూ
బైట చెప్పులజోళ్ళ కెసరుపెడుతుంటారు ॥నారాయణో॥

**ఈడూ- జోడూ ఆరుద్ర,పెండ్యాల పి.బి.శ్రీనివాస్ & పార్టీ**

ప) : పంచరు పంచరు పంచరు ఆ – పంచరు తలకో మోస్తరు
ప్రపంచమందున ప్రతీవిషయము– పంచరగుట గమనించరు
అందరు: పంచరు పంచరు పంచరు– ఆ పంచరు తలకో మోస్తరు
డు : బస్తీ కెళ్ళే అబ్బాయిగారు బలాదూరుగా తిరిగితే ॥బస్తీ॥
పల్లెపట్టున తల్లీ తండ్రుల బంగరు కలలే పంచరు ॥పంచరు॥
ఆడపిల్లలకు ప్రేమలేఖలు అందించును నవయువకుడు ॥ఆడ॥
పెద్దవాళ్ళకు రిపోర్టు యిస్తే ప్రేమా గీమా పంచరు ॥పంచరు॥
ప్రజలమేలుకై పన్నులుపెంచీ ప్లానులువేయును ప్రభుత్వం
కాంట్రాక్టర్ల కైంకర్యంచే కమ్మని ప్లానులు పంచరు ॥పంచరు॥
నిలిచిన గెలిచిన మెంబరు ఎన్నికలందున ఎన్నోచెప్పి ॥ఎన్నిక॥
రాజధానిలో మోజులు మరిగితె ప్రజాజీవితం పంచరు ॥పంచరు॥
అడుగు అడుగునా రిపేరొచ్చినా ఆగదు మానవ జీవితం ॥అడుగు॥
ఆశయాలుగల మంచిమనస్సు అవనే ఆవదు పంచరు ॥పంచరు॥

**గూఢచారి 116 ఆరుద్ర, టి.చలపతిరావు ఘంటసాల**

ప) : ఓ, వాలుచూపుల వన్నెలాడి నిన్ను చూస్తేనే చాలు ఒక్కసారి
డీరి డిరి డిరి డీరిడీ డీరి డిరి డిరి డీరిడీ....
చ1) : చెంపమీద చిటికేస్తే సొంపులన్నీ సోలిస్తే
ఊహలెన్నో ఊరిస్తే కోరివస్తే– హోయ్ హోయ్....
చ2) : అందమైన దానివి– ఆశపెట్టే దానివి
పాడుసిగ్గు దేనికి– వలచివస్తే హోయ్– హోయ్
చ3) : చిలిపి చూపులు కన్నులు– మొలక నవ్వుల పెదవులు
పలకరించే వన్నెలు– పులకరిస్తే హోయ్– హోయ్....
చ4) : నిన్నసంగతి మరచిపో– నేటిసుఖమే తలచుకో
రేపు ఉండేదెక్కడో ఇపుడు మాత్రంహోయ్....హోయ్....

**గూఢచారి 116 సి.నారాయణరెడ్డి, టి.చలపతిరావు ఘంటసాల, పి.సుశీల**

ప) : నువ్వు నాముందుంటే – నిన్నలా చూస్తుంటే
జివ్వుమంటుంది మనసు– రివ్వుమంటుంది వయసు
డు : ముద్దబంతిలా వున్నావు ముద్దులొలికి పోతున్నావు
జింకపిల్లలా చెంగు చెంగుమని చిలిపి సైగలే చేసేవు

మె : చల్ల చల్లగ రగిలించేవు మెల్ల మెల్లగా పెనవేసేవు
బుగ్గలపై కొనగోట మీటి- నా సిగ్గుదొంతరలు దోచేవు
డు : లేతలేతగా నవ్వేవు లేని కోరికలు రువ్వావు
మె : మాటలల్లి మరుమందుచల్లి- నను మత్తులోన పడవేసేవు

**అక్కాచెల్లెలు** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **పి.సుశీల**

ప) : చక చక లాడే పడుచుంది రెప రెప లాడే పొగరుంది
చాటుకిరా మాటుంది ॥చకచక॥

చ1) : విచ్చీ విచ్చని పువ్వుంది వచ్చీరాని వయసుంది
ముసి ముసి నవ్వుల మోహం వుంది మోజులు తీరే వేళుంది ॥చాటుకి॥

చ2) : సోగలు తీరిన సొగసుంది, సొగసుకు తగినా సోకుందీ
చక్కదనాలా చనువుందీ పక్కకు వస్తే ఫలముందీ ॥చాటుకి॥

చ3) : రేయి ఇంకా సగముందీ హాయి నీకై నిలుచుందీ
తీయని మోహం నీలో ఉంటే తీరని దాహం నాలో ఉంది ॥చాటుకి॥

**అక్కాచెల్లెలు** **ఆత్రేయ, కె.వి.మహదేవన్** **ఘంటసాల, పి.సుశీల**

ప) : చిటా పటా చినుకులతో కురిసిందీ వానా! మెరిసిందీ జాణా! ॥చిటా॥

మె : తళా తళా మెరుపులతో మెరిసిందీ పైనా ఉరిమిందీ లోనా!! ॥తళా॥

మె : వచ్చే వచ్చే వాన జల్లు

డు : జల్లు కాదదీ, పొంగివచ్చు పడుచుదనం వరదలే అది

మె : వరద కాదదీ ఆగలేని చిలిపితనం వాగులే అదీ నీ వేగమే అదీ!

డు : కురిసింది వానా మెరిసింది జాణా చిటపటా చినుకులతో
కురిసిందీవానా, మెరిసిందీ జాణా

మె : నల్లమబ్బు తెల్లమబ్బు ముద్దులాడుకున్నవీ
చుక్కలన్నీ చీకట్లో ముసుగు కప్పుకున్నవీ-
డు : ఉల్లిపొర చీర తడిసి ఒంటి కంటుకున్నది, కురిసిందివాన, మెరిసిందిజాణ
డు : మెరిసె మెరిసె రెండు కళ్ళు
మె : కళ్ళు కావవీ- మనసులోకి తెరచిన వాకిళ్ళులే అవి
డు : వాకిళ్ళు కావవీ వలపు తేనెలూరే రసగుళ్ళులే
అవి- సెల ఏళ్ళులే అవీ, కురిసిందీ వానా మెరిసిందిజాణా ॥తళా॥

**కర్ణ విశ్వనాథం రామ్మూర్తి, సి.నారాయణరెడ్డి ఎస్.రాజ్యలక్ష్మి**

ప) : పోవమ్మా ఇక పోయిరా– ఎదపూచెమ ఇపుడే పోయిరా॥పోవమామ॥
తనవారెపుడూ తనవారే– మనసులు మారెను ఆనాడే
తల్లియు తనయయు ఒకటైతే– తీరని తలపులు తీరునులే ॥పోవమ్మా॥
జనకుని కోపం చల్లారే– అది చనువుగ ఎపుడో అలరారే
మనసున మధువే పొంగారే–చెలి మంచి గడియలే నినుచేరే ॥పోవమ్మా॥
దవ్వులనేనను తిలకించు– తండ్రి కన్నులు ముందే చెమరించు
మంగళ తూర్యాలే వినిపించు– నిన్ను మాతృ కరమ్ములే దీవించు॥॥పోవమ్మా॥

**బభ్రు వాహన సముద్రాల, పామర్తి ఎస్.వరలక్ష్మి & కోరస్**

ప)మె: మాసాటి వారు ఏ చోటలేరు
ఆటపాటలనైన మిటారీ నీటు గోటులనైన జగాన
మాసాటి వారు ఏచోటలేరు ॥మాసాటి॥
ఎంతలేసి నెరజాణలైన పంతగించి మము గెలువనౌనా
గెలువలేరు మె:సాముకైనా సరే
మె : గోముకైనా సరే సవాలే మాకు మేమేసరి ఓ.... ॥మాసాటి॥
మె : అతివలంటే అబలలన్న– వాదు కల్లని వాదించమా
మె : వినోదించమా! మె: వాలు కన్నులగనీ మనసుల– ఏలు కన్నెలమని
మగువల బిరుదు నిలిపేము– జగాన ॥మాసాటి॥

**ఆడబ్రతుకు సి.నారాయణరెడ్డి, ఎమ్,విశ్వనాథంరామ్మూరి పిఠాపురం,ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: కాలి మువ్వలు ఘల్లు ఘల్లుమనె ఎందుకో– ఎందుకో ఎందుకో...
డు : ఈ కోడెకాడు– నీ జోడుకూడి ఉన్నందుకే– అందుకే– అందుకే
మె : పట్టుచొక్కా వేసుకొని పైన అత్తరు పూసుకొని
ఎదురైై నువ్వు నవ్వుతు ఉంటే ఏమో ఔతది ఓ బుల్లి మామా
డు : వన్నెచీర కట్టుకొని సన్నజాజులు– పెట్టుకొని
గిత్తలా నువ్వు– నువ్వు నడుస్తూ వుంటే చిత్తైపోతానే చిన్నారి భామా ॥కాలి॥
మె : మీది మీదికి వస్తావు మెల్ల మెల్లగా చేయివేస్తావు
సిగ్గుతో నేను, తల వంచుకుంటే చెంగు లాగుతావు సింగారి మామా
డు : ఓరగా చూసుంటావు– నా దారి కడ్డ మౌతుంటావు
ప్రక్కనే నువు నిల్చొని వుంటే ప్రాణ మాగదే బంగారి భామా ॥కాలి॥

**శ్రీకృష్ణ తులాభారము** **కొసరాజు, పెండ్యాల** **ఎల్.ఆర్.ఈశ్వరి, స్వర్ణలత, మాధవపెద్ది**

ప)మె: ఎందుకే నామీద నీకింత కోపము సుందరీఓహో హో నా మల్లె పందిరీ
మె : వేళాపాళా లేక హద్దు పద్దూ లేక వెంట పడతావు యీ వెర్రెందుకు
డు : హద్దూ పద్దూ లేల అరలేల మరలేల ఇద్దరికీ మనసు కలిసేందుకు
మె : పొన్నకాయా లాంటి బొర్రవూపూకుంటు చూశేవు
అబ్బబ్బ గగ్గోలు చేసేవూ అయ్యో! ॥ఎందుకే॥
డు : ఊఁ చూడు– ఇటు జూడూ– వీడే నీ వాడు– పిలిచాడు
మె : బిగువేల జేతువే వగలింక మానవే
మె : నీ మాయ నాటకం నిజమైన భూటకం
తెలిసింది తెలిసింది దొంగాటకం
డు : ఆఁ ! ఏముంది ఇందులో పితలాటకం
మె : ఏ వాడ దానవే ఇటుకేల వస్తివే నా చేతితో రెండు తిని పోదువే
మె : ఈ వాడ దాననే ఇతగాడి జంటనే సిగ్గిడిచి వాగేవు ఛీ ఛీ పోవే
ఛీపోవే, మె: జగడాలు మానండే– శిగపట్లు ఆపండి
పోవే నంగనాచీ మె: పోపోవే బుంగ మూతీ
ఆఁ! ఓసి టక్కులాడీ మె: ఓ ఓసి నిక్కులాడి
తకిట తకిట తకిట తకిట తకిటా

**శ్రీకృష్ణ తులాభారము** **పెండ్యాల,పింగళి** **మాధవపెద్ది, పిఠాపురం**

ప) : కొట్టూ కొట్టండీ కొట్టండీ బుఱ్ఱ పగల
జుట్టూడలాగండి – సెవులూ మెలెయ్యండి
నాదదుడంట సన్నాసి గండడంట దొరగారి నమ్మునంట
తనబాబు సొమ్మంట గడియగడియకొచ్చి అమ్మగార్ని మోసపుచ్చి ॥కొట్టూ॥
మెడకు తాడుగట్టి సొంతమేక పిల్లలాగ తెచ్చి
నడి బజారులోన కిట్టసాము నమ్మునంట
ఈడి తాతసొమ్మంట ఈడ దాసుకొన్నాడంట
బుడిగి జంగంలాగ తంబుర మెడనేసుకొని
జడుపులేక వాగుతాడు నడుము విరిగి చచ్చేటట్టు ॥కొట్టూ॥

**కాళిదాసు** **పెండ్యాల** **ఘంటసాల**

ప) : ఛాంగు భళా వెలుగు వెలగరా నాయనా ఛాంగుభళా
భళిగ చెలగరా నాయనా– నాయనా
నేలపైన నింగివుంది నింగికింద నేలవుంది 2సార్లు

ఈ నడాన బండమీద వెల్లకిలా బబ్బోకా
వెలుగు వెలగరా నాయనా ఛాంగుభళా భళిగ చెలగరా నాయనా
ఒక మొగోడి కోకే పెళ్ళాం ఎక్కడో నక్కివుంది
చొక్కమ్మకు దణ్ణంపెట్టి చుక్కానడిగీ తెచ్చుకోనీ
వెలుగు వెలగరా నాయనా ఛాంగు భళా భళిగ చెలగరా నాయనా
చెట్టు కాళ్ళు నేలలోకి చెట్టు తలో నింగిపైకి
చిటికలోన చెట్టు నెక్కి ఛట్టున తలకాయ కొట్టి
అరె– తోకరాయుడు మమ్మారె అయ్యారే భల్లారె భలే భలే
తోకరాయుడు మెచ్చి యిచ్చిన కొబ్బరి కాయలు గుళ్ళో కొట్టి
వెలుగు వెలగరా ఒక వెలుగు వెలగరా నాయనా
ఛాంగు భళా–భళిగ చెలగరా నాయనా

**కాళిదాసు పెండ్యాల, పింగళి మాధవపెద్ది సత్యం,రాణి**

ప)డు: ఆహా...ఆ౦....  మె: ఓహో....ఓ....
డు : ఆ మాటంటే ఎందుకు కోపం మీ రమణులకు గజగమనలకు ఆ మాటంటే
మె : ఏ మాటంటే?  డు: పింఛం విప్పిన నెమళులవలె
వలపించే నేరం రమణులది– మీ రమణులది
మె : ఆ మాటంటే ఎందుకు కోసం – మీ పురుషులదే అతి సరసులకు
మించిన మోహం తీరగనే పయనించే నైజం పురుషులకు మీ పురుషులదే
డు : ఉన్నమాటంటే వులుకెందుకు మరి మీ రమణులకు గజగమనలకు
మె : వంచించిన మగవారిని– మరి సాధించే నేరం రమణులదే మా రమణులదే–
డు : చంచలాక్షులను చతురత మైమరిపించే నైజం పురుషులదే మా పురుషులదే

**శ్రీకృష్ణ పాండవీయం సి.నారాయణరెడ్డి, పెండ్యాల జిక్కి**

ప) : ఛాంగురే– ఛాంగురే బంగారు రాజా! ఛాంగు ఛాంగురేబంగారు రాజా!
మజ్జారే మగరేడా– మత్తైన వగకాడా!
అయ్యారే! నీకేమనసియ్యాలని వుందిరా ॥ఛాంగురే॥
చ1) : ముచ్చటైన మొలక మీసముంది భళా! అచ్చమైన సింగపు నడుముంది
జిగి బిగీ మేనుంది– సొగసులొలుకు మోముంది
మేటి దొరవు అమ్మక చెల్ల! నీ సాటి ఎవ్వరుండుట కల్ల ॥ఛాంగురే॥
చ2) : కైపున్న మచ్చుకంటిచూపు– అది చూపుకాదు పచ్చలపిడిబాకు
పచ్చలపిడిబాకో–విచ్చిన పువురేకో!
గుచ్చుకుంటే తెలుస్తుందిరా– మనసిచ్చుకుంటె తెలుస్తుందిరా ॥ఛాంగురే॥

చ3) : గుబులుకొనే కోడెవయసులెస్స దాని గుబాళింపు ఇంకా హైలెస్స
పడుచుదనపు గిలిగింత గడుసు గడుసు పులకింత
ఉండనీయవేమి సేతురా- కై దండలేక నిలువలేనురా ॥ఛాంగురే॥

**శ్రీకృష్ణ పాండవీయం సముద్రాల, పెండ్యాల జిక్కి, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : నల్లని వాడైనా- ఓ చెలీ - చల్లనివాడేలే!
గోవుల గాచెడి వాడైనా- నీ గొప్పకు తగ్గని వాడే చెలీ ॥నల్లని॥
చ1) : మురళీ మోహనుని- చెలీ, మురిపించిన జాణవులే!
మా గోపాలుని ఇల్లాలివౌట- నీ భాగ్యమె భాగ్యము
ఇలవేలుపులౌ మిమ్ముల జూచి- తరియించెను మా జన్మలే ॥నల్లని॥
చ2) : మనసే పందిరియై చెలీ నీ వలపులు పూలతలై
అనురాగాలే పరిమళించి- ఆనందము నీయగా
నీ ప్రియగాథ- యుగయుగాలకు- కథగా నిలచునులే ఓ చెలీ ॥నల్లని॥

**శ్రీకృష్ణ పాండవీయం కొసరాజు, పెండ్యాల మాధవపెద్దిసత్యం**

ప) : ఓహోహో....భళా భళీ నా బండీ పరుగుతీసే బండి
బండిలో తిండి జూడ- బ్రహ్మకు నోరూరునండీ
తిండి లేనిదే కండలేదురా! కండలేనిదే గుండెకాదురా! హే తమ్ముడూ!
గుండెదిటవుగానున్నచో - బ్రహ్మాండములోనే ఎదురు లేదురా
కరకర ఆకలి మండుతువుంటే- కమ్మని భోజన మెదురుగవుంటే
గుటకలు మ్రింగుచు కూర్చొనువాడు- ఉంటేవాడు వెర్రివాడు ॥భళా॥
చ2) : అట్టురా! మినపట్టురా! దీన్నొదిలి పెట్టే దెట్టురా!
తీపి తీపి బొబ్బట్టురా ! అహ తింటే ఆకలి కట్టురా!
పప్పుతోటి ముద్దగలిపి- పచ్చడితో అనుపానమేసి
బక్క ప్రేగులకు పట్టిస్తుంటే- చెప్పశక్యమా దీనిరుచి ॥భళా॥
చ3) : సాటిలేని జగజెట్టి భీముని- చేతుల తీట తీరునులే అరి చేతుల తీట
తీరునులే ఏకచక్ర పురవాసుల బెడద- నేటితోనె పడి మారునులే
తల్లి ఋణమ్మును తీర్చెద- నా ధర్మమ్మును నెరవేర్చెద
ఓ ఆత్మబంధూ! నీ అండ ఉంటే ఎవరడ్డమైన పరిమార్చెద ॥భళా॥

**శ్రీకృష్ణ పాండవీయం సి.నారాయణరెడ్డి, పెండ్యాల పి.సుశీల, లీల**

ప) : స్వాగతం ! సుస్వాగతం స్వాగతం! కురుసార్వభౌమా! స్వాగతం
శతసోదర సంసేవిత సదనా- అభిమానధనాసుయోధనా ॥స్వాగ॥
చ1) : మచ్చలేని నెలరాజువు నీవే- మనసులోని వలరాజువు నీవే

రాగభోగసుర రాజువు– నీవే– రాజులకే రారాజువు నీవే
ధరణిపాల శిరోమకుటమణి తరుణకిరణ పరిరంజిత చరణా॥స్వాగ॥
చ2) : తలపులన్ని పన్నీటిజల్లులై – వలపులన్ని విరజాజి మల్లెలై
నిన్ను మేము సేవించుటన్నది – ఎన్ని జన్మముల పుణ్యమో అది
కదనరంగ బాహుదండ ధృతగదా ప్రకట పటుశౌర్యాభరణా ॥స్వాగ॥

**భలేకోడళ్ళు సి.నారాయణరెడ్డి,ఎమ్.ఎస్. విశ్వనాధం - పిఠాపురం, నాగేశ్వరరావు, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : నేనే వచ్చాను– రానే వచ్చాను కత్తినే పూలగుత్తిగా చేసి కానుక తెచ్చాను
రాకరాక జింజిం తేకతేక ఘుంఘుం హుర్రే– హిప్ హిప్ హుర్రే
మె : బంబీనా బంబీనా బంబీనా బంబిచిక్ బంబీనా బంబీనా
బంబీనా బంబిచిక్ బంబీనా బంబీనా బంబీనా బంబిచిక్ ఛం
డు : ఎవరేమన్నా ఒక ఏమైన ఎదురేముంది
మె : బెదురేముంది డు: ఇటు నేనుంటే అటు నువ్వుంటే ఇంకేముంది
మె : జంకేముంది డు: నీ చిరుచిరు నడుమే చేతికి నేటికి దొరికింది అహ దొరికింది
॥రాక రాక జింజిం॥ నేనే వచ్చాను॥
మె : నా చిక్కని బుగ్గల చక్కని కెంపులు నీకోసం
నానున్నని పెదవుల వెన్నెల నవ్వులు నీకోసం
డు : అహ నా కోసం మె: నే నిన్ని దినాలుగా ఉన్నది మరిమరి నీకోసం
2సార్లు॥ బంబీనా బంబీనా॥
డు : అందం నీ ఆటలలోనే ఉన్నది మె:మైకం నీ మాటలలోనే ఉన్నది
డు : బలే బలే తమాషా ఇదే ఇదే కులాసా మె: ట్విస్టు– నాట్యాలన్నిటిలో బెస్టు
డు : రెస్టు నీ కౌగిలిలో అరెస్టు మె: అహ నీవే నీవే నా నిషా
డు : అహ నేనే నేనే తానిషా 2సార్లు
ఇద్దరు: బంబీనా బంబీనా బంబీనా బంబిచిక్ బంబీనా బంబీనా బంబీనా బంబిచిక్ఛం 2సార్లు

**భలేకోడళ్ళు సి.నారాయణరెడ్డి పి.సుశీల, & కోరస్**

ప) : వాడె వాడంటే వాడే వన్నెల చెలికాడే హోయ్ హోయ్ హోయ్
అన్నిట సరిజోడే సొగసరి నారాజు చూడనే చూడడు 2సార్లు
చూసెనా చూడక చూసెనా 2సార్లు
సూటిగ గుండెల్లో చూస్తాడే నాజూకు నారాజు నవ్వనే నవ్వడు 2సార్లు
నవ్వేనా నవ్వక నవ్వేనా 2సార్లు
పువ్వుల వానలు కురిపించుతాడె 2సార్లు
షోకైన నారాజు తాకనే తాకడు 2సార్లు

తాకెనా తాకక తాకెనా 2సార్లు
అమ్మమ్మో ఆపైన ఏమౌతుందో 2సార్లు

**భలేకోడళ్ళు సి.నారాయణరెడ్డి,ఎమ్.ఎస్.విశ్వనాధం**
**మాధవపెద్ది సత్యం, పిఠాపురం, నాగేశ్వరరావు, యల్.ఆర్.ఈశ్వరి & కోరస్**

ప) : ఆస్తి మూరెడు– ఆశబారెడు చివరికి అప్పులు చేతికి చిప్పలు
పరుగులు తీసి పాలు తాగకు నిలిచి నీళ్ళు తాగు అయ్యా తెలుసుకొంటె బాగు
హద్దులు మీరిన ఆశలెందుకు అడ్డం పడతారు అమ్మా అసలుకె చెడతావు
మె : గల గల సాగే కాలంతీరు తెలియదులే నీకు మామా కలవరపడబోకు
డు : కోడె వయసులో కులికేవారిని చూడలేరు నాన్నా పెద్దలు చూడలేరు నాన్నా
మె : అద్దెకుతెచ్చిన సోఫా ఇరవై రూపాయలు సఫా
అదే ఖరీదుకు తెస్తే ముప్పై రూపాయలు మస్తే
మస్తే మస్తే నమస్తే ॥ఆస్తిమోరెడు॥
డు : అలిచేతిలో కీలుబొమ్మవై ఆడకురా బాబూ మగసిరి వీడకురా బాబూ
మె : ఏనుగులాగా ఎలకే తింటే ఎలాగు అరిగేది అయ్యా ఎలాగు జరిగేది
డు : పచ్చని చిలకలు రెపరెప లాడితె నచ్చదులే నీకు నాన్నా నప్పదులే నీకు
మె : పైసా కోసం పాకులాడుతే పరువేమౌతుంది సరదా కరువైపోతుంది
డు : ఎరువుసొమ్ము బరువుచేటు పోయిందా మరి గోవిందా
హరి గోవిందా హరి గోవిందా
డు : తారావిలాసం చంద్రునికోసం మీకిది ఎందుకులే అమ్మా సోకులు ఎందుకులే
డు : మగువలందరూ కన్నెల మాదిరి మారేటందుకులే మురిపెం తీరేటందుకులే
మె : పడుచు కన్నెలై పడతులు ఉంటే పాపలు ఎందుకులే అయ్యా పాపలు ఎందుకులే
డు : వలపుచేసిన చిలిపితనానికి ఫలితం అంతేలే నీకది తెలియని వింతేలే
డు : కొత్తొకవింత పాతొకరోత పులినిచూసి నక్కవాత
అయ్యోరాత అయ్యోరాత బ్రహ్మరాత ॥ఆస్తి మూరెడు॥

**మారిన మనిషి సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు వసంత, జేసుదాస్**

ప) : చిన్నవాడా వెళతావా చిలిపి వయసే దాచుకొనీ
యీ చెలియ మనసే దోచుకొని ॥చిన॥
డు : రవ్వలతో కొనలేని యవ్వనమే నీదీ చూపులతో కనలేని సోయగమే నీది
మల్లికవో మరునిచేతి అల్లికవో మగువ రూపు దాల్చిన మధుచంద్రికవో
మె : నను ఎదపై అలరిస్తే నవ మల్లిక నౌతాను అధరం నాకందిస్తే
మధుచంద్రిక నౌతాను నీతోనే వుంటాను నీవే నేనంటాను ॥చిన॥

డు : కురిపించకు చిరునవ్వుల విరిజల్లు తగిలించకు పరువానికి సంకెళ్ళు
నిదుర రాదులే ఎదలు కలిపితే హాయి లేదులే రేయి కరిగితే
మె : తీయని కనుసైగలతో రేయిని బంధిస్తాను ఆరని అనురాగంతో
హారతి వెలిగిస్తాను నీలోనే ఉంటాను, నేనే నీవంటాను ॥చిన॥

**పంతాలు పట్టిపులు** **శ్రీశ్రీ , పెండ్యాల** **ఘంటసాల**

ప) : ఇనుకోరా ఇనుకోరా.... ఈమల్లన్న మాటే ఇనుకోరా ॥ఇను॥
ఇనుకుంటే అది మంచికిరా– ఇనకుంటే కత కంచికిరా ॥ఇను॥
చ1) : ఈ బతుకుందే మా చెడ్డ బరువు మోసం ఒకటే శానా తేలిక
నిజముందే అది ఎంతో కరువు దానిని దాచు– పొదువుగ వాడు ॥ఇను॥
చ2) : తెలుపురంగు సత్యానిది– పసుపురంగు పైత్యానిది
నలుపురంగు సీకటిది– ఎరుపురంగు ఆకలిది
కాలే ఆకలి కార్చిచ్చు దాన్ని కల్లునీళ్ళతో సల్లార్చు
ఈకల్లు నీళ్ళతో సల్లార్చు... (ఆ..ఆద్గదీ మాట) ॥ఇను॥

**పంతాలు పట్టింపులు** **ఆరుద్ర, పెండ్యాల** **జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: రమ్మంటె రాడు పెద్ద సోగ్గాడొహో– సోగ్గాడు
మె : రమ్మంటె రాడు పెద్ద సోగ్గాడొహో– సోగ్గాడు రంగేళి నంటాడు సోగ్గాడు
వట్టి కంగారు పడతాడు సోగ్గాడు ॥ఓ రమ్మంటె॥
ఈదులన్ని కాస్తాడు సోగ్గాడు ఈల వేసి నక్కుతాడు సోగ్గాడు
ఊసులాడబోయి ఆ పిల్లగాడు భలే ఉబలాటపడతాడు సోగ్గాడు ॥ఓ రమ్మంటె॥
సిటికేసి పిలుస్తాడు పోరగాడు– కళ్ళు సిట్లించి సూస్తాడు పోరగాడు
సెంగు తాకితే సాలు సక్కనోడు– ఒళ్ళు సెమటబోసి
వణుకుతాడు సోగ్గాడు ॥రమ్మంటె ॥
అహ నడుము సిన్నది– నాజూకైనది నారాణి అంటాడు సోగ్గాడు
ఊరవతల పిల్ల వూరిందిలే అయ్యో ఉలకడు పలకడు సోగ్గాడు ॥రమ్మంటె॥
సెంటుపూసుకొస్తాడు సిలకరాజు జంటకూడ మంటాడు జమీందారు
ఇద్దరు: తాళికట్టుమంటె ఆ దరమరాజు
తనదారి చూసుకొంటాడు సోగ్గాడు ॥ఓ రమ్మంటె॥

**అఖండుడు** **టి.చలపతిరావు, సి.నారాయణరెడ్డి** **ఎస్.జానకి**

ప) : నాపేరు మల్లెమొగ్గ నాకున్నది రోజా బుగ్గ నా రంగూ పొంగూ చూస్తే
ఓరయ్యో యింతసిగ్గా : ఓరయ్యో యింతసిగ్గా

చ1) : నాకన్ను గిలుపు లోకాలకు మేలుకొలుపు
నా మేని విరుపు రసికులకే వెన్ను చరుపు డు:అబ్బా
ఒక చిరునవ్వు చిలికిన చాలు వికసించేను నవ నందనాలు
పైట చిరుగాలి సోకినచాలు కోటిపరువాలుపడగెత్తి ఆడేను॥నాపేరు॥
చ2) : నా విందు పిలుపు అందుకుంటే మరులు గొలుపు
నా తేనె వలపు అందకుంటే ద్రాక్ష పులుపు డు:ఏం పులుపు?
మె : ద్రాక్ష పులుపు, ఒక జడవ్రేటు తగిలిన చాలూ
త్రుళ్ళిపడతాయి సురలోకాలూ గజ్జె ఘల్లంటు మ్రోగిన చాలూ
నీల గగనాలు పురి విప్పి ఆడేనూ డు:వారేవా ॥నాపేరు॥

**అఖండుడు సి.నారాయణరెడ్డి, టి.చలపతిరావు పి.బి.శ్రీనివాస్**

ప) : ఓయమ్మో- ఇంత కోపం ఎలా ఎలా
ఇంతకోపం ఎలా ఎలా తిరిగి చూడవె ఇలా ఇలా
చ1) : దారిలో బంజారిగాళ్ళుంటారు ఊరిలో సోంబేరిగాళ్ళుంటారు
ఎక్కడవున్నా- అన్నుల మిన్నా మాటేసి గురిచూసి
వేటాడు తుంటారు ॥ఓయమ్మో॥
చ2) : డేగలా ఎగిసి పడుతున్నావు- నాగులా బుసలు కొడుతున్నావు
కసురుకున్నా- కలికి మిన్నా నీ జాడలో
నీడలో దాగివుంటాను ॥ఓయమ్మో॥
చ3) : గూటిలో చిక్కింది చిన్నజాగా కోటలో వేశావు పెద్దపాగా
చాలు చాలు-నాటకాలు నీ గుట్టు
లోగుట్టు కనిపెట్టి వుంటాను ॥ఓయమ్మో॥

**అఖండుడు దాశరథి, టి. చలపతిరావు పి.బి.శ్రీనివాస్**

ప) : ఓహంస నడకల దానా- అందాల కనుల దానా
నా వలపు తెలుసుకోనా- నీ మనసు తెలుసుకోనా
నీ పెదవిపై చిరునవ్వునై కలకాలముండిపోనా
చ1) : నీ సొంపులు చూసీ- నీ సొగసులు చూసీ
నా మది తొందర చేసే- నీ మోములో ఒక జాబిలి
నా కన్నుల వెన్నెల కురిసె... ॥ఓ హంస॥
చ2) : నీ చల్లని మాటే- ఒక కమ్మని పాటై వినిపించెను నా నోట-
నా రాగమే అనురాగమై వేసింది పూల బాట.... ॥ఓ హంస॥

చ3) : ఒక తీయని స్వప్నం -అది మలచిన శిల్పం
నాలో నిలచిన రూపం- నీ రూపమే నా మనసులో
వెలిగించెను రంగుల దీపం.... ॥ఓ హంస॥

**అఖండుడు** **దాశరథి, టి.చలపతిరావు,** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప) : రారా రమ్మంటే రావేలా నీ కింత బెదురేలా- ఒంటరిగా వున్నారా
మె : నను కాపాడిన చేతులలోనే వాలెదనంటే యీ బిగువేలా
మగువే తానై వలచిన వేళా మగవారి బింకాలన్నీ యింతేనా
డు : రా రా రమ్మంటే రావాలా పొమ్మంటే పోవాలా- నీ మాటే సాగాలా
డు : పలుకులతోనే వలపులు కురిసీ చూపులలోనే కోపం మెరిసే
నిలకడలేనీ చెలియలతీరూ దివినుండే దేవునికైనా తెలియదులే॥రారా॥
మె : యౌవ్వన మంతా దోసిట నింపీ జీవితమే ఒక కానుక జేసే
నీవే నీవే నా సర్వమనీ నీ కోసం వేచితినోయీ రావోయీ ॥రారా॥

**టాక్సీరాముడు** **ఆరుద్ర, టి.వి.రాజు** **ఎస్.జానకి**

ప)మె: ఏమిటీ కావలె కోరుకో అందంవుంది చందంవుందీ చల్లని మనసుందీ
చందమామ చలువమించే మోము- అందరాని వన్నెలాడిగోమూ
మల్లెపూల సాయవంటి మేనూ- మనసులోన మరుల పంటచేనూ
నిగనిగలాడే నిన్నూరించే కులుకులతళుకులివే ॥ఏమిటీ॥
నిన్ను మొదట చూచినంతలోనే
డు : ఓ హో హో! మె: మరచిపోయినాను నన్ను నేనే డు:ఆహోహో!
మె : దోచినావు నాదుమనను నీవే దాచుకొన్న వలపులన్నీ నీవే నిన్నే కోరి...
డు : ఆహా! నీతో వుండే నిజమగు లలన ఇదే ॥ఏమిటీ॥

**టాక్సీరాముడు** **కొసరాజు, టి.వి.రాజు** **పిఠాపురం, జానకి**

ప)మె: మామయ్యో తిరణాలకు పూడుస్తా మామయ్యో తిరణాలకు పూడుస్తా
తిరణాలకు పూడుస్తా సరదాగా తిరిగొస్తా కంచి
వరదరాజుల్ని కళ్ళారా చూసొస్తా ॥మామ॥
డు : ఏం పిల్లో ఎల్లేవు జాగర్త- కంటె జాగ్రత్త నానుజాగ్రత్త
రెండు జాగ్రత్త ఆ రెండు జాగ్రత్త
మె : కళ్యాణందాకాని జనాలకు బిడ్డాపాపాలేని మానులకు- మస్తుగ కోరికలిస్తాడంటా
మహిమలు నిండా వున్న దేవుఁడంట జన్మజన్మలకు జంబు మామా దా

మొగుడవ్వాలని మొక్కుతానులే నువ్వు వుడిసినా
నిన్ను వుడవనని దేవుడి సెవులో సెప్పుతానులే ॥మామయ్యో॥

డు : అయ్యో!
ఎనకా ముందూ సూడవులె, ఎవరు చప్పినా ఆగవులే
ఒంటరిగా నువు పొయ్యేవో ఒత్తిడిలోపడి నలిగేవు
పోకిరిపిలగాళ్ళుంటారు పొంచుకేసుకొని వుంటారు
వెట్టిగ వెంబడిపడతారు వెకిలిచేష్టలు చేస్తారు ॥మామా॥

మె : తిరుటిపయ్యలను వుడిసిపెడుదునే
చట్నీ చేసి సాగతియ్యనా ఒణ్ణా రెండూ
మూనా, నాలూ, వరసగ మస్తుగయిచ్చి వుడవనా

డు : అబ్బా! మె: ఏదేశంలో ఉంటేనేమిఏ సాపాటు తింటేనేమీ తాతతండ్రులు
తెల్గుదావాళ్ళు జాతి పౌరుషం మరచిపోదునా

డు : ఎట్టెట్టా? ఇంత రోషమున్న జాణవుఐతే అచ్చమైన తెల్గురాణివిఐతే
ఎక్కడి కెళ్ళిన ఎదురేలేదు ఏట్లోవేసిన ఢోకాలేదు ॥మామా॥

**పాండవ వనవాసము** **సముద్రాల, ఘంటసాల** **పి.లీల**

ప) : కృష్ణా కృష్ణా కృష్ణా దేవా! దీనబాంధవా అసహాయురాలరా కావరా దేవా

చ1) : కాలుని అయినా కదనములోనా గెలువజాలిన నా పతులూ
ధర్మబంధము త్రెంచగలేక మిన్నకుండేరుస్వామీ
నిన్నే మదిలో నమ్ముకొనేరా నీవే నాదిక్కు రారా!

చ2) : మకరిపాలై శరణమువేడిన కరినికాపాడినావే
హిరణ్యకసిపు తామసమణిచి ప్రహ్లాదు రక్షించినావే
కుమతులుచేసే ఘోరమునాపి కులసతి కాపాడలేవా గోవిందా!
గోపీ జనప్రియా! శరణాగత రక్షకా! పాహిమాం పాహీ పాహి! కృష్ణా!

**పాండవ వనవవాసము** **సముద్రాల, ఘంటసాల** **ఎస్.జానకి**

ప) : ఓ వన్నెకాడ ఊ ఓ వన్నెకాడ నిన్నుచూచి నామేను పులకించెరా ఓ వీరా
నన్నేలి కులికించరా ॥ఓ వన్నెకాడ॥

చ1) : మరులు పెంచే మంచిగంధం మల్లెపూపాన్పు వేచేనోయీ
నీ దయగోరి నిలచేనోయీ ॥ఓ వన్నెకాడ॥

చ2) : ఉరుకుల పరుగుల దొరా మగసిరికిది తగదురా
ఉరుకుల పరుగుల దొరా నీ మగసిరికిది తగదురా

ఉరుకుల పరుగుల దొరా చూడరా యిటు చూడరా
సరియాడుజోడు వన్నెలాడినేరా ఓయ్ వలపుగొలిపే బింకాల
కళలతనిపే పొంకాల వదలిపోబోకురా ॥ఉరుకుల॥

చ3) : తాళలేరా మదనా! మదనా మదనా మదనా నే తాళలేరా
మదనా మదనా మదనా మదనా నే తాళలేరా మదనా
విరులశరాల వేడితిచాల విరహమోర్వజాల ఇలలో లేని అమరసుఖాల
తెలజేతు వేగ ఎదనుగదియర తాళలేరా మదనా మదనా
మదనా మదనా మదనా నేతాళ నేతాళ ఇకతాళలేరా మదనా ॥ఉరుకులు॥

**పాండవ వనవాసం** **సముద్రాల, ఘంటసాల** **ఘంటసాల, పి.సుశీల**

ప)డు: రాగాలు మేళవింప మె : ఆహా
డు : హృదయాలు పరవశింప మె : ఓహో
డు : హృదయాలు పరవశింప
మె : ఆడేము మధురసీమ తనిసేము అమరప్రేమ
మురిపించు మల్లెసరమౌచు నీదు ఉరమందు విరిసిపోయెనా
డు : విరితేనెలాను మధుపమ్మువోలె నేమేను, మరచిపోయేనా ॥రాగాలు॥
మె : ॥రాగాలు॥
డు : ఆనంద మొలుక నాడెందమందు నిను దాచుకొందునోబాలా
మె : నా కన్నుదోయి నీ రూపె నిలిపె పూజించుకొందు బావా ॥రాగాలు॥

**పాండవ వనవాసం** **ఆరుద్ర, ఘంటసాల** **పద్మనాభం, పి.సుశీల**

ప)మె: బావాబావా పన్నీరు బావకు మరదలు బంగారు
బాజాలు మోగందెబాకాలు ఊదందె ఎందుకు కంగారు
డు : అయ్యో అబ్బ అమ్మ
మె : చిలిపిచేష్టలతో వలపెకోరునట ముద్దూతీర్చమని సద్దుచేయునట
మరులుకొనే బాల తను మనసుపడేవేళ
ఉలికిపడి ఉనికిచెడి ఉక్కిరి బిక్కిరి అవుతాడంట ఓ బావా! బావా!
డు : మరదలా!
మె : బావాబావా పన్నీరు బావకు మరదలు బంగారు పరుగులుతీసే
ఉరకలువేసే బావను ఆపేరు సుందరాంగుడట గ్రంథసాంగుడట
ఏడుమల్లియల ఎత్తుతూగునట కలికికొనగోట ఆచెంప ఇలామీట
అబలవలె అదిరిపడి లబోదిబో అంటాడంట ఓ బావా!

డు : మరదలా!
మె : బావాబావా పన్నీరు బావకు మరదలు బంగారు
వలపులలో నా జలకములాడ బావను తిప్పేరు
వలపులలోన జలకములాడ బావను ముంచేరు

**మనసు మాంగళ్యం** **అప్పలాచార్య, పెండ్యాల** **పిఠాపురం,స్వర్ణలత**

ప)డు: ఎలా ఉన్నదీ- ఇపుడెలా వున్నదీ- ఈ ఇనుప
ముక్క చలువలోని విలువ గొప్పదీ మహిమ గొప్పదీ ॥ఎలా॥
మె : భలే వున్నదీ- బల్ భలే వున్నదీ- నా మూర్ఛపోయి మదన జ్వరం
తగులు తున్నదీ రగులు తున్నదీ ॥భలే॥
డు : తామరాకుతేనా! చందనమే పూయనా
చందురినీ తిట్టుదునా? చపలలోచనా?
మె : ప్రతీ దినం యిదే సోదా? అర్ధముకాదా?
మాటలతో చంపుతావు? మనసు తెలియదా?
డు : నీ మనసు తెలుసుకున్నా నా నోరు నొక్కుకున్నా
రచన మానుకున్నా నీ సేవ చేయుచున్నా జో జో బాలా ఎందుకే గోలా
మె : దిండు తీసి కొడతా నూతిలోన పడతా
తల్లినయే యోగమింక నాకు లేదులే
డు : సరేమరీ సరాసరీ తీర్ధముపోనా
స్వాములతో సంప్రదించి తావితుతేనా
మె : సోఫాలు పులకరించె దీపాలు పలవరించె మనిషివైన నీలో
చలనమింక లేదా లే రా రా రా కౌగలించుకోరా ॥ఎలా॥
మె : ఎలావున్నదీ ఇపుడెలా ఉన్నదీ ఇల్లాలి వలపు హాయిలోని
విలువ గొప్పదీ మహిమ గొప్పదీ
డు : భలేవున్నదీ భల్ భలే వున్నదీ ఇన్నాళ్ళులేని సుఖమునేడు
తెలియుచున్నది- ఓహో తెలియుచున్నది
ఇద్దరు: అహ అహ లల్లా లల్లా...

**మంచివాడు** **ఆత్రేయ, కె.వి.మహదేవన్** **యం.రామారావు**

ప) : చూస్తా బాగా చూస్తా చేయిచూస్తా- చూసి చెబుతా
ముందు వెనుక యేముందో యెక్కడుందో యెవరికెవరి కెంతుందో
చూచి చెబుతా కోట్లు కోట్లుగా గడించి కూడబెట్టకు

చ1) : వజ్రాలుగా బంగారుగా మార్చి దాచకు
రాజ్యాంగమందు నేడు రాహువున్నాడు
రాత్రిరాత్రి కొచ్చి మొత్తం మింగిపోతాడు ॥చూస్తా॥

చ2) : ఏ ఎన్ ఆర్,ఎన్.టి.ఆర్ ఏలుతారన్నాను
వాణిశ్రీ సావిత్రికి వారసని చెప్పాను
జగ్గయ్య, జయలలిత, శోభన్‌బాబ, కృష్ణకి పద్మనాభం,
రమాప్రభ,రాజబాబుకి, దసరాబుల్లోడికి ప్రేమనగర్ నాయుడికి
ఆత్రేయ, ఆదుర్తి మహదేవన్ అందరికి ఆనాడు చెప్పింది ఈనాడు
జరుగుతూంది ఈనాడు చెప్పేది రేపు జరుగబోతుంది ॥చూస్తా॥

చ3) : వేలవేల యెకరాలకు గోలుమాలు తాతల యెస్టేటుకైన చెప్పులి టాటాలు
దిగమింగే నాయకులకు దిన గండాలు పన్నెగ వేసే పెద్దలకు వెలక్కాయలు
తాతయ్య పేరులో మనవళ్ళు పెరిగారు
మనవళ్ళు దోచింది మునిమనవళ్ళుడిగారు
అడుగుతున్న వాళ్ళింక అణిగి మణిగి వుండరు
ఆడోళ్ళే ఇకమీదట అందలాన వుంటారు
మగవాళ్ళ ఆటకట్టి మరమ్మత్తు చేస్తారు అందుకే ॥చూస్తా॥

చ4) : చిట్టి నిర్మల చేతిలో సేటు రాత రాశాడు
ఓ పండిట్ జీ మేరా హాత్ భీ దేఖియేనా దేకుతా దేకుతా
ఈనాడు చెప్పేది రేపు జరగబోతుంది
ఏమోలే అనుకుంటే మీ ఖర్మలేపొండి ॥చూస్తా॥

**ధర్మధాత** **కొసరాజు, టి.చలపతిరావు** **జయదేవ్, పి.సుశీల**

ప)డు: ఎవరివో నీ వెవరివో ఎవరివో ఎవరివో ॥ఎవరివో॥
కోరికతీర్చే కల్పతరువువో గుడిపై చెక్కినబొమ్మవో

మె : చెట్టూ చేమను కానూ చెక్కిన బొమ్మను కానే కానూ
మామూలు మనిషిని నేనూ నీలాటి మనిషిని నేనూ....

డు : నా కోసం వచ్చావా మె: ఊం!

డు : నా కోసం వచ్చావా విజయపురం రాణీ
నే జాకు పాటుకొట్టానే జబలపూరు జానీ
జానీ జాకుపాటు కొట్టానే జబలపూరు జానీ

మె : ఆహాం..ఊహూ..వయ్ ...వయ్..వయ్ ఆహా...ఊహూ... ॥ఆహాంఊహూ॥

డు : నీ ఊరుపేరు చెప్పరాదా వన్నెల రాణీ – ఓ రాణీ
నీ వూరుపేరు చెప్పరాదా వన్నెల రాణి నీ నామజపం చేస్తానే
రంగుల దొరసానీ ॥నీనామ॥
రాణీ రాణీ రాణీ రాణీ రాణీ రాణీ రాణీ రాణీ 2సార్లు
మె : అడగకురా– అడగకురా అది మాత్రం నన్నడగకురా
అసలు రహస్యం నన్నడగకురా ॥అడగకురా॥
డు : దాచాలంటే దాగదులే దాగుడు మూతలు సాగవులే
వలపుల సంకెల బిగిసేదాకా వదలను వదలను వదలనులే
ఎవరివో.... ఎవరివో........ ॥దాచాలంటే॥

**భీష్మ** **ఆరుద్ర, ఎస్.రాజేశ్వరరావు** **జమునారాణి**

ప)మె: హైలో హైలేసా– హంసకదా నాపడవ
ఉయ్యాల లూగినది– ఊగీస లాడినది
హైలో హైలేసా హంసకాదా నా పడవ
ఓహోహై– ఓహోహై, నదిలో నా రూపు–
నవనవ లాడినది,మెరిసే అందములు మిలమిల లాడినవి
వయసూ వయారమూ– పాడినవి పదే పదే ॥హైలో॥
చ1) : ఎవరో మారాజా – ఎదుట నిలిచాడు
ఏవో చూపులతో– సరసకు చేరాడు
మనసే చలించునే– మాయదారి మగాళ్ళకి ॥హైలో॥

**భీష్మ** **ఆరుద్ర, ఎస్.రాజేశ్వరరావు** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)మె: మనసులోని కోరిక– తెలుసు నీకు ప్రేమిక
డు : మనసులోని కోరిక– తెలుసు ప్రేమమాలిక
మె : ప్రియుని పటము పాడుట– వింత వింత వేడుక
డు : పడతి చేతి మహిమవలన– పటము పాడె గీతిక ॥మనసు॥
డు : చెలియ నీదు ప్రేమయే– విలువ లేని కానుక
మె : మనసుతీర హాయి హాయి మన సుధా కథానిక
ఇద్దరు: మనసులోని కోరిక తెలుసు నీకు ప్రేమిక ॥మనసు॥

**బొబ్బిలి యుద్ధము** **ఆరుద్ర** **పి.బి.శ్రీనివాస్,ఎస్.జానకి**

ప) : సేవలు చెయ్యాలే ఓ పిల్లా సేవలు చెయ్యాలే
నువు సేవలు చేస్తుంటే– చెక్కిలిమీద చిలికలువేస్తానే నే గుటకలు వేస్తానే

సేవలు చెయ్యాలా– ఓ బావా సేవలు చెయ్యాలా నువు చిటికలు వేస్తుంటే
చెంపలమీద కెంపులు మెరిసేనోయ్ నా సొంపులు ఒలికేనోయ్
కొత్త చలాకీ సోకు చూసి గుండె లూగేను

మె : కొత్త చలాకీ సోకుచూసి గుండె లూగెను
డు : మెత్తగ నీవు తాకగానే మేను పొంగేను
మె : కితకిత పెడితే దోరవయసు జలదరించేను
డు : కిలకిలలాడి లేతవయసు మురిసిపోయేను
మె : చక్కని చెలి ఎకసక్కెము లాడగ చక్కెర తీపులు
తోచునే– మది రెక్కలు రెపరెపలాడునే
డు : చక్కనివాడ వరాల సామి పక్కున నవ్విన చాలు
వలపులు మిక్కుట మయ్యేనోయ్
డు : సొగసరి మె: గడసరి
డు : కోరిక గుబ గుబలాడునే మక్కువతీర ఊహ లెన్నో మాటలాడేను
మాటలతోని మత్తు పెరిగి మైకమయ్యెను
మె : ఘాటుగప్రేమ కానుకిస్తే కలలు పండేను
డు : కమ్మని ఆశ తీరినపుడే కడుపు నిండేను

**బొబ్బిలియుద్ధం** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **స్వర్ణలత, వసంత, సత్యారావు**

ప) : ఏమయా రామయా ఇలా రావయా ఒక్కసారి నిన్నుజూస్తే వదలలేమయా
పేరుబడ్డ మీసం పులిబిడ్డలాంటి వేసం
నీకు నీవె సాటిలే నిల్పలేను మోహం
మనలోని మాటలే మన కేమి చాటులే
వయ్యారిభామలోయ్ వరసైతే చూడవోయ్

డు : అహ– ఓహో–నీకు మాకు జోడు పరాకు లేక చూడు
మాట మంతి కనిపెట్టి మసలకుంటె కీడు
గుట్టు తెలుసుకోవయా గట్టి ఘటములేవయా
సులువు చూసుకోవయో దారిదొరకు మావయో–

డు : అహ– ఒహో– సత్తువైన పిల్లా చురకత్తిలాంటి పిల్లా
మేడలోన వుండదగ్గ మెరుపులాంటి పిల్లా
వలచేనులేవయా కులికేను రావయా
అద్దంలో నీడయో– అందితే చూడయో–

**నర్తనశాల** **సముద్రాల, సుసర్ల దక్షిణామూర్తి** **లత**

ప) : శీలవతీ నీ గతీ ఈ విధిగా మారెనా
అడుగడుగునా గడువా రానీ ఆపద లెదురాయెనా

చ1) : అంతటి పాంచాల రాజు అబ్బురాల కూతురవై
భరత వంశ భూషణుడైనా పాండురాజు కోడలివై ॥శీలవతీ॥

చ2) : జగ జగాలు గెలువగ జాలు పాండు సుతుల యిల్లాలు
కీచకులా చేతుల చిక్కి దిక్కుమాలి నశించేనా ॥శీలవతీ॥

చ3) : అరివీర భయంకరులౌ గంధర్వ కుమారులారా
అవలీలగ కీచకుని హతమార్చినవీరులారా
పాండవ కులరాజ్యలక్ష్మి పాటును కనలేరా పాలింపగ రారా రారా

**పల్నాటి యుద్ధము** **ఆరుద్ర** **పి.బి.శ్రీనివాస్, ఎస్.జానకి**

ప) : తీయని తొలిరేయి– ఇది తిరిగిరాని రేయి
వేయి వేయి జన్మలకు – వెలిగె వెన్నెల రేయి

డు : లేత లేత మురిపాలే– పూలపాన్పు పరిచేను

మె : కానరాని బిడియాలే– కొంగులాగి నిలిపేను

డు : రాగమాలిక పూలడోలిక– ఊహలన్ని ఊగెనే ॥తీయని॥

మె : తెలియరాని కురులందు– తేనెమనసు కులికెను

డు : కలలుకన్న సరసాలు– కనులముందు నిలిచెను

మె : ప్రియుని కౌగిలి విరుల పందిరి కన్నెవలపు పూచేను ॥తీయని॥
నింగినుంచి నెలరాజు తొంగితొంగి చూసేను
నీటుగాడు రతిరాజు పూలకోలవేసెను
చిలిపిజాబిలి చిలుక సాహిణి మనలకలిపి నవ్వేను...... ॥తీయని॥

।

**కృష్ణ ప్రేమ** **ఆరుద్ర, పెండ్యాల** **మాధవపెద్ది సత్యం, జిక్కి**

ప) : చిలకా పలుకూలదాన హంస నడకలదాన
చినదాన చెంగున చెంగున అడగపాడగ రావేమే నేడే పున్నమి రేయి
పాడీ పంటలు కలిగి– చీకు చింతా తొలగి
పల్లెసీమ చల్లంగుంటే ప్రతిరోజు సంబరమే ॥చిలకా॥

మె : అందా చందాలమామ– అందిన చందమామ
అందెల్లో తళుకులు బెళుకులు కులుకులు
ఒలుకగ వచ్చానోయ్ హాయిా పున్నమరేయి

డు : నీ మీదే మనసాయే– నెఱజాణా వలపాయే
మె : చాలించూ సరసాలూ సరివారూ చూసేరు
డు : ఓర చూపులు చూసి– ఒయ్యార మొలకబోసి
అందాచందాలతోనే బందీచేశావే భామా ॥చిలకా॥
మె : కళ్ళల్లో చూశావు– వళ్ళంతా గరిపొడిచె
డు : ఓహో! నవ్వించీ పిలిచావూ– నాగుండె ఝల్లుమనె ॥ఒట్టు॥
మె : చిలకా గోరింకలమల్లె– చుక్క నెలవంకలమల్లె
అలూ మగలూ చేరి ఆహా! అనిపించాలి ॥అందా॥

**కృష్ణప్రేమ** **శ్రీశ్రీ, పెండ్యాల** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప) : సుధామధురము కళాలలిత మీా సమయము
డు : ఆహా! మధురము మె:రాగ తాళ సమ్మేళనవేళ ॥సుధా॥
డు : పాడెనే మలయానిలం
మె : ఆహా! ఆడెనే ప్రమదావనం పాటలతో సయ్యాటలతో ఈ జగమే
మనోహరము ॥సుధా॥
మె : రాగముల సరాగముతో నా మది నేలెను నీ మురళి
డు : అందముల పసందులతో చిందులు వేసెను నీ సరళీ నీ కులుకే లయా నిలయం
మె : నీ పలుకే సంగీత మయం
ఇద్దరు: ప్రమదగానాల ప్రణయనాట్యాల ప్రకృతి పులకించెనే ఆహోహ్॥సుధా॥
డు : పదముల ప్రాలితిని హృదయమె వేడితిని పరువపు నా వయసు మెరిసే
నా సొగసు చెలిమికలిమి నివాళిగా చేకొనుమా వనమాలీ
డు : నా హృదయవిహారిణీ నాట్యకళావిలాసినివే
ఇద్దరు: సుధామధురము కళాలలిత మీా సమయము ఆహా మధురము

**పదండి ముందుకు శ్రీశ్రీ, ఎస్.పి.కోదండపాణి,ఘంటసాల మాధవపెద్ది, కోమల**

ప) : పదండి ముందుకు పదండి తోసుకు కదం తొక్కుతూ కదలండీ
స్వరాజ్యమే మన జన్మహక్కనీ సమస్త జగతికి చాటండీ
భారత వీర ప్రజలారా! భారతవీర ప్రజలారా!
స్వరాజ్యవాదీ ధరించు ఖాదీ పరాయి సరుకులు మనకేలా
రాటమున వడకేవారే, పోరాటములోన వడకరులే ॥పదండి॥
చ1) : అహింసయే మన ఆయుధమూ– సత్యా గ్రహమే సాధనమూ
త్రివర్ణసుందర పతాకము– భారత దాస్య విమోచనము

చ2) : ప్రేమా శాంతి ధర్మం నిండిన - రామరాజ్యమే ఆశయమూ॥పదండి॥
కల్లు మానండోయ్ బాబయ్యా కళ్ళు తెరచీ సాగిరారయ్యా బాబయ్యా!
కాపురాలను కూల్చు రాకాశిరా- కన్నీళ్ళు కష్టాలు కొనితెచ్చురా
మంచితనమే చంపి- మమతలే తెగతెంపి -
మనల పశువులచేయు మహామారిరా ॥పదండి॥
చ3) : తరతరాల దురన్యాయాలకు గురియై బలియై
దారి కనరానివారీ దరిద్ర నారాయణులూ హరిజనులూ
సాటిమనిషిని దూరంచేసే జనులు మోక్షం కనలేరనుము
సమాజమంతా సమానమైతే నాడే జాతికి నవజీవనము ॥పదండి॥
చ4) : ఈ భూమి మా భూమిరా- ఇదే బంగారు మాగాణిరా
పన్నులెన్నో వేసి- పంట సిరులను దోచి మా తల్లినేలకే మమ్ము
దూరముచేయు దుష్టపరిపాలనకు స్వస్తి యీనాడే
పన్నుల నిరాకరణ ప్రారంభమాయే ॥పదండి॥

**పదండి ముందుకు** **ఆరుద్ర, ఎస్.పి.కోడండపాణి** **పిఠాపురం**

ప) : తమాషదేఖో తస్సదియ్యా - కనికట్టు సేస్తాం సూడవయ్యా
అరె మంత్రం తంత్రం మాయామర్మం మైమరపిస్తా రారా భయ్యా
చ1) : చేతిలో లాఠీ మెడలోన పట్టీ- సీమదొరగారి తలమీద టోపీ
ఘుమఘుమలా వాననలా- జేబులో హుందిర హత్తరబుడ్డి
కన్నులుమూసీ తెరిసేలోగా- టోపీలోపడ్డది సూస్కోర బుడ్డి॥తమాష॥
చ2) : తాళం పెట్టిన దర్వాజా బందు- చుట్టూ గస్తీ పకడుబందు
ఏమైనా లోపలకు దూరేదాన్కి లేదుర సందు
కాపలావాళ్ళ కన్నులుగప్పి కోన్‌కిస్కా కొట్టాడుమస్కా ॥తమాష॥

**పట్టుకుంటేలక్ష** **కొసరాజు, ఘంటసాల** **కె.వి.ఎస్.రాఘువులు, ఎస్.జానకి**

ప)డు: పట్టుకుంటె లక్ష- వచ్చింది చూస్కోలక్ష లక్ష...లక్ష...లక్ష....లక్ష!
దేవుడు దయచూపి మనకు పెట్టాడే భిక్షా.....
మె : పట్టుకుంటె లక్ష.... ఏమిటి ఆ లక్ష....?లక్ష...లక్ష....లక్ష....!
ఆశకు పోయిన వాళ్ళకు పడకపోదు శిక్షా.....!
డు : పట్టుకుంటె లక్ష...... మె: ఏమిటి ఆ లక్ష.....?
చ1డు: కావలసినవాణ్నిపోయి పట్టుకొస్తాను రావలసిన డబ్బు లక్ష కొట్టుకొస్తాను
మె : తినవలసిన దెబ్బలన్ని తినివస్తావూ తెల్లమొగం వేసుకొని తిరిగొస్తావూ

డు : పట్టుకుంటె లక్ష..... మె: ఏమిటి ఆ లక్ష....?
డు : లక్షా.....! లక్షా...!లక్షా....!!!
చ2) : డిటెక్టీవు పుస్తకాల తిరగేశానే జేమ్సుబాండు పిక్చర్లన్నీ చూసేశానే
మె : అంతవాడివని చెబితే తెలుస్తున్నదీ డబ్బుతెచ్చినపుడు సరుకు తేలిపోతదీ
డు : అంతవాడివని చెబితే తెలుస్తున్నదీ డబ్బు తెచ్చినపుడు సరుకు తేలిపోతదీ
డు : పట్టుకుంటె లక్ష.....! మె: ఏమిటి ఆ లక్షా...?
డు : లక్షా....లక్షా...? లక్షా......!!!!
చ3) : ఆ డబ్బుతో నగలు నీకు చేయిస్తానే కొత్త కొత్త కోకలెన్నో కొనిపెడతానే
మె : నీ కోకల రైకల కోసం కూకుంటాలే వట్టి చేతులతో వస్తే వడ్డిస్తాలే
డు : పట్టుకుంటె లక్ష.... మె: ఏమిటి ఆ లక్ష.....?
డు : లక్షా...... లక్షా.....!! లక్షా.....!!!!

**పెళ్ళిమీద పెళ్ళి జి.కృష్ణమూర్తి, రాజన్- నాగేంద్ర పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)మె: కనులను కలిపీ కలతను నిలిపీ కదిలెదనంటే కుదరదులే
బాసలు వేసి మోసము జేసి పోయెదనంటే పదలనులే ॥కనులను॥
డు : వాలుచూపులా గాలాలా తూలి వలపువలలో వ్రాలా
కాలికి బంధాలేలా
మె : దారి కాచినను జూచావూ దాచుకున్న మది దోచావూదాగి దాగి పోలేవూ
డు : ఉరుల జేరెనే దొరికపోతినే- పారిపోవలెనే ॥కనులను॥
మె : ఊసులతో ఊరించావూ ఆశలతో అలరించావూ దాసిచేసి పోలేవూ
డు : నీవు నేననే వాదాలూ పూవుతావితో సరిపోలూ లేవు మనలో బేధాలూ
మె : చాలుచాలులే మాటలేలలే మాయలన్ని తేలే
ఇద్దరు: కనులను కలిపి కలతను నిలిపికదిలెదనంటే కుదరదులే

**పాపకోసం ఆత్రేయ, పెండ్యాల ఘంటసాల, మాధవపెద్ది, రాఘవులు**

ప) : రాముడెందుకు పుట్టాడు- మంచికోసం
రహీమెందుకు వున్నాడు -మనిషి కోసం
జీససెందుకు శిలువెక్కాడు- మనసు కోసం
అసలు దేవుడెందుకు వున్నాడు

చ1) : ఆ దేవుడెందుకు వున్నాడు ఈ దేవుడెందుకు వచ్చాడు
మంచికోసం మనకోసం మంచి కోసం మన కోసం

పాముకు స్వామిని ఒకటిగ చూసే పసి పాపాయీ మనసులో
కల్మష మెరుగని కళ్ళల్లో కన్నీళ్ళు తుడిచే కనికరంలో ॥ఆ దేవుడు॥
చ2) : మనుషులుగానే పుట్టాము మాయాన ఏదో అయినాము
మతితో మనసును చంపాము మన పుట్టుకెందుకో మరిచాము
హేయ్ అల్లా!! ॥ దేవుడు॥
చ3) : కారు చీకటిలో మిణుగురుగా కత్తెరెండలో చలివేందరగా
భగవంతుడు వస్తాడు మన చెంతకు వస్తాడు మనిషిని తనంత చేస్తాడు
తానందుకే మనిషిగ పుడతాడు హేయ్ హేయ్ హేయ్ హేయ్ ॥ఆ దేవుడు॥

**పాపకోసం** **ఆత్రేయ, పెండ్యాల** **పి.సుశీల**

ప) : కొండలపైన కోనలలోన గోగులు పూచే జాబిలీ – నీ
వెండి చలువతో బండలు కూడా వెన్న ముద్దలవుతాయీ ॥కొండ॥
చ1) : మామవు నీవని మంచివాడవని పసిడి గిన్నెలో పాలే కలవని 2సార్లు
నమ్మిన పాపను నవ్వించు–నీ నల్లని మచ్చను మరిపించు ॥కొండ॥
చ2) : మాపు మాపు చీకటి పెంచీ తరిగిన రోజులు రానీకూ2సార్లు॥కొండ॥
పాపకోసం నీలో పెరిగిన పండు వెన్నెల పోనీకు ॥కొండ॥

**జైజవాన్** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **పిఠాపురం**

ప) : ఏమి జన్మము– ఏమి జీవనము ఓ మాయఘటమా
ఇకనైనా తెలుసుకో నిజము ॥ఏమి॥
చ1) : ముసిముసి నవ్వుల విషం కక్కుతూ మేడిపండువలె కనబడతారు
డబ్బుకోసం గడ్డి మేయుచు బిడ్డలసుఖమే చూడరువారు
పైనయముడు కని బెడుతున్నాడు పళ్ళురాల గొట్టేస్తాడు ॥ఏమి॥
చ2) : పదవులకోసం రంగులు మార్చి పెత్తనం చెలాయించే వాళ్ళను
స్వార్థంకోసం మిత్రులనైనా చల్లగగొంతులు కోసేవాళ్ళను
ప్రజలు నెత్తిపై మొట్టకపోరు గుట్టువీధిలో పెట్టకపోరు ॥ఏమి॥
చ3) : హిరణ్యకశిపుడు ఎదురేలేదని విర్రవీగి అపుడేమైనాడు?
నరశింహుడు తన భక్తుని కోసం అవతరించి హత మార్చాడు
అయిన వాళ్ళ హింసించేవాడు అడ్రసు తెలియక పోతాడు ॥ఏమి॥
చ4) : మూడునాళ్ళ ఈ ముచ్చటకోసం మురిసి మురిసి నీ వెగిరిపడేవు
బిరుదులు ఆస్తులు శాశ్వతమనుకొని పిచ్చిభ్రమలో పడిపొయ్యేవు
కాటికి కాళ్ళు చాచినప్పుడు కన్నకొడుకులే గతియౌతారు ॥ఏమి॥

**భువనసుందరి కథ** **కొసరాజు, ఘంటసాల** **ఎల్.ఆర్.ఈశ్వరి, రాఘవులు,రమణ**

ప) : దేశ దేశముల తిరిగేవాళ్ళ మయ్యా,.... మారాజుల్లారా
దిగులు ఎరగక బతికే వాళ్ళమయా ॥దేశదేశ॥
సోలో: ఒక ఊరన్నది లేనేలేదు.... ఒక చోటన్నది నికరం లేదు అరెరెరె..బలె
కోరస్: ఒళ్ళు అమ్ముకొని మనసు చంపుకొని ఒకరికి లొంగే పనేమిలేదు ॥దేశ॥
సోలో: దేవుడిచ్చినా సొగసు వున్నది మిడిసి పడేటి వయసు వున్నది
కోరస్: ఒక్కసారి యిటూచూపు మలిపితే వదలలేని వయ్యారమున్నది ॥దేశ॥
సోలో: ఆటలాడి మురిపిస్తామయ్యా పాటబాడి మెప్పిస్తామయ్యా
నడిబజారులో సవాలుచేసి.... సైఁసైఁ సెబాసురా అనిపిస్తామయ్యా ॥దేశ॥

**నిండుదంపతులు** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : నీటి చాటున సొగసు– దాచుకుందామంటే
గడసరి అలవచ్చీ– ఒడలంతా తడిమింది
అమ్మమ్మమ్మో చక్కలిగింత ఏమైపోతానో నేనింక

చ1) : ఆ మబ్బు అదోలా చూసింది నన్ను ఈ కోన నాపైన వేసింది కన్ను
ఆ మబ్బూ– ఈకోనా– కసిబూనె నాపైన ఇలాగే నేనుంటే ఏమౌనో ఇకపైన
నా నీడ నన్నే చూసింది– చూసి నడుమేదే నీ కని ఆడిగింది
నా వయసు లోలో నవ్వింది – నవ్వి నీ జంటా ఎవరని అడిగింది
ఏమని పలుకను– ఎవరని తెలుపను ఎగిసిపడే మనసుకే ఆ సంగతి తెలుసును

**ఆంధ్రమహావిష్ణు** **పింగళి, పెండ్యాల** **ఎస్.జానకి**

ప) : వల్లభా ! ప్రియ వల్లభా! వల్లభా ప్రియ వల్లభా నాలో వలెనే నీలోనూ
జిలిబిలి వూహలు సాగేనా కలవరములు చెలరేగేనా ॥వల్లభా॥
చ1) : అపుడే విరిసిన పూవులలో గుప్పుమనే పరిమళమువలె
బుగ్గల కావిరి తగిలేనా సిగ్గులు సెగలై చెలగేనా ॥వల్లభా॥
చ2) : చంద్రుని చూసిన సంద్రంలో సందడి చేసే అలలవలె
కొల్లగ మమతలు లేచేనా చల్లగ వలపులు వీచేనా ॥వల్లభా॥

**ఆంధ్రమహావిష్ణు** **పెండ్యాల, పింగళినాగేంద్రరావు** **మాధవపెద్దిసత్య, వసంత**

ప)డు: మోహన రమణుడ ముద్దుగ వస్తిని తలుపు తీయవే భామా
నను కళ్ళ జూడవే లేమా ॥మోహన॥
మె : విసిగి విసిగి నా హృదయ కవాటము డు: ఆఁ

మె : విసిగి విసిగి నా హృదయ కవాటము ఎపుడో మూత బడెనోయీ
అది ఇపుడు తెరువ రాదోయీ
డు : ప్రేమయనే తిరుతాళము చెవితో మె: ఆఁ ఆఁ
డు : ప్రేమయనే తిరుతాళము చెవితో తెరువవచ్చునే భామా
ఈ తెరుపు చూడవే లేమా
మె : నే వచ్చిన పని అదే యైనా నీ వుపదేశము వలదోయీ
నీ తెలివికి నీకు శలవోయీ
డు : వలపూ వగలూ బరువుగ తెస్తిని తలుపు తీయవే భామా
ఆ విలువ తెలియనే లేమా
మె : వలపూ వగలూ వాకిలిలోనే ఒలక బోసి పోవోయీ
నీ విలువ తెలిసె లేవోయీ
డు : పోయెద కాశికి పోయిన రానిక తలపు తెలియవే లేమా
మె : వేయని తలుపే తీయ మనేవూ ఎంతటి రసికుడవోయీ
నీ కింత తెలివి ఎటదోయీ

**అదృష్ట జాతకుడు** **కొసరాజు,టి.చలపతిరావు** **మాధవపెద్ది సత్యం**

ప) : అప్పులు చెయ్యకురా– నరుడా తిప్పలు తప్పవురా– నరుడా
తిప్పలు తప్పవురా గొప్పలకోసం అప్పులు చేస్తే
చిప్పచేతికి వచ్చును గదరా ॥అప్పులు॥
చ1) : అప్పులుచేసే హరిశ్చంద్రుడు ఆలుబిడ్డలను అమ్మెను గదరా
అప్పులు తీరక రామదాసుడు బందిఖాన పాలయ్యెను గదరా ॥అప్పులు॥
చ2) : పెళ్ళికోసమై వెంకటేశ్వరుడు కుబేరుణ్ణి అప్పడిగెను గదరా
వడ్డీ బాధతో దిక్కు తోచక కొండలెక్కి కూర్చుండెను గదరా॥అప్పులు॥
చ3) : అప్పంటే అది నిప్పులాంటిదీ అంటుకుంటే అది వదలనంటదీ
అప్పు ఇచ్చినా, అప్పు తెచ్చినా ఇద్దరి చేతులు కాలును గదరా ॥అప్పులు॥

**పవిత్ర హృదయాలు** **సి.నారాయణరెడ్డి, టి.చలపతిరావు** **ఎస్.జానకి**

సాకీ : శ్రీ వేంకటేశ్వరా శిఖరాగ్రవాసా ఆశ్రితమందార! హే శ్రీనివాసా హేశ్రీనివాసా
ప) : శరణన్నవారిని కరుణించే తిరుమలవాసా! జగదీశా
చల్లని నీచూపే చాలును స్వామీ సురుచిర మందార దరహాసా
తిరుమలవాసా జగదీశా
చ1) : అందరు నీ కనుపాపలెకాదా ఈ దీనులపై నీ దయరాదా?

ఇలవేలుపువై వెలసినదేవా ఈ యింటి చీకటి తొలగించరావా
తిరుమలవాసా! జగదీశా ॥శరణన్న॥

చ2) : ఏ సిరులూ కోరి నిను కొలువలేదు ఏ వరములు మేము ఆశించలేదు
కలతలు కనరాని కన్నీరులేని బ్రతుకుంటేచాలు అదేపదివేలు
తిరుమలవాసా! జగదీశా ॥శరణన్న॥

**పవిత్రహృదయాలు సి.నారాయణరెడ్డి, టి.చలపతిరావు వినోద్‌కుమార్**

ప) : మనసే మనిషికీ తీయని వరమూ మనసులేని బ్రతుకే
తీరని శాపమూ తీరని శాపమూ ॥మనసే॥

చ1) : నిట్టూర్పుల సుడిగాలి విరిసినా కన్నీటి జడివాన కురిసినా
విధి నెదిరించి మనిషి నిలవాలి అందుకె మనిషికీ
నిండుమనసు కావాలి నిండు మనసు కావాలి ॥మనసే॥

చ2) : పక్షుల కుంటాయా పరీక్షలూ రాళ్ళకు పడతాయా శిక్షలూ
మనిషి అన్నవాడికే శిక్షలూ పరీక్షలూ అందుకే మనిషికీ
నిండుమనసు కావాలి నిండుమనసు కావాలి ॥మనసే॥

చ3) : లోకులు కాకులై పొడిచినా కాలం నిప్పులే చెరిగినా
చిరునవ్వే తోడుగా జీవించగలగాలి అందుకే మనిషికీ
నిండుమనసు కావాలి నిండుమనసు కావాలి ॥మనసే॥

**ఇల్లుఇల్లాలు కొడకండ్ల అప్పలాచార్య, కె.వి.మహదేవన్ ఎస్.జానకి,రాజబాబు**

ప)మె: వినరా సూరమ్మ కూతురు మొగుడా విషయమ్ము
చెబుతాను అసలు విషయమ్ము చెబుతాను

డు : చెప్పుమలీ

మె : కారు మబ్బులు కమ్మేవేళా కాకులు గూటికి చేరేవేళా

డు : కా...కా మె: చందమామ తొంగిచూసేవేళా సన్నజాజులూ పూసేవేళా

డు : ఆహా. ఓహో మె: ఒంటిగ నేను ఇంట్లోఉంటే ఉయ్యాల ఎక్కి
వూగుతువుంటే లాలి లాలి లాలి లాలి లాలిలో డు: ఏం జలిగింది

మె : తలుపు కిర్రున చప్పుడైనదీ గుండె ఝల్లునా కొట్టుకున్నదీ మెల్ల
మెల్లగా కళ్ళు తెరచి నే వచ్చినదెవరో చూశాను

డు : ఎవలాలు మె: నల్లనివాడు గుంటకన్నులవాడు గుబురు మీసాలవాడూ

మె : అయ్యబాబోయ్ మె: ఆరడుగుల పొడుగువాడు ముద్దులిమ్మని
నన్నుఅడిగినాడు డు: ఏయ్ వాణ్ణి నేనలికేత్తాను

మె : నేనివ్వనే నివ్వరానివ్వంటూ మొఖము దాచుకున్నా పోనివ్వ
పోనివ్వ ముద్దివ్వమంటూ జడను లాగినాడూ అమ్మా-నాన్నా
అమ్మా, నాన్నా కాపాడమంటూ అల్లాడిపోయానూ అయినా కాని
వదలక నన్ను ఒడిసి పట్టినాడు అంతలో వచ్చింది
డు : ఏమిటి మూల్చా మె: కాదూ మా అమ్మ డు: ఏమందీ
మె : వెళ్ళవే నా తల్లి వెళ్ళవే అమ్మా ముద్దిలిస్తే నీకు డబ్బులిస్తాడు
మంచి బట్టలిస్తాడు అని ముందుకుతోసింది
డు : ఆ- అది తల్లా కాదు లాక్షసి, పిచాచి, దయ్యాం తల్వాతేమయిందో చెప్పమ్మ
మె : తప్పనిసరియై వెళ్ళాను సిగ్గుపడుతునిలుచున్నాను
మె : గదిలో కెత్తుకుపోయాడు కథలూ కబుర్లు చెప్పాడు తన దుప్పటిలో చోటిచ్చాడు
డు : ఛీ, కులతా పాపాత్ములాలా నువు నాకొద్దు పో వాడిదగ్గలికే పో
మె : అంతకోపం ఎందుకయ్యా అపుడు నా వయసైదయ్యా
డు : ఏమితీ అప్పుడు నీకైదేళ్ళా మె: ఆ వచ్చినదీ మా తాతయ్యా తాతయ్యా
డు : తాతయ్యా, మలి చెప్పవే తాతయ్య మె: తకదియ్య
డు : తాతయ్యా నేను ఎవలో ననుకున్నాను తాతయ్యా కొంప ముంచేసాడు

**పగసాధిస్తా అప్పలాచార్య, సత్యం పిఠాపురం, స్వర్ణలత, వసంత**

ప) : ఓ... మైడార్లింగ్ నన్ను విడచీ పోతున్నావా ఆచారి బావా! అందాల బావా!! ॥నన్ను॥
డు : మిన్ను విరిగి కూలినా ఆ సూర్య చంద్రులు రాలినా తాయారు
భోరున ఏడ్చిన నా వీపు ధమ ధమ మ్రోగినా
మె : నన్నూ విడచీ కదలకురా వదలకురా
డు : ఉహు మె: నిజమా డు: నిజమే
డు : ప్రేమ ఇలా, ఉండాలీ జీవితమే పండాలీ పగలూ
రాత్రి ఏకం కావాలీ ఓఓఓఓ ఏకం కావాలీ
మె : ఏయ్ ఎక్కడికి ఎక్కడికి ఎక్కడికి ఎక్కడికి ఎక్కడికి ఎళ్తావ్‌రా!
ఎక్కడికి వెళ్తావ్‌రా టక్కరి మామయ్యా
మె : అరడజను పిల్లల్ని పుట్టించావోయ్ వద్దంటూ డు: తందానా
మె : ఆచారమంతా మంటగలిపావోయ్ కాదంటూ డు: తందానా
మె : పెళ్ళాం పిల్లల్ని మోసం చేసీ దొరసాని పిల్లతో లేచి పోతావా సైల అంటూ
మె : షటప్! డోంట్ టాక్ నాన్సెన్సు ఏమిటీ న్యూసెన్సు యూ తాయారమ్మా! అలల్లాలా
డు : పులిహోరైతే తింటావ్ గానీ ప్రేమలో నైసూ నీకేం తెలుసూ?

మె : దీనికేం తెలుసూ? డు: నీకే తెలుసూ?
డు : విడాకు లిచ్చే దీనితోనే వెళ్ళి పోతానే వెళ్ళి పోతానే
మె : ఆc! నువ్వూ కదిలావంటే కాళీరూపం చూపిస్తా,
నోరు మెదిపావంటే కరకర నమిలీ మింగేస్తా
డు : Laugh ఇంక నేనూ భయపడ బోనూ దీన్ని విడిచీ నీతో రానూ
మోటు బాడీ నాటు లేడీ వెళ్ళిపో– ఇక వెళ్ళిపో రానుపో– నే
రానుపో హేయ్ వెళ్ళిపో ఇక వెళ్ళిపో రానుపో నే రానుపో
డు : ఆc! మె: ఊc! డు: ఆc! మె: ఊc!

**కథానాయకురాలు** **ఏల్చూరి సుబ్రహ్మణ్యం, ఎ.ఎ.రాజ్‌ఘంటసాల, & పార్టీ**

ప) : కష్టజీవి గుండెలోన మండు వాడే దేవుడు
కన్నులుండీ చూడలేని మోడు కాడు దేవుడూ

చ1) : అదిగదిగో చూడు చూడు పుడమి ఒడిని పెరిగే సీత
రేపటి స్వేచ్ఛా జీవన లతను పెద్ద చేయ ధీర ఉదయారుణ తార ॥అమ్మా॥

చ2) : చదువులేని వాడలోన బడినే గుడిగా చేసెను
మాయా మర్మంలేని మానవుని దేవునిగా చేసెను ॥అమ్మా॥

చ3) : మర చక్రపు కదను భరించి కండలు కరిగే శ్రమజీవులను
ఒక మాటగ పలికించెను ఒక త్రాటిన నడిపించెను ॥అమ్మా॥

చ4) : గుడ్డివారి నోళ్ళను కొట్టే మూర్ఖుల మనసులు మార్చెను
బాధకు విరుగుడు త్రాగుడుకాదు గృహ జీవనమే సుఖమనెను ॥అమ్మా॥

**గండర గండడు** **జి.కె.మూర్తి, ఎస్.పి.కోదండపాణి పిఠాపురం, విజయలక్ష్మి కన్నారావు**

పమె: లేనిపోని సాకులు చెప్పి లేచి పోతా వెందుకు రారా లేత
వయసు చిందులేసే లేడి కన్నులు నిన్నే కోరెనురా ॥లేనిపోని॥
డు : రంగేళి రవ్వవనే సంగతి తెలిసిందీ సయ్యాట లాడంగ సమయం
ముందుందీ ఓర్పును చూపాలే కోర్కెలు ఆపాలే అందాక ఆగితే
రోజూ తిరణాలే – రోజూ తిరణాలే
మె : గోరంట పొదలోన గోరంక కూసిందీ తూరీగ వాలుననే తంగేడు
పూసింది ఆ బాస తెలుసుకో అలాగె కలుసుకో అరడి
చెయ్యకురా గారడీల రాయడా ॥లేనిపోని॥
మె : అరముగ్గిన పండూ అరచేత ఉంచుకుని ఏరా దిక్కులు చూస్తూ ఏడుస్తా వెందుకనీ

డు : బుద్ధిమాలి బ్రహ్మన్న యిద్దరిని కలిపాడు వొద్దు వొద్దు పొమ్మన్న
వొదలకుందీ నీగోడు మె: రమ్మన్నా డు: రానన్నా
మె : ఏమన్నా వదలనురా ॥లేనిపోని॥

**శభాష్ సత్యం కొసరాజు, విజయాకృష్ణమూర్తి రాఘవన్, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)డు: యిటు రావె రావె బంగారు చిలకమ్మా ఒక్క మాటుంది
మూటదంచి పలకవమ్మా లంగారి బంగారి లచ్చి
మె : ఓయ్ వస్తా వస్తా వుండు టిప్పు టాప్పయ్యా
నాతో సరసమాడ వీపు కాస్త చదునయ్యా రంగారి సింగారి రాజా ॥రావే॥
డు : తలబిరుసేలా! నిలువుము బాలా ఎరుగని వాడనా యీ బిగువేలా
మె : వయ్యారి చిన్నోడా ఒంటూపిరున్నోడా
యేళా పాళా చూడ కయేందీ పీడా ॥రావే॥
డు : ఒంటిగ సమయం చిక్కెను నాకూ ఓ వగలాడీ కాదనబోకూ
మె : మావోళ్ళు చూస్తేనూ వాడంత గోలేనూ-
వచనం: రామారావు సినిమాకో నాగేశ్వరరావు సినిమాకో
రెండో ఆట సినీమాకు రమ్మంటానూ... ॥రావేరావే॥
డు : యిటు రావె రావె- ఒయ్ వస్తా వస్తా.....

**తాళిబొట్టు ఆత్రేయ, కె.వి.మహదేవన్ ఘంటసాల, పి.సుశీల**

ప) : ఎవరన్నారు నువు మగవాడివని నేనంటాను నా పగవాడివని
అవునంటావా... కాదంటావా? ఎవరన్నారు నిన్నాడదానివని
నేనంటాను నువ్వు ఈడదానివని
చ1) : అవు నంటావా.... కాదంటావా? ఎక్కడ దానివో ఇక్కడికొస్తే
ఏడదానివో అనుకున్నా దేవలోకపు సొగసులు తెస్తే ఆడదానివే
నువ్వన్నా తెచ్చినదంతా నీకే యిచ్చీ ఈడదాన్ని నేనన్నా
నీతోడు నాకు నీతోడు చాలనీ నీ నీడగనే ఉంటున్నా॥అవునంటావా॥
చ2) : నిలవేసే నీ మగసిరి చూచి ఔరా౦ మగవాడనుకున్నా
నిలువునదోచే గడుసు తనానికి అమ్మో పగవాడనుకున్నా
పగవాడైనా బందీచేసే పడుచు దనానికి బానిసనైనా
బ్రతుకంతా నీ బాసట నేనని బాసే నీకూ చేస్తున్నా ॥అవునంటావా॥
చ3) : పువ్వులవాడి పున్నమివేడి నీలో నేను చూస్తున్నా
పూర్వ జన్మల పుణ్యం పండిన పంటనునేడే కంటున్నా

నువ్వూ నేనుఇలాగె ఉంటాం– లోకం వున్నా లేకున్నా
నూటికి కోటికి మనమే జంట– నిన్న నేడు రేపైనా అహహా–
ఓహోహో ........

**అప్పగింతలు** **బి.గోపాలం** **పిఠాపురం, జిక్కి**

ప) : పచ్చపచ్చనితోట, చిన్నారి చిలుకా పాడుకుందామె పాట,
చక్కని ఒక్క జాయింటు పాట

మె : బస్తీ వేషాలు చాలు ఓ బావ పరువె మనకు పదివేలు

డు : పల్లెటూరి సిగ్గునీది మైడియర్ బస్తీ ఫేషన్నాదిఓ
అదీ ఇదీ కలిసిందా అదే ఘాటైన ప్రేమ....

మె : ఆగవయ్యా ఆగు ఆరాట పడితేను కాదా అలా ఇలా అందనిదీ అంతు
చిక్కనిదీ అమ్మాయి సొగసు అది అందుకో లేవు

డు : జారి జారి పోకు బుల్ బుల్ బలే మజా దాచాను నీకు
ఓ... కులాసాగా తోటంతా ఘుమ ఘుమ లాడిద్దాం....

మె : మానాన్న చూశాడంటే నీ వొళ్ళు రాండోళ్ళమోత
ఆ రగడ చూళ్ళేక ఛస్తాను చీమంత నా గుండె ఢామ్మని పగిలేను...

డు : మీ నాన్న కంసు డయితేను నను బాలకృష్ణుడనుకో భామా సత్యభామోయ్
అటో ఇటో తేల్చి భూ భారమే తీర్తునే

మె : పోరు నష్టం కాదా ఓ దేవా? పొందులాభం మనకోయ్ బావా
నిన్ను విడిచి నే నుండలేను నన్నువిడచి నీ వుండగలవా

ఇద్దరు: బలేహోయి హోయిగా తీయ తీయగా జాయింటుగా ఆడిపాడితేలిపోదాం

**గుండెలు తీసిన మొనగాడు** **వీటూరి, సత్యం** **ఎస్.జానకి**

ప) : ఆరని జ్వాలా నా తాపమూ సుడిగాలి జోలా నా గానమూ
పోదాము రారా మరో లోకము– ఓ ప్రియా, నా అన్నవారు నా కెవ్వరూ
లేరు దరిచేరాలి నీవైనా.... నిదురే రాదు నా తమి తీరలేదు
భ్రమపోలేదు నీ పైనా మోహమే ఆగదు– దాహమే తీరదు
నువు రాకుంటే నా వలపే ఆరదు– తీరదు– మారదు ॥ఆరని॥

చ2) : వేదన గీతం, పెను జలపాతం చెలరేగేను లోలోనా కాలమే మీరినా
లోకమే మారినా నిను కనలేక నా బ్రతుకు మారునా, మారునా, మారనా

**మామకు తగ్గ కోడలు** **శ్రీ దాశరథి, ఎస్.రాజేశ్వరరావు ఘంటసాల, పి.సుశీల**

సాకి : కనులు మూసుకొని– మనసు దాచుకొని కనుల ముందుగల
చెలిని మరతువా కైలాసపతీ కైలాసపతీ

ప) : వలపే విరిసేనులే నిలిపితిని నిన్నే నాలో నా స్వామి వలపే విరిసేనులే
మదనా దయచూపవా బిరాన నవ్వుల శరాలునాటిమరులు
గొలుపరాలేవా స్వామికి వలపు తెలుపలేవా మదనా దయచూపవా
డు : వలపే విరిసేనులే నిలిపితిని నిన్నే నాలో నారాణీ వలపే విరిసేనులే
డు : గలగలలాడే సెలయేటిలోన– జలకా లాడాలి
సరసనచేరీ సరసాల తేలీ స్వర్గము చూడాలి
మె : ఆదిదంపతుల అనురాగాలు స్వర్గముచూడాలి మన ఇరువురిలో వెలగాలి
డు : ఆహా...హా...హా....
మె : ఒకే మనసుగా– ఒకే మమతగా కలకాలమిలా నిలవాలి – ఆహా హాహా
ఇద్దరు: వలపే విరిసేనులే నిలిపితిని నిన్నే నాలో నారాణీ వలపే విరిసేనులే

**చుట్టరికాలు** **కొసరాజు, ఘంటసాల పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)మె: యేమిటో డు: ఎందుకో
మె : యేమిటో యీ వింత యెందుకోయీ పులకింత
డు : ఏమిటో యీ వింత యెందుకో యీ పులకింత
పరువంపొంగే తరుణంలో తరుణి మనసులో గిలిగింత
మె : వలపులు విరిసే సమయంలో చేయి తాకితే పులకింత.... పులకింత
డు : నీవూ నేనూ కలిసినవేళా భువికి స్వర్గమే దిగిరావాలి
మె : ఆశలు గొలిపే నీ కౌగిలిలో హాయిగా ఊయెల ఊగాలి..ఊగాలి
డు : చీకటినైనా వెన్నెలనైనా చిరునవ్వులలో మెలగాలి
మె : కలకాలం మనప్రేమలు నిలవాలి
తల్లి గౌతమీ చల్లగ చూడాలి... చల్లగ చూడాలి....

**ముందడుగు** **ఆత్రేయ, కె.వి.మహదేవన్**

ప) : అప్పన్నాతన్నామన్నా మరోరిభైరన్నా హక్కులుకోరే చక్కన్నా
నీ బాధ్యత లెరుగు బయ్యన్నా ॥అప్పన్నా॥

చ1) : బోనసుకోసం పోరాడాలని సంఘం పెడతావ్ ఛాతీ తడతావ్,
బాగుందికానీ పరిశ్రమించీ భారతదేశం భాగ్యం పెంచాలనుకోలేం॥అప్పన్నా॥

చ2) : జనతారైల్లో జాగాకోసం లడాయికైనా తయారు అవుతావ్
పొగతాగొద్దని బోర్డుకట్టితే పోరాపుస్కీ అనుకుంటావ్ ॥అప్పన్నా॥
చ3) : కట్టుబాట్లను కాదనకన్నా కృషిలేకుంటే ఖుషీలు సున్నా
విచ్చలవిడిగా రెచ్చిపోయినా ఎవరికివారే యమునాతీరే ॥అప్పన్నా॥

**తారాశశాంకము** **కొసరాజు, టి.వి.రాజు పిఠాపురం, స్వర్ణలత, మాధవపెద్ది**

ప)మె: ఏంచేస్తావోయ్ లంబయ్యా ఎగిరి పడకురా జంబయ్యా
డు : ఏంచేస్తామో చూస్తావూ మె: అహఁ!
డు : అపుడే దారికి వస్తావూ ఇద్దరు: నీ వపుడే దారికి వస్తావూ!
మె : ఆ! ఏం చేస్తావోయ్ లంబయ్యా ఎగిరి పడకురా జంబయ్యా
డు : చూచాలే మీ అవతారం బైటపడెను మీబండారం
ఇద్దరు: అహ తెలివైందేరా!
మె : చూశాలే మీ అవతారం బైటపడెను మీ బండారం
డు : మొనగాడి తనం చూపిస్తాం డు: తెలుసా డు: మొనగాడి తనం చూపిస్తాం
డు : అనుమానమ్మును తీరుస్తాం ఇద్దరు: నీ అభిమానమ్మును సాధిస్తాం
మె : ఆఁ.... ఏం చేస్తావోయ్ లంబయ్యా ఎగిరి పడకురా జంబయ్యా
మె : చూపుల గుర్రా లివియండి కోతలు మాత్రం హెచ్చుండి
ఇద్దరు: ఎహ! మమ్మల్నే? మె: చూపులగుర్రా లివియండి కోతలు మాత్రం హెచ్చుండి!
డు : చిక్కులు పెట్టే చిలిపి గుర్రముకు డు: కక్కుల కళ్ళెం వేయిస్తాం
ఇద్దరు: తై తక్కిట, తకతై ఆడిస్తాం
మె : ఏం చేస్తావోయ్ లంబయ్యా ఎగిరి పడకురా జంబయ్యా
ఆగవయ్యా దేవయ్యా వచ్చినదారినే పోవయ్యా
డు : మాటలతోటి కదలములే డు: ఏయ్ ఏమైనా నిను వదలములే
ఇద్దరు: ఔనన్నదాకా నిను వదలములే
మె : ఆఁ ఏం చేస్తావోయ్ లంబయ్యా! ఎగిరి పడకురా జంబయ్యా॥ఏం చేస్తాం॥

**భలేఅమ్మాయిలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు,ఎస్.హనుమంతరావు ఘంటసాల, పి.లీల**

ప)మె: మది వుయ్యాలలూగే నవభావాలేవో రేగే
మనసానందమానందమాయెనహో ॥మది॥
డు : ప్రేమతో గగన వీధులలో హాయిగా ఎగిరి పోవుదమా ॥మది॥
మె : తీయని కోరికలూరెను నాలో తెలియదు కారణమేమో తీయని కోరిక
లూరెనునాలో తెలియదు కారణమేమో ప్రేమయిదేనా ప్రణయమిదేనా

ప్రణయమిదేనా ప్రేమయిదేనా ప్రణయమిదేనా ప్రణయమిదేనా ॥మది॥
డు : చిన్నతనమేలా సిగ్గుపడనేలా మన్నల నెందుకు మనలోన
చిన్నతనమేలా- సిగ్గు పడనేల మన్నలనెందుకు మనలోన
మె : ప్రేమలో కరగిపోవుదమా- బేదమే మరచిపోవుదమా
ప్రేమలో కరగిపోవుదమా భేదమే మరచిపోవుదమా ॥మది॥
డు : ఓ చెలియా మన జీవితమంతా వున్నమి వెన్నెలకాదా
ఓ చెలియా మనజీవితమంతా పున్నమి వెన్నెలకాదా
మె : రేయి పవలునే నిను మురిపించి - నిను వలపించి ప్రేమజగానికి కొనిపోనా
ఇద్దరు: మది పుయ్యలలూగె- నవభావాలేవో రేగే
మానసమానంద మాయెనహో ॥మది॥

**చెరపకురా చెడేవు** **కొసరాజు, ఘంటసాల** **ఘంటసాల, రాణి**

ప)డు: ప్రేమో...ప్రేమో... ప్రేమ మె: రామ...రామ...రామ....
డు : ప్రేమో....ప్రేమో...ప్రేమ మె: రామ...రామ....రామ....
డు : ఏడుజన్మలెత్తానే నీకై ఏడుస్తూ పడి చచ్చానే
ఏడుజన్మ లెత్తానే నీకై ఏడుస్తూ పడి చచ్చానే ప్రేమో...ప్రేమో...ప్రేమ
మె : రామ...రామ...రామ... డు: మొదటి జన్మలో మజ్నూనె
"లైలా- లైలా" అంటూ... ప్రాణం వదిలానె... ఎడారిలో ప్రాణం వదిలానే
డు : ఏమిటీ అదినువ్వేనా ఆం వినుమరి వేరే జన్మలో సలీమునె
"అనార్- అనార్" అంటూ సమాధిపైబడి ఏడ్చానే సమాధిపైబడి ఏడ్చానే
మె : అవునవును.... ఏడ్చావన్నారు, విన్నా-
డు : అంతేనా!.... యింకా వుంది వెనుకజన్మలో దేవదాసునే "పారూ పారూ"
అంటూ మరణించానె.... నే మరణించానే పారూ- పారూ అంటూ నే మరణించానె
మె : మరణించావా!... మళ్ళీ మరణించావా! చెప్పకు చెప్పకు.... నే వినలేనిక
డు: ఆం- ఏడుజన్మలా ప్రేయసినీవే కాపాడవే నన్నికనైనా
ఏడుజన్మలా ప్రేయసినీవే కాపాడాలే నన్నికనైనా భరించలేనె
ఈ విరహం వరించలేనే ఇక మరణం
మె : మంచిది మంచిది.... మరణం మంచిది డు: ఆం.....
మె : మనకథ ఎవరో వ్రాస్తారోయ్ ఫిలింగాథగా తీస్తారోయ్ మన
ప్రజలంతా చూస్తారోయ్ మన ప్రజలంతా చూస్తారోయ్
శతదినోత్సవాల్ చేస్తారోయ్ శతదినోత్సవాల్ చేస్తారోయ్
ప్రణయంకన్నా మరణం మంచిది మంచిది... మంచిది...మరణం మంచిది

**చిన్ననాటి స్నేహితులు** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **పి.సుశీల,బృందం**

ప) : సీతమ్మతల్లికి సీమంతమమ్మా శ్రీదేవి భూదేవి దీవింతరమ్మా
శ్రీరస్తు శుభమస్తు సుపుత్రాప్రాప్తిరస్తు తథాస్తు
చ1) : వేదగానమే వినువీధులంటగ మంగళనాదాలు ముంగిట మ్రోయగ
శ్రీవాణి వీణియ సవరించగ శ్రీగౌరి శుభగీతి వినిపించగ ॥సీత॥
చ2) : కరముల రతనాల గాజులు తొడిగీ శిరమున ముత్యాల సేనలు చల్లీ
ముత్తైదువలే హారతు లివ్వగా ముక్కోటి దేవతలు దీవించగా ॥సీత॥

**చిన్ననాటి స్నేహితులు** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **వసంత, పి.సుశీల**

ప) : నోములు పండగా నూరేళ్ళు నిండగా
పెరగాలి బంగారు నాన్నా నిలపాలి నీపేరు కన్నా
చీకటినే వెలిగించే దివ్వెవు కావాలనీ చింతలు తొలగించే చిరునవ్వు కావాలనీ
కన్నతల్లి ఎన్నికలలు కన్నదో.... ఎన్నెన్ని దేవతలకు మొక్కుకున్నదో! ॥నోములు॥
చ1) : పరమాత్మకు ప్రతిరూపం నీవనీ... పసిడి కళల మణిదీపం నీవనీ
కలలుగనీ నిన్నుగన్న కన్నతల్లి మనసు కడుపులో పెరిగిన
ఓ కన్నా! నీకేతెలుసు! నాకన్నా నీకేతెలుసు!
పాలిచ్చి పాలించే ఈ తల్లీ తల్లికాదు నీపాలి కల్పవల్లీ
ఈ వరాల మొలకను ఈ జాబిలి తునకను 2సార్లు
దీవనగా మాకిచ్చిన ఆ తల్లి తల్లికాదు మాపాలి కల్పవల్లి॥నోములు॥

**జయసింహ** **టి.వి.రాజు** **పిఠాపురం**

ప) : అరెరెరెరెరె వినండిబాబూ యిదేనండి లోకం తీరూ ఈ జనంపోకడాయిదేనండీ
అరె ని స గ మ సా– లోకం మోసం ప మ గ రి సా మోసం
మోసం అంటా రంతా మోసం చెయ్యని దెవ్వరంటా ॥నిస॥
చ1) : ఆయాసమంతా గ్రాసంకోసం లోకం పలువేషం యీ లోకం పలువేషం
వీభూదిరేఖాల గడ్డం మీసం అంతా పైవేషం
జగమంతా బల్ మోసం ॥అరె॥
చ2) : మీసాలు వేసి మోక్షం కోరి యిచ్చే టెంకాయా
దేవుడికిచ్చే టెంకాయా పూజారచెక్కా – భక్తుడు
ముక్కా పొట్టలో వేసేస్తే – పాపం దేవుడు పస్తేగా ॥నిస॥
చ3) : అడుక్కు తినటం – మరిగిన వాళ్ళ కాళ్ళు; కీళ్ళూ– మోకాళ్ళూ
కళ్ళూ; కీళ్ళూ వ్యాపారివాడి తరాసుముల్లూ

తక్కెడలో రాళ్ళూ- అరె అంతా మోసంరా జగమంతా వేసంరా॥నిస॥

**మాతృదేవత** **సి.నారాయణరెడ్డి, కె.వి.మహదేవన్** **ఘంటసాల,వసంత**

ప)డు: పెళ్ళిమాట వింటేనే.... తుళ్ళి తుళ్ళి పడతావే మూడు ముళ్ళు వేసేవేళ
ముడుచుకు పోతావో సిగ్గుతో....బుగ్గలో ముద్దులు చిలికేవో....

మె : పెళ్ళిమాట వింటేనే.... ఒళ్ళు ఝల్లు మంటుంది!
మూడుముళ్ళు వేసే వేళ ముద్ద బంతి నౌతానో సిగ్గుతో
చెంగులో మోము దాచుకుంటానో....

మె : విరబూసిన పానుపుపై నీ వుంటే అరమూసిన తలుపు మాటున నేనుంటే

డు : కొంటె మల్లెలు రమ్మంటే... తుంటరి కోరిక ఝుమ్మంటే
నేలచూపు చూస్తావో... తేలి తేలి వస్తావో

మె : 'చెలియా' యని తీయని పిలుపూ వినిపిస్తే
మెల్ల మెల్లగ అడుగులు వేస్తూ నే వస్తే... వస్తే

డు : నిండు దీపం సగమైతే... రెండు మనసులు ఒకటైతే
ఎన్ని తలపు లూరేనో... ఎపుడు తెల్లవారేనో...

డు : నా బ్రతుకున అల్లిన తీవే నీవైతే
మె : నా వలపుల పిల్లన గ్రోవి తీవే నీవైతే డు: ఇంటి దీపం నీవైతే
మె : కంటి పాపవు నీవైతే ఇద్దరు: ఎన్ని చంద్ర కాంతులో... ఎన్ని పులకరింతలో

**మాతృదేవత** **కొసరాజు, కె.వి.మహదేవన్** **పిఠాపురం, స్వర్ణలత**

ప)డు: నిన్ను చూచితే మనసు నిల్వకున్నదీ కన్ను మూసినా నిదురరాక యున్నదీ...

మె : అబ్బాయిలకూ జోరు అలా గుంటుంది కొత్త పిల్లలను చూస్తే ఖుషీ పుడతదీ....

డు : తెలుసు కోనినాడు అంతా కొత్తవాళ్ళేలే కలుసుకొన్న మర్నాడు
పాత వాళ్ళలే కాదంటావా పిల్లా కాదంటావా?

మె : హోటలు మొగమోటంతో సరసమాడేవూ వెనకా ముందూ
చూడక సిగ్గు దీసేవూ ఏమంటావూ బావ ఏమంటావూ?
నీయెర్రబుగ్గల మెరుపు చూసిమురిసిపొయ్యానే కవ్వించే కళ్ళుచూసి
అయిసయ్యానే కాదంటావా పిల్లా కాదంటావా

మె : నిజమేనా నీ ప్రేమ... ఓ పొట్టి బావా
డు : ఔనో కాదో చూడు టక్కరి పిల్లా టక్కరి పిల్లా... ఓ టక్కరి పిల్లా....

**నడమంత్రపుసిరి** **కొసరాజు, టి.చలపతిరావు** **మాధవపెద్దిసత్యం**

ప) : ఏయ్ లాటరీ లాటరీ లాటరీ అమ్మల్లారా లాటరీ అయ్యల్లారా లాటరీ
లక్ష్మీ ప్రసన్న లాటరీ లక్కీఛాన్సు లాటరీ...

చ1) : గుడిసెలో కుమిలే గురవయ్య తాతా గుటకలు మింగే గరటయ్యన్నా
వదినె మెడకు బోసొదలాలంటే కొనెయ్యి లాటరి టిక్కెట్టు
ఇనప్పెట్టె ఖాళీపెట్టు అదృష్టమన్నది ఎక్కడ ఉందో
అంతుతెలుసుకో కో కో.... ॥అమ్మల్లారా॥

చ2) : గుగ్గిళ్ళమ్మే గుండాలమ్మా ఫస్టు ప్రైజు కొట్టేసింది కప్పులు కడిగే అచ్చాలమ్మా
లక్షాధికారి అయ్యింది అబద్ధమేమో అడగండి ఫొటోలు యివిగో చూడండి
సీ యూ ఫొటోస్............ ॥అమ్మల్లారా॥

చ3) : చెప్పులు కుట్టే శివరామయ్యకు చెక్కు మొన్ననే వచ్చింది ఐ పీ పెట్టిన
హనుమంతయ్యకు అప్పు సాపుగా తీరింది ఒక్క రూపాయ యిచ్చారు
లక్కీ ఛాన్సు కొట్టేశారు బీట్ ఛాన్స్ లక్కీ! కొనెయ్యి లాటరి టిక్కెట్టు
యినప్పెట్టె ఖాళీపెట్టు అదృష్టమన్నది ఎక్కడ
ఉందో అంతు తెలుసుకో కోకో..... ॥అమ్మల్లారా॥

**నడమంత్రపుసిరి** **ఆరుద్ర, టి.చలపతిరావు** **పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)మె: నీ చల్లని మనసు కమ్మని వలపు ఎంతో ఎంతోహాయి సుమా

డు : ఆహాయిని మించే తీయని దేదో నీలో నీలో ఉందిసుమా
నీ కన్నులు చూసి వెన్నెల చూస్తే వెన్నెల వేడిసుమా
నీ నవ్వులు చూసి పువ్వులు చూస్తే పువ్వులు వాడిసుమా...॥నీ చల్లని॥

మె : నీ అందముచూసి చంద్రునిచూస్తే చంద్రుడు వెగటుసుమా
నీ మక్కువచూసి చక్కెర తింటే చక్కెర చేదుసుమా..... ॥నీ చల్లని॥

డు : నీ ఒంపులలోని సొంపుల మించే సొగసే లేదుసుమా

మె : నీ మాటలకన్నా మైకము పెంచే మధువే లేదుసుమా... ॥నీచల్లని॥

**కార్తవరాయుని కథ** **దేవులపల్లి కృష్ణశాస్త్రి, జి.రామనాధన్** **పిఠాపురం,ఎ.పి.కోమల**

ప) : కలువరేకులలోన– కలలుమూగేనే కంటిరెప్పల – తేటి జంట లూగేనే
ఏజోల పాడినా– ఏల పవళింపవే తేనెసోనలా తేటలొలికే
తీయని నవులేవే– తెలివెన్నెల పువులేవే
ఎవరికో చెప్పుకో ఈ గుమ్మపాలు ఎవరికో సిగపైన ఈ పట్టు జాలు
ఎవరికో ఈవాలు ఈ వెండి డాలు మోముదమ్మిపై మూసె జునపాలు

ముద్దుల జాబిలిపై - అవె ముసిరెను మేఘాలు
పావడా కట్టింది పైటవేసింది బుగ్గపై కస్తూరి బొట్టు పెట్టింది
ఎవరు నేర్పేరమ్మ ఈ సోయగాలు చిన్ని పరుగుల కన్నె చిరులేడి
చెంగున ఎగిరేనె మా ముంగిట తిరిగేనే
మేటి వీరులలోన పోటువిలుకాడ ఈటెతో వేటాడ ఎగసిపోరాడ
సాటి నీ కెవరయా కార్తవరాయ !
డు : లోకము గులాబితోట నీకై పరచెను ప్రాయపుబాట
కొమ్మ కొమ్మ కో కో యని అంటే గుండె గుండె ఆహా యని వింటే
చెంత చెంత ఒక చెలియే ఉంటే చెవిలో గుసగుస మంటే ॥లోక॥
మె : నాలో నవవేణు వూదెనే నేడు లోలో విరితేనె లూరెనే
ఉండుండి నామేను తూగెనే నేడు ఉయ్యాల జంపాల లూగెనే॥నాలో॥

**కార్తవరాయుని కథ** **దేవులపల్లి కృష్ణశాస్త్రి, అశ్వద్ధామ** **పి.బి.శ్రీనివాస్**

ప) : ఓ..... ఒకసారి చూడవా ఒయ్యారి ఓ మయూరీ ఒకసారి ఆగవా
తొలిసారి చూడగానే పులకించె పూలదారీ ॥ఓ॥
చ1) : నీ పైన మనసంటినే నా ప్రేయసీ నీకై నే వేచియుంటినే
మరీ మరీ నన్నే కనీ మురిపించినావనీ
కన్ను కన్ను మరీ మరీ కలిపేసినావనీ వెన్నెల చిరునవ్వు వెలిగించినావనీ
పగలు రాతిరి తగనివేదన చెలియా రేపవలూ నీకై తిరిగానే ॥నీపైన॥
చ2) : కనుమూస్తే బంగారు కలవై పోయావే కనుతెరచేనా పున్నమ నెలవై పోయావే
ప్రతీ లతా కనీకని నీవే అనుకున్నానే చెలియా రేబవలూ నీకై
తిరిగానే నీ పైన మనసంటినే నా ప్రేయసీ నీకై నే వేచియుంటినే
నీ రూపే స్మరియింతునే ప్రేయసీ నీ పేరే జపియింతునే
ఆర్యమాల ! ఆర్యమాల!

**వరలక్ష్మీవ్రతం జి.కృష్ణమూర్తి, రాజన్- నాగేంద్ర -ఎస్.జానకి, నాగేంద్ర, సౌమిత్రి, రఘురామ్**

పడు : పిల్లా పిల్లంటూ- పళ్ళిగిలించేరూ పెళ్ళాడే వారు మీలో ఎవ్వరున్నారూ
ముగురు మీరూ- ముచ్చటగున్నారూ పెళ్ళి కుమారుడూ మీలోఎవ్వరూ
డు : నాకంటే సోకుగాడు- లోకాన లేనేలేడు తోకుంటే చూడు ఆంజనేయుడే వీడు
డు : చక్కాని అందగాడ చుక్కల్లో సూరియుండ చిక్కానే చుక్కనీకు దిక్కుగా యుండా
మె : చింబోతూగడ్డం- ఛీ ఛీ నాకడ్డం
చాలించండోయి యిక మీలో పోరాటం... ॥పిల్లా॥

డు : నాదండా కండ చూడె– నీఅండా దండావీడే దండీలూ కొట్టినీకు దండమెడతానే
డు : వంటల్లో నేను నలుడా డు: తింటంల్లో భీముడన్నే
డు : నువ్వంటే ప్రేమలోన మాడిచస్తానే
మె : మీగొప్పా గోటూ– చెప్పాలా చేటూ
నీ కప్పా నోరు చూసి ఒప్పుకోలేనూ.... ॥పిల్లా॥
డు : యిళ్ళూ వాకిళ్ళులేని సన్నాసీ గాళ్ళు వీళ్ళు యిల్లాలై ఏమి నీవు బావుకుంటావే
డు : పువ్వుల్లో పెట్టి నేను, డు: పూజించుతాను నిన్ను
డు : నీ పుణ్యం పండి నేను నీకు దొరికానే
మె : అంతా బావుందీ– అంచేలోటుందీ అద్దంలో చూసుకొంటూ ఆనందించండీ॥పిల్లా॥

**సారంగధర** **సముద్రాల రాఘవాచార్య, ఘంటసాల ఘంటసాల, పి.లీల**

ప)డు: అన్నానా! భామినీ మె: ఏమనీ
డు : యెపుడైనా అన్నానా! అరవిరిసిన పూలలోన నీదు మురుపె మెరిసేనని
మాటవరస కెపుడైనా అన్నానా! భామినీ ! యెపుడైనా!
మె : అన్నానా! మోహనా! డు: ఏమనీ
మె : ఎపుడైనా తొలిచూపులనాడె నీవు వలపుదోచికొనినావని
ఆదమరచి యెపుడైనా అన్నానా! మోహనా! ఎపుడైనా!
డు : లోకానికి రాజువైన నీ ప్రేమకు దాసుడనని మాటవరస
కెపుడైనా అన్నానా! భామినీ! ఎపుడైనా!
మె : నిన్నె నమ్ముకొన్నానని నీవే నా దైవమని ఆదమరచి ఎపుడైనా
ఇద్దరు: అన్నానా– మోహనా! ఎపుడైనా

**పవిత్రబంధం** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు పిఠాపురం, స్వర్ణలత**

ప) : తంత్రాల బావయ్య రావయ్యా నీ– మంత్రాలకు రాలవయ్య చింతకాయలు
తాయత్తా– రక్షరేఖా విభూదా– చెట్టువేరా
మాయదారి చుప్పనాతి మరదలు పిల్లా నీ– ఎగతాళి చాలించు టక్కరిపిల్లా
నంగనాచి– బుంగమూతీ చిట్టెలుకా చుంచెలుకా
తాయత్తు కట్టావు – తందనాలు తొక్కావు అమ్మాయి కోసం ఊరంతా ఊరేగావు
ఛీ అంటే పడ్డావు– చీవాట్లు తిన్నావు తబ్బిబ్బై
దెబ్బతినీ– తోక ముడుచుకొచ్చావు చిట్టి బావా–
పొట్టి బావా పాలకోవా– తింటావా
అత్తకూతురా మేనత్త కూతురా తప్పొప్పుకున్నాను– దాసోహం అన్నాను

నీవే కాదంటేనూ- దోవే బందంటేనూ నీ దొడ్లో నీళ్ళులేని బావిలోన పడతాను
అయ్యయ్యో వద్దొద్దు - అంత మాట అనవద్దు నీవంటే నాకూ
ఆహాహా చచ్చే ముద్దు వయ్యారి నెరజాణా- నీ మాట నిజమేనా
నీ మీద నా ఒట్టు ఒక్కసారి చేయిపట్టు చక్కనోడా-
టక్కరోడా ముద్ద బంతీ చేమంతీ

**అత్తలూ- కోడళ్ళు　　ఆత్రేయ, కె.వి.మహదేవన్　　పి.సుశీల**

ప)　: ఈ వీణ పలికించు ఎన్నిరాగాలో నాలోన పులకించు ఎన్నిభావాలో
మనసులో రాగాలు స్వరములై పలికాయి కనులలో రాగాలు కళలుగా వెలిశాయి
కన్నెగుండియలోన గమకాలు తెలిశాయి సన్నసన్నగ
వలపు సంగతులు వేశాయి ॥ఈ వీణ॥
మోహనాలాపించ మోహమే ఆపినది కళ్యాణిలోలోన కదలాడుతున్నది
శ్రుతి కలిపి జతకలిపీ సొక్కు లెరిగినవాడు
తోడైననాడే నే తోడి పాడేది ॥ ఈ వీణ॥
యిన్ని రాగాలు యీ ఎదలోన దాచినది ఏ మధురమ్మూర్తికో
ఏ మమత పంటకో రాగమాలికలల్లి రానున్న
ప్రభువుకై వేచియున్నది వీణ కాచుకున్నది చాన ॥ఈవీణ॥

**అత్తలూ- కోడళ్ళు　　సి.నారాయణరెడ్డి, కె.వి.మహదేవన్　　ఎల్. ఆర్.ఈశ్వరి**

ప)　: చుక్కల్లో చంద్రుడూ- ఒక్కడే ఒక్కడూ ఇక్కడ వున్న రసికులలో- ప్రతిఒక్కడూ చంద్రుడే
చక్కని చుక్కలే పక్కగ నిలువగా గుక్కెడు మధువులో గుండెలో పొంగగా
చ1) : క్లబ్బుల మబ్బుల కులుకుతూ- డబ్బుల వెన్నల చిలుకుతూ
నిగనిగలాడే ప్రతివాడూ నిండుపున్నమి చందురుడే ॥చుక్కల్లో॥
చ2) : చింతలు వంతలు చిటికెలో మరచిపో చిన్నది ఉన్నదీ- వెన్నెలా కరిగిపో
షోకుగ చూపులు నాటుతూ- సూటిగ వలపులు రేపుతూ
మగువను దోచే ప్రతివాడూ మనిషిరూపుతో మన్మధుడే ॥చుక్కల్లో॥

**మాతృదేవత　　సి.నారాయణరెడ్డి, కె.వి.మహదేవన్　　వసంత, పి.సుశీల**

మాతృదేవో భవా పితృదేవో భవా ఆచార్య దేవోభవా
ప)　: మానవ జాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ
త్యాగంలో అనురాగంలో తరగని పెన్నిధి మగువ
చ1) : ఒక అన్నకు ముద్దుల చెల్లి ఒక ప్రియునికి వలపుల మల్లి
ఒక రామయ్యకే కన్నతల్లి సకలావనికే కల్పవల్లి ॥మానవ॥

చ2) : సీతగా.... ధరణి జాతగా... సహన శీలం చాటినది
రాధగా... మధురబాధగా ప్రణయ గాధల మీటినది
మొల్లగా... కవితలల్లగా తేనె జల్లు కురిసినది
లక్ష్మిగా ఝాన్సి లక్ష్మిగా... సమర రంగాన దూకినది.... ॥మానవ॥
చ3) : తరుణి పెదవిపై చిరునగ వొలికిన మెరియును ముత్యాల సరులు....
కలకంఠి కంట కన్నీరొలికిన తొలగి పోవురా సిరులు కన్న కడుపున
చిచ్చు రగిలెనా కరువుల పాలౌను దేశం తల్లిని మించిన దైవం లేదని
తరతరాల సందేశం ॥మానవ॥

**రంగులరాట్నం సి.నారాయణరెడ్డి, ఎస్.రాజేశ్వరరావు పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప) : మనసు మనసు కలిసేవేళ మౌనమేలనే ఓ చెలియా
మె : కలలు నిలిచి పలికేవేళ పలుకలేనురా చెలికాడా....
డు : కన్నుల దాగిన అనురాగం పెదవులపై విరబూయాలి
మె : పెదవుల కందని అనురాగం మదిలో గానం చేయాలి....
పల్లవించు మన కలలన్నీ మరిమళించె విరజాజులుగా
మె : పల్లవించు మన కలలన్నీ పరిమళించె విరజాజులుగా
డు : వన్నె వన్నె కోరికలన్నీ మిన్నుల కెగసెను గువ్వలుగా... మిన్నుల కెగసెను గువ్వలుగా
ఇద్దరు: కన్నులదాగిన అనురాగం మన పెదవుల కందని నవరాగం
డు : విరిసే నీ చిరునవ్వులలో కరిగిపోదునా కలకాలం
మె : మెరిసే నీ కనుపాపలలో పరవశించనా చిరకాలం
ఇద్దరు: కన్నుల దాగిన అనురాగం మన పెదవుల కందని నవరాగం కన్నుల దాగిన అనురాగం

**రంగులరాట్నం కొసరాజు, బి.గోపాల్, ఎస్.రాజేశ్వరరావు ఎస్.జానకి, బి.గోపాలం**

ప)మె: వెన్నెలరేయి చందమామ వెచ్చగ నున్నది మామ
మనసేదోలా గున్నది నాకేదోలా గున్నది
డు : తీరిచి వెన్నెల కాయువేళ దోరవయసులో పిల్లా
నీ కాలాగే వుంటది మనసాలాగే ఉంటది
మె : చల్లనిగాలి తోడురాగా సైగలతో నువు చూడగా కనుసైగలతో
వలవేయగా గుండెలదరగా నీతో చాటుగా గుసగుసలాడగ సిగ్గౌతున్నది ॥వెన్నెల॥
డు : నడకలతోటి వియ్యమంది నవ్వులతో నను పిల్వగా చిరునవ్వులతో పక్క నిల్వగా
చిన్ననాటి ఆ సిగ్గు ఎగ్గులు చిన్నబుచ్చుకొని చిత్తైపోవటే ॥వెన్నెల॥

మె : తీయ తీయగా సరసమాడి చేయి చేయి కల్పుతూ
మాటలతో నువు మత్తెక్కించితే మనసే నాతో రాలేనన్నదోయ్ ॥వెన్నెల॥

**మంచి మిత్రులు** **దాశరథి, ఎస్.పి.కోదండపాణి** **పి.సుశీల**

ప) : ఎంతోవున్నది అంతు తెలియనిది తెలియాలంటే కలుసుకొమ్మన్నదీ 2
ముందూ వెనుక చూశావంటే అందం వాడిపోతుంది కలలేకంటూ వున్నావంటే
కథయే ముగిసిపోతుంది 2 అందిన సమయం అరగడియైనా
అందని సుఖములు పొందాలి ........ ॥ఎంతో ॥

చ1) : సొగసే వున్న మగువే ఉంది తెగువేనీకు కావాలి 2సార్లు
పరుగులు తీసే పరువం వుంది వలచే తెలివి కావాలి 2సార్లు
పగలూ రేయీ పరవశమౌతూ వలపుల లోతులు చూడాలి ॥ఎంతో॥

**మంచి మిత్రులు** **ఆరుద్ర, ఎస్.పి.కోదండపాణి** **పి.సుశీల**

ప) : అరె నిషా నిషి మజా మజా నీకు కావాలా?
దిల్ ఖుషీ ఖుషీ పదే పదే తనివి తీరాలా....
వెచ్చని సరసాలు- వీడనిమైకాలు ఇచ్చే జవరాలు నీకు కావాలా ॥అరె॥

చ1) : వేసే చుక్కయితే ఎందాక వుంటుంది తెలతెలవారగానే దిగిపోతుంది
చక్కని చుక్కయితే, చల్లనితిమ్మిరి నీలో కలకాలం నెలకొంటుంది
అది బొటాబొటి సుఖం అది సరాసరి స్వర్గం
పానీయం కావాలా? పడుచుపిల్ల కావాలా ॥అరే॥

చ2) : చక్కని మైకాలు చిందులు వేయించి చేయరాని పనులెన్నో చేయిస్తాయి
కమ్మని పిల్లయితే, కన్నులకువిందుగా కవితలు నీచేత పలికిస్తుంది
అది ముఖాముఖి ఇదిఎ కావికా మధురం సరసం
మత్తుమందు కావాలా మగువపొందు కావాలా ॥అరె॥

**సరస్వతి శపథం** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **ఘంటసాల**

ప) : విద్యయా ! విత్తమా! వీరమా! తల్లియా! తండ్రియా! దైవమా!
ఒక్కొక్కరు వేరొకరి నోడింతురా- ఇందు ఎక్కువలు తక్కువలు
విభజింతురా? కవిరాజు శ్లోకములు ఇల్లునింపవే- సొమ్ము కలవార్ని
లోకములు భూషింపవే.... కవిరాజు భువిరాజు బలవంతులా- వీరం
కనలేని మనుగడలు వర్ధిల్లునా.... ॥విద్యయా॥

చ1) : పండితులు చదువేమి సభకెక్కునా- గొప్ప మండితుల సిరికీర్తి ప్రభవియనా...?
పండితును మండితును ఎవరైనను - బలం ప్రకటియ
వీరునకు సరితూగునా.... ॥విద్యయా॥

చ2) : ఒకచోట ఉండేది చదువేకదా ఇల ఒకయింట ఉండని సొమ్మేకదా?
ఒకనాడు ఉడిగేది బలమేకదా?
మూడు ఒక యెడల ఉన్న ఘనమేకదా....? ॥విద్యయా॥

చ3) : భోగాల మురిపించు చిరభాగ్యమా- సర్వ భవనాలు పూజించు
విజ్ఞానమా.... ఓటమి పొందునట్టి మహోద్వీర్యమా...మూడు
ఒకచోట జోడించ విధి శక్యమా....? ॥విద్యయా॥

**సరస్వతి శపథం** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **ఘంటసాల**

ప) : రాణి మహారాణి రాశిగల రాణి!! వింతవింత పంతమందు శాంతిలేని
రాణి!! నిన్నవరకు వీధియందె నిలచినట్టి రాణి నిన్న పడ్డ పాట్లు
మదిని తలచనట్టి రాణి! దండ పట్టపేన్గు వేయ దశపట్టిన రాణి!
కీలుబొమ్మవోలె వచ్చి కొలువు సేయు రాణి!! ॥రాణి॥

చ1) : దేహమంత పసిడి వజ్ర భూషణాలు దాల్చి తెలివి యున్న
పండితునితో పొంగ వచ్చె పొంగిపొరలు కలిమిచేత బుద్ధి మునిగినంత
పుణ్యపురుష కవితతోడ పోరగ వచ్చె ॥రాణి॥

చ2) : కవిరాణుల భువిరాణులు ఓడుకొట్టుటుందా
సరస్వతిని సంపదలే గెలుచుకొనుట వుందాదివ్యమైన బుధవరులకు
చెఱయా ఒక పెరడు తెలివిలేని రాణులకో సిరులే ఉరిత్రాడు ॥రాణి॥

**నిండుమనసులు** **సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: లే-లే లెమ్మన్నదీ రా- రా రమ్మన్నదీ కలలేవో- కవ్వించు-
చెలిసొగసు అలలేవో- పొంగించు తొలివయసు తొలివయసు ॥లే-లే॥

చ1) : ఒయ్యారాంగా ఉన్నదీ సైయంటూ నిలుచున్నదీ
మిల మిల మిల మిల మిల మిలమిల మిల మిల మిల మెరుస్తున్నది
ఉన్నది- ఒక చిన్నది- హోయ్ బాగున్నది ॥లే-లే॥

చ2) : కన్నుల్లో కసివున్నది గుండెల్లో విసురున్నది
చలి చలి చలి చలి- చలి చలి చలి చలి చలి చలి చలిగావున్నది
ఉన్నది- అనుకున్నది హోయ్- కాదన్నది- ॥లే-లే॥

**నిండుమనసులు సి.నారాయణరెడ్డి, టి.వి.రాజు పిఠాపురం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)డు: అయ్యయ్యయ్యో- అదిరిపోతున్నాను అమ్మమ్మమ్మో- నిన్ను విడిపోలేను
అహ అయ్యో- అహ అయ్యో- అహ అయ్యో- అహ అయ్యో- అహ
అయ్యో - హో!!! వేడి చూపులు వేటాడే వెన్నెలే నను వెంటాడే
మె : జోడుగా నేనుంటానులే నీడలో దాచుకుంటానులే
నా నీడలో దాచుకుంటానులే అహ అయ్యో - అహ
అయ్యో అహ అయ్యో- అహ అయ్యో హో!!!
డు : చిందులేసే అందాలు చేతికందితే- ఇకచాలు మె: కో..కో...కో...
డు : ఆహా- ఆహా డు: చిందులేసే అందాలు చేతికందితే ఇకచాలు
మె : అందుకోకో కోరికలు ఓ ఓ ఓ ...అందుకోకో కోరికలు ముందు
నిలచును తారకలు నీ ముందు నిలచును తారకలు
ఇద్దరు: అహ అయ్యో అహ అయ్యో అహ అయ్యో
డు : అయ్యయ్యయ్యో- అదిరిపోతున్నాను అమ్మమ్మమ్మో- నిన్నువిడి పోలేను

**కనకదుర్గ పూజామహిమ రాజన్- నాగేంద్ర, జి,కృష్ణమూర్తి జిక్కి & పి.బి.శ్రీనివాస్**

ప)మె: అనురాగసీమ- మనమేలుదామా ఆనందాల చవిచూదామా
డు : మేఘాల తేలాడి- ఓ లాడుదామా మెరిసేధరణీ మనదే సుమా ॥అను॥
మె : ఎగిరేటి ఎలతేటి గీతాలుమ్రోగె చిగురాకు పూబాలలూగె
డు : తెరవోలె చిరుగాలి పారాడిసాగె కొరటాలు కోనేటతూగె
మె : మధురానుభవమే ఈ జగానా మధుమాసమై నేడు శోభించెనే
డు : యిలనిండెవలపు యీ దినానా కలలన్ని కాంతుమా నెలరాజ నేడేల తన రాకమానె ॥అను॥
మె : నీమోము తిలకించి తలదాచెనే డు: పలికేటి చిలుకేల తన పాటమానె
మె : కలకంఠి నీ కంఠ మాలించెనే డు: కులికింది కళల యీలోకమెల్ల
మె : పులకించె నిలువెల్ల గిలిగింతలా డు: మనలోన ప్రేమ
మె : ఎనలేని ప్రేమ ఇద్దరు: మనసార తమితీర సేవింతమా ॥అను॥

**కనకదుర్గ జి.కృష్ణమూర్తి, రాజన్- నాగేంద్ర నాగేంద్ర, జిక్కి**

ప)మె: మగసిరి గల వాడారారా సొగసరిమొనగాడా -బిగువేలా
దిగులేలా యీ వగలేలా పదాలుపాడా ॥మగ॥
డు : కవ్విస్తూ పిలిచిన దానా- ఎవ్వతవే నువ్వు చినదానా
మె : నవ్వులు విరిసే పువ్వునురా- రవ్వలు మెరసే గువ్వనురా
డు : చక్కని చుక్కా, మె: చేతికి చిక్కా, ఇద్దరు: చిక్కులేదులే సరాగమాడా ॥మగ॥

మె : కోటికానుకలు తెచ్చాగా డు: నోటికి బెల్లం ముక్కేగా
డు : కోరి కోరి నేనొచ్చాగా మె: దారిలేక నే చచ్చాగా
మె : టక్కరి మామా డు: చక్కెర బొమ్మా
ఇద్దరు: సొక్కి సోలుతూ సయ్యాటలాడ ॥మగ॥

**మూగప్రేమ** **సి.వి.రమణ** **ఎల్.ఆర్.ఈశ్వరి, పి.సుశీల**

ప) : నాగులేటి వాగులోన కడవ ముంచ బోతుంటే నీటిలోన నిన్నుచూసి
కొంగుజారి పోతుంటే ఎంతో సిగ్గయిందిరా మామా ఒళ్ళు జల్లుమన్నాదిరా
మామ ఒళ్ళు ఝల్లు మన్నాదిరా ॥నాగు॥
చ1) : గూటిలోన దీపమెట్టి ఏడినీళ్ళ తానమాడి బంతి పూలెట్టుకొని
నీ కోసం సూత్తంటె చందమామ వచ్చాడు కన్నుగీటిపోయాడు ॥ఒళ్ళు॥
చ2) : నల్లమబ్బు మొలిసింది పల్లెమీద ముసిరింది జల్లుకురవబోతంటే
ఒళ్ళు మరసి నేనుంటే మబ్బులోన మెరుపొచ్చి బుగ్గగిల్లిపోయింది ॥నాగు॥

**మూగప్రేమ** **ఆచార్య ఆత్రేయ** **పి.సుశీల**

ప) : జిలిబిలి పలుకుల చెల్లెళ్ళు చిలిపితనాల తమ్ముళ్ళు
చదవాలి మీ రెదగాలి చక్కని మనుషులుగా చక్కని మనసులుగా ॥జిలిబిలి॥
చ1) : ముందుందయ్యా జీవితమూ ముళ్ళు పూలూ కలసిన మార్గము
ముళ్ళను చూసి భయపడకు అన్నీ పూలని భ్రమపడకు ॥జిలిబిలి॥
చ2) : ఇచ్చాడమ్మా ఒకటే బ్రతుకు బ్రతకాలమ్మా తుదివరకూ
మానుకు వున్నది చిగిరించడము మనిషికి లేదు మళ్ళా జన్మము ॥జిలిబిలి॥

**మాబాబు** **సముద్రాల, టి.చలపతిరావు** **మాధవపెద్దిసత్యం**

ప) : శ్రీమతిగారు చాల్చాలు- వింటారా మా అప్పీలు
మనకూ మనకూ లిటిగేషన్-కాదుసుమండీ ఫాషన్
హల్లో శ్రీమతిగారూ..... న్యాయం మా ఆధారం... అన్యాయం
మా ఫలహారం... బ్రేవ్ న్యాయం మా ఆధారం - అన్యాయం మా
ఫలాహారం ధర్మస్థాపన మా విశ్వాసం - ఏకోశాన లేదు మోసం
శ్రీమతిగారూ! హల్లో శ్రీమతిగారూ! ఐతే దండాలస్వామో
భార్యల దిద్దేనేర్పు - భర్తలదని ఢిల్లీతీర్పు కాదని అంటే కాపీ ఉందీ-
కనబడదంటే జోడువుంది శ్రీమతిగారు! హల్లో శ్రీమతిగారు!
ఇంతకంటే పనిపాటు ఏముంది? పనిలేదంటే లేదు- కేసొకటైనా

రాదు రోగులు లేరనుకుంటే డాక్టర్లు కేదీకాసు పేచీలేవీ
లేవనుకుంటే ప్లీడరుగారికి ఏది కాసు ॥శ్రీమతి॥
అయితే యీసంసారం గతీ– సత్యం తెలిసిన మాకూ– ఈ సంసారంతో
ఏమి పని! ఆం ఓ ఓం నమశ్శివాయ.... సత్యం తెలిసిన మాకూ– ఈ
సంసారంతో ఏమి పని ఏదోనాడు ఛీ అనుకుంటే– ఏదోనాడు
ఛీ అనుకుంటే మీతో మాకు ఏమీ పని
ఏదోనాడు ఛీ అనుకుంటే మీతో మాకు ఏమిపని మాకేమి పని మాకేమీ
పని– ఇంకేమిపని ఇంకేమిపని ఇంకేమిపని ఇంకేమిపని–
మిపని మిపని మిపని మిపని అమ్మ బాబోయ్!

**అమెరికా అమ్మాయి** **శ్రీగోపి, జి.కె.వెంకటేష్** **జి.ఆనంద్**

ప) : ఒక వేణువు వినిపించెను– అనురాగ గీతికా
ఒక రాధిక అందించెను– నవరాగ మాలికా ॥ఒక వేణువు॥
చ1) : సిరి వెన్నెల తెలవోయెను– జవరాలి చూపులో
నవ మల్లిక చినవోయెను– చిరునవ్వు సొగసులో ॥ఒక వేణువు॥
చ2) : వనరాణీయె అలివేణికి– సిగపూలు తురిమెనో
రే రాణియే నా రాణికి– పారాణి పూసెనో... ॥ఒక వేణువు॥
చ3) : ఏ నింగికి ప్రభవించెనో– నీలాల తారకా
నా గుండెలో వెలిగించెను– శృంగార దీపికా ॥ఒక వేణువు॥

**ఆడజన్మ** **కొసరాజు, ఎమ్.వేణు** **ఎల్.ఆర్.ఈశ్వరి, పితాపురం**

ప)డు: ప్రేమించానే నిన్ను ప్రేమించానే ప్రేమలోని లబ్జు నీకు చూపిస్తానే రుచి చూపిస్తానే
మె : ప్రేమంటే అంగట్లో సరుకుకాదయ్యో డబ్బు పెట్టి
కొందామంటే దొరకబోదయ్యో అది దొరకబోదయ్యో
డు : బలె చిలుకలు కొలికివినీవు బం– గారపు గిలకవు నీవు
నా వలపులరాణివి నీవూ ॥బలే॥
నీనవ్వులు లక్షలు సేయూ నీ నడకలు మస్కావేయూ ॥నీ నవ్వులు॥
మె : ॥ప్రేమంటే॥ నువు కోతలు బాగా కొయ్యీ ఆకాశం పైకెత్తెయ్యా
మీ మగవాళ్ళింతేనోయీ ॥నువు॥
డు : మాకుండదు ఆ అలవాటు నీవనేదంత పొరపాటు ॥మాకుండదు॥
అమ్మాయీ మామాట ఎంతో స్వీటు ॥ప్రేమించానే॥
మె : క్రొత్తంటే వింతకాక పాతంటే రోతలేక ఉండాలె లవ్ మారిపోక॥క్రొత్తంటే॥

డు : అవల్ రైటంటున్నానూ అభయం నీకిస్తున్నానూ-
ఓయ్ ఏమైనా నిన్నొదిలి- నే ఉండలేనూ ॥అవల్॥
మె : హోయ్ ॥ప్రేమంటే॥
డు : లారలల్లా... లారలల్ల... లారలల్లా.. మె: లారలల్ల... లాలలల్ల లాలలల్లా
డు : లారలల్ల... లారలల్ల...లారలల్లా.. మె: లాలలల్ల... లాలలల్ల.. లాలలల్లా..

**ఇల్లరికం** **ఆరుద్ర, టి.చలపతిరావు** **జిక్కి**

ప) : మధుపాత్ర నింపవోయి.... ఆ ఆ ఆ సుఖయాత్ర సాగవోయి...ఆఆఆ
ఇంపైనది సొంపైనది ఇక పోదు నిన్ను వీడి నియమాలు ఏలనోయి
నీ స్వేచ్ఛ వీడకోయి నీ స్వేచ్ఛవీడకోయి అనుకున్నది మనసైనది
క్షణమైన మానకోయి మధుపాత్ర నింపవోయీ సుఖయాత్ర సాగవోయీ
ఇంపైనది సొంపైనది ఇక పోదు నిన్ను వీడి
చ2) : పరలోక మున్నదంటే అది నమ్మరాని మాట ఇహ మందునే సుఖమున్నది
ఇది నిత్య సత్యమోయి మధుపాత్ర నింపవోయీ సుఖయాత్ర సాగవోయీ
ఇంపైనది సొంపైనది ఇక పోదు నిన్ను వీడి నవయవ్వనాన్ని గ్రోలి
పవళింపుమోయి సోలి ఎలప్రాయము చెలిసాయము
ఇల సాటిలేని దోయి మధుపాత్ర నింపవోయీ సుఖయాత్ర సాగవోయీ
ఇంపైనది సొంపైనది ఇక పోదు నిన్ను వీడి

**ఇల్లరికం** **కొసరాజు, టి.చలపతిరావు** **మాధవపెద్ది సత్యం**

ప) : భలే ఛాన్సులే భలే ఛాన్సులే లలల లలలాం లక్కీఛాన్సులే- భలేఛాన్సులే
ఇల్లరికంలో వున్నమజా 2 అది అనుభవించితే తెలియునులే భలేఛాన్సులే
చ1: అత్తమామలకు ఒక్క కూతురౌ అదృష్టయోగం పడితే
బావమరుదులు లేకుంటే ఇంటల్లుడిదేలే అధికారం- భలేఛాన్సులే
చ2) : గంజిపోసినా అమృతంలాగ కమ్మగ వుందనుకుంటే- బహు కమ్మగ
వుందనుకుంటే ఛీ- ఛా-ఛీ ఛాయన్నా చిరాకుపడక దులపరించుకుని
పొయ్యేవారికి - భలేఛాన్సులే ॥ఇల్లరికంలో॥
చ3) : జుట్టుపట్టుకుని బయటికీడ్చినా చూరుపట్టుకుని వ్రేలాడి ॥జుట్టు॥
దూషణ భూషణ తిరస్కారములు, ఆశీస్సులుగా తలచేవాడికి- భలేఛాన్సులే
హ్హాహ్హాహ్హా భలేఛాన్సులే భలే ఛాన్సులే ॥భలే॥
లలలాం లక్కీ ఛాన్సులే ॥ఇల్లరికంలో॥

చ4) : అణిగి మణగీ వున్నామంటే అంతా మనకే చిక్కేది మామలోభియై
కూడబెట్టితే మనకే గాదా దక్కేది అది మనకేగాదా దక్కేది
ఇహ మనకే గాదా దక్కేది అది మనకే- ఇహ మనకే
అది మనకే- మనకే- మనకే మ...మ...మ...మనకే ॥ఇల్లరికంలో॥

**సంబరాల రాంబాబు రాజశ్రీ,వి.కుమార్ పిఠాపురం, పి.సుశీల**

ప)మె: పొరుగింటి మీనాక్షమ్మను చూశారా- వాళ్ళ ఆయన చేసే ముద్దూముచ్చట
విన్నారా మిమ్మల్నే పగలంతా యిద్దరికీ తగవులు ఎన్నున్నా
చీకటిపడితే పక్కకుచేరి రాజీకొస్తాడు- కోరిన చీరలు ఇస్తాడు

డు : పొరుగింటి పుల్లయ్యగొడవ ఎందుకులేవే- వాడికి జీతంకంటే గీతం
ఎక్కువ తెలుసుకోవే తప్పనిసరిగా ప్రతిసిని మా కువెళతావూముందే
జీతంకాస్తా సినిమాకైతే మిగిలే దేముందే- చీరకు మిగిలే దేముందే
మె : పెళ్ళయి మూడు ఏళ్ళు గడిచినా పొందిం దేమిటి ఆండాళ్ళూ
డు : తల్లీతండ్రీ ప్రేమగుర్తుగా పుట్టెను బుల్లి నామాలూ
మె : వగలను చూపిస్తారేగాని నగలెపుడైనా పెట్టారా- ఒక ముత్యాల బేసరి ఇచ్చి
ముక్కుకు అందం తెచ్చారా నా ముక్కుకు అందం తెచ్చారా
డు : ఉద్యోగం ఒక మెట్టు దాటనీ కోరినదిస్తా నీకు
మె : ఇష్టం లేదని చెప్పకూడదా ఎందుకులెండి సాకు
డు : మాటలతోటి రెచ్చగొట్టకే నన్ను
మె : బెదరింపులకూ లొంగేదాన్ని కానూ డు: కోపం వస్తే మనిషినికాను నేనూ
మె : ఏం చేస్తారు? డు: చెవులు మెలేస్తా
మె : ఇంకేం చేస్తారు? డు: దుంప తెంపేస్తా
మె : ఆ తర్వాత డు: తాట ఒలుస్తా

**సంబరాల రాంబాబు రాజశ్రీ,వి.కుమార్ పి.బి.శ్రీనివాస్, పి.సుశీల**

ప)డు: కన్నులే నవ్వేయీ వెన్నెలను చిందేయీ 2సార్లు
సిగ్గులే పాడేయీ ఏమిటో ఈ హాయీ ఎందుకో ఈ రేయీ 2సార్లు
మె : ఊహలే పిలిచేయి, ఊసులే పలికాయీ 2సార్లు
ఆశలే పొంగాయీ అందుకే ఈ హాయీ చల్లనీ ఈ రేయీ 2సార్లు
మె : మల్లెలు పూచే మనసులు రెండూ ఈ వేళ
ఒకటైచేరి ఊగెను చూడు ఉయ్యాల 2సార్లు

డు : సరాగాల తేలేను జగం మరిచిపోయేను ఎన్నడూ
కననీ విననీ పండుగే చేసేను ॥ఊహలే॥

మె : ఆశల రెక్కలు హాయిగ విప్పి ఎగరాలీ
అందని చక్కని చుక్కలలోకం చేరాలీ 2సార్లు

డు : విభేదాలు లేనీ వివాదాలు రానీ ఆ చోట కలసీ
మెలసీ కాపురం పుండాలీ ॥కన్నులే॥

**సంబరాల రాంబాబు** **రాజశ్రీ, వి.కుమార్** **మాధవపెద్ది, పి.లీల, కె. జమునారాణి, స్వర్ణ, పితాపురం, జె.వి.రాఘవులు**

ప) : విన్నారా విన్నారా ఈ వింతను విన్నారా సంబరాల
రాంబాబు శ్రీమంతుడయ్యాడు..
సకల సంపదలు భోగములు కలిగిన నీకు మంగళము అందుకోవయా
హారతులూ కలుగు నీకు శుభమంగళము ॥విన్నారా॥
అందమైన మెట్లకింద రాంబాబు ఒక రోజులోనె
కోటికి పడగెత్తినాడు కలిమి కలిసి వచ్చినా మారకూడదు
తన చిన్ననాటి స్నేహితులను మరువకూడదు నన్నూ మరువకూడదు ॥విన్నారా॥
సిరిగల వాడివి మా బాబూ– నువ్వు లక్ష్మీకుమారుడివి రాంబాబూ
పెట్టి పుట్టినావు నీవు రాంబాబూ– మా మెట్లక్రింద పెరిగేవు చిట్టిబాబు
అదృష్టదేవత రాంబాబూ నిన్ను ఏరికోరి వలచింది మా బాబు.... విన్నారా
అన్నెంపున్నెం తెలియని మా రాంబాబు నా మాట నీవు వినవోయి ఓ రాంబాబు
లోకము మోసాల వలరా బాబూ– నువ్వు తెలుసుకు మసలాలి ఓ రాంబాబు
ఆకలి అనగానే ఓ రాంబాబూ నిను అమ్మల్లె సాకింది నేనే

బాబూ నిను ఇన్నేళ్ళు సాకింది నేనే బాబూ ॥విన్నారా॥

**కన్నెమనసులు** **కొసరాజు, కె.వి.మహదేవన్** **జమునారాణి, పి.సుశీల**

ప) : హు...స్స...హు....స్స సుక్కలాంటి సిన్నోడు సోకు జేసుకున్నాడు
సాకిరేవు సాకుచెప్పి సరసమాడ వచ్చాడు వరసగలప వచ్చాడు ॥సుక్క॥
ఉడుకు ఉడుకు సలవ మడత ఊరేసి నానేసి ఊరేసి నానేసి
ఉల్లి పూవులా కోక– ఉతికి పెడ్తానన్నాడు మల్లెపూవులా
రైకమడతపెడతానన్నాడు పడుసు పిల్లతోటి నీకు– పల్లదనం ఎందుకంటె
తెల్లబోయి చూశాడు కళ్ళు తేల వేశాడు ॥సుక్క॥
యద్దనపూడి గాజులకు– ముద్దు ముద్దు సేతులకు ఒద్దికేదో ఉన్నదని–

గుద్ది గుద్ది సెప్పాడు వద్దకు రావద్దంటే- బుద్దిగాదు పొమ్మంటే
సుద్ద మొగము వేశాడు- మొద్దు మొగము వేశాడు ॥సుక్క॥
సల్లగాలి విసురుతు వుంటే- బుల్లినవ్వు ముసురుతు ఉంటే
పచ్చు లాలకింపంగా పదమునేను పాడుతు వుంటే ఓయబ్బో
ఎప్పుడెప్పుడన్నాడు? సెప్పు సూద్దమన్నాడు- సిలిపి కూత లేమిటంటే
సెంప లేసుకున్నాడు- లెంప లేసుకున్నాడు

**పసిడి మనసులు ఉషశ్రీ, అశ్వద్ధామ ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : వద్దంటే ఎల్లాను మంగళగిరికి అమ్మ వద్దంటే ఎల్లాను మంగళిగిరికి॥వద్దంటే॥
సింతపూల రైకతొడిగి సింగారం సీరగట్టి
సిగనిండా పూలుపెట్టి సిత్రమైన తిరునాళనీ ॥వద్దంటే॥
చ1) : సుక్కలాంటి నన్నుచూచి అక్కడ ఓ పోరగాడు కన్నుగీటి కొంగులాగే
అయ్యో కుచ్చిళ్ళే కాలగరిచే ॥వద్దంటే॥
చ2) : వంటరిగా నేనెల్తే వంతలపాలౌతానని
అమ్మనాకు బోధసేయ నమ్మతింపలేకపోతి ॥వద్దంటే॥
చ3) : సింతపూల రైకచిరిగె సిగపూలు సగమాయె
కట్టుకున్న కొత్తకోక మట్టికొట్టుకొని పోయే ॥వద్దంటే॥

**పసిడి మనసులు ఉషశ్రీ, అశ్వద్ధామ పి.సుశీల**

ప)మె: ఇదేలా- ఓయినెలరాజా! కనులలోన- కరగుబాధా... కాంచలేవా? ॥ఇదేలా॥
చ1) : మన్నులోని మాణిక్యాన్ని మమతనింపి- మలచుకొంటి
చివరికది వేరొకరి సిగలో కాంతినింపగ- కాంచగలనా?
కనులలోన కరగుబాధా కాంచలేవా? ॥ఇదేలా॥
చ2) : ఆశలే అణగారిపోయే లోకమంతా- చీకటాయే
చితికిపోయిన జీవితాన చివరిదాకా చింతలేనా
కనులలోన కరగుబాధా కాంచలేవా ॥ఇదేలా॥

**మట్టిలో మాణిక్యం దాశరథి, సత్యం భానుమతి**

ప) : శరణం నీ దివ్య చరణం నీ నామమెంతో మధురం ॥శరణం॥
చ1) : శ్రీ శేషశైలవాసా శరణం నీ దివ్య చరణం నీ నామమెంతో మధురం
శ్రీ శేషశైలవాసా శరణం నీ దివ్య చరణం శ్రీ చరణం
భక్తుల బ్రోచే స్వామివి నీవే పేదలపాలిటి పెన్నిధి నీవే

సకల జీవులను చల్లగ చూచె సకలజీవులను చల్లగ చూచె
కరుణామయుడవు నీవే ॥శరణం॥

చ2) : శ్రీ శేషశైలవాసా శరణం నీ దివ్య చరణం శ్రీ చరణం
త్రేతాయుగమున శ్రీరాముడవై ద్వాపర మందున గోపాలుడవై
ఈ యుగమందున వెంకటపతివై భువిపై వెలసితివే.... ॥శరణం॥

చ3) : శ్రీ శేషశైలావాసా శరణం నీ దివ్య చరణం శ్రీ చరణం
నీ ఆలయమేశాంతికి నిలయం నిను సేవించే బ్రతుకే ధన్యం
తిరుమలవాసా శ్రీ వెంకటేశా 2 మా యిలవేలుపు నీవే ॥శరణం॥

**మట్టిలో మాణిక్యం** **రాజశ్రీ, సత్యం** **పిఠాపురం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : వస్తే యిస్తా నా మూగమనసు యిస్తే వస్తా నీ దోర వయసు ॥వస్తే॥

చ1) : టక్కరి మాటల బస్తీ మామా అల్లరి చూపుల పల్లెటూరి ఓ భామా
వస్తావా యిస్తాను కన్నెమనసూ యిస్తేనే వస్తానూ దోరవయసూ ॥వస్తే॥

చ2) : నీ రూపం నాలోన నాటుకుంది ఘాటుగా నిదురైనా పోలేదు నాటినుండి
నిండుగా చూపులతో మురిపించొద్దు ఊసులతో ఊరించొద్దు
మనసైతే పక్కకువచ్చి చేతికి చిక్కి కోరినదిచ్చి.... ఇస్తే నీ దోరవయసు
వస్తే యిస్తా నా మూగమనసు పరువంలో తూలు పాలగువ్వంది
గుండెలో చూడు పైడిగువ్వంది ఆ గూడు చేరాలంటే-
నా తోడు కావాలంటే మల్లెపూల పందిరివేసి
అందరిముందు తాళినికట్టి..... ఓ....... ॥వస్తే॥
టక్కరి మాటలు బస్తీమామా అల్లరి చూపుల పల్లెటూరి ఓ భామా

**దేవుడమ్మ** **సి.నారాయణరెడ్డి, సత్యం** **మోహన్‌రాజు, సుశీల**

ప)డు : చిన్నారి చెల్లీ నా బంగారు తల్లీ నీవేనమ్మా మా ప్రాణము ॥చిన్నారి॥
ఈ యింటి సిరిమల్లివే నీవు నేడు ఏ యింటి జాబిల్లి వౌతావో రేపు॥ ఈ యింటి॥

డు : పల్లకిలో సాగి చల్లగ వూరేగి డు: పల్లకిలో సాగి చల్లగ వూరేగి

డు : పచ్చగ నూరేళ్ళు బ్రతకాలి చెల్లీ డు: బ్రతకాలి చెల్లీ

డు : ఈ పూట వెలిగే మతాబాలకన్నా నీ పాల నవ్వుల దీపాలె మిన్నా॥ఈపూట॥
ఈ యింట వున్నా మరే యింట వున్నా ॥ఈయింట॥
నీ వున్న ఆ యింట దీపావళీ

డు : దీపావళీ నిత్యదీపావళీ దీపావళీ నిత్య దీపావళీ ॥చిన్నారి చెల్లీ॥

మె : ఏ పూర్వ జన్మల పుణ్యాల ఫలమో ఈ జన్మలో నేను మీ చెల్లి నయ్యాను॥ఏ చోట॥

ఏ చోట వున్నా ఇదే మాట అన్నా ॥ఏచోట॥
మీ పేరు నా పేరు నిలిపేనన్నా... నిలిపేనన్నా ॥చిన్నారి చెల్లీ॥

**పుట్టినిల్లు- మెట్టినిల్లు** **సి.నారాయణరెడ్డి, సత్యం** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : బోల్తా పడ్డావు బుజ్జి నాయనా చెమ్కీ తిన్నావు చిన్ని నాయనా
ఏమిసిగ్గా? కందెబుగ్గా తుళ్ళిపడకోయ్ మల్లెమొగ్గా
చ1) : యేటుగాడి వనుకున్నావో రబ్బా కన్నె జింకచేత తిన్నావు దెబ్బ
కోపమొద్దూ తాపమొద్దూ ఉన్నమాటే ఉలకవద్దూ ॥బోల్తా॥
చ2) : సరదాగా అన్నాను చిన్నోడా కలకాలం కావాలి నీ నీడ
కలుపుచేయా కలుగుహాయీ పోరునష్టం పొందులాభం ॥బోల్తా॥

**పుట్టినిల్లు- మెట్టినిల్లు** **సత్యం, దాశరథి** **ఎ.మ్.రాజా, పి.సుశీల**

ప)డు: సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు నీలోనె చూశానులే
మె : యే నోము ఫలమో యే దేవి వరమో నీ దాన నైనానులే ॥సిరి॥
సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు ఈ రేయి నీ కోసమే ॥సిరి॥
డు : పానుపు మురిసింది మన జంట చూసి వెన్నెల కురిసింది మన ప్రేమ చూసి॥సిరి॥
మె : వలచిన ప్రియుని కలసిన వేళ తనువంత పులకింతలే దివిలో నెలరాజు
దిగివచ్చినాడు భువిలో కలువమ్మ చెయిపట్టినాడు
డు : నీ తోటి చెలిమి నిజమైన కలిమి నిలవాలి కలకాలమూ ॥సిరి॥

**అల్లుడే మేనల్లుడు** **కొసరాజు, బి.శంకర్** **ఘంటసాల, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : వానల్లు కురవాలి- వరిచేలు పండాలి మా యింట మాలక్ష్మి చిందెయ్యాలి
మె : నడుముగట్టి మేడిబట్టి- నాగలి నువ్ దున్నాలి వాటంగా వంగి వంగి
నాటు నేను వేయాలి
డు : నీ గాజులు ఘల్లుమంటె- నా ఒళ్ళు ఝల్లుమంటె
పైరుకన్నె సిగ్గుతోటి తలవంచాలి.... ॥వానల్లు॥
మె : గుమ్మపాలతో కమ్మని నెయ్యితో
డు : పైరుగాలిలో పల్లెటూళ్ళలో
మె : రాజనాలు తిని మోజులు తీరగ హాయిగా వున్నాము హాయిగ హాయిగ వున్నాము
డు : పిండిపాలతో కల్తీ నెయ్యితో మె: ముక్క బియ్యపు రేషన్‌తోటి
డు : బస్తీ బాబులు ఉసూరుమంటే మె: అయ్యయ్యో
డు : అయ్యయ్యో అని ఆదుకుందామే- పిల్లా ఆదుకుందామే ॥వానల్లు॥

మె : మన పుణ్యం మంచిదై- యీ పల్లెటూళ్ళో పెరిగాము
మె : బస్తీలో జీవితమంటె- పగవాడికి వద్దుబాబూ రౌడీలకు రాజ్యమది
డు : సోమరులకు నిలయమది- అబ్బబ్బ తలచుకుంటె
మె : అంతా డాబు- ॥వానల్లు॥

**అల్లుడే మేనల్లుడు** **సి.నారాయణరెడ్డి, బి.శంకర్ ఘంటసాల, పి.సుశీల**

ప) : నీవనీ నేననీ లేనేలేవు లేనేలేవు తెరలు... అడ్డు తెరలు
మె : కెరటాలై కిరణాలై పరుగిడె పరుగిడె పరువాలూ ॥నీవని॥
పలుకలేని కన్నులతో పలుకరించుకుందాము
డు : పులకరించు పెదవులతో- వలపు పంచుకుందాము
మె : ఒకరికొకరు పందిరిగా- ఊహ లల్లుకుందాము ॥నీవని॥
డు : నీవలపే నిచ్చెనగా - నేనందితి గగనాలు
మె : నిను లతలా పెనవేసీ- కనుగొంటిని స్వర్గాలు
డు : కలకాలం, ఈ బంధం- నిలపాలి దేవతలు.... ॥నీవని॥

**భలేమొనగాడు** **ఆరుద్ర, ఎస్.పి.కోదండపాణి ఘంటసాల, పి.సుశీల**

ప) : ఏ ఊరు నీ పయనం చక్కని మగరాయా ఏ భామ నోచినదో
మక్కువలోని తీయదనం నీ మక్కువలోని తీయదనం
మీ ఊరే నా పయనం చక్కని జవరాలా.....
నీ మనసే దోచినదీ మక్కువలోని తీయదనం నీ మక్కువలోని తీయదనం
మె : వెళ్ళేవుకాని వేరెవరికంట పడనీయకయ్యా నీ అందం
ఏ యింతులైనా నీ యింపు చూసి దోచుకొనేరు నీ హృదయం
డు : నిను చూచే నా కనులు 2 రతి అందమైనా కోరవు...... ॥ఏఊరు॥
తెమ్మన్నవన్నీ తెస్తానుగాని కమ్మని వలపులు ఇవ్వాలి
నే తిరిగి వచ్చే తరుణమ్ముదాకా నాలోన నెలకొని నవ్వాలి
కలలోన కనిపించి వలపుల దాహంతీర్చెదా ॥ ఏఊరు॥
మె : అందాల పెళ్ళి పందిళ్ళు వేస్తా రయమున తిరిగి రావాలి
డు : పందిట్లో నిన్ను బంధించగానే కౌగిలి వీడక కరగాలి
ఇద్దరు: ఆనందం అనురాగం 2 మనలో మదిలో పండాలి

**భలేమొనగాడు** **సి.నారాయణరెడ్డి, ఎస్.పి.కోదండపాణి జిక్కి, పి.సుశీల**

ప) : కవ్వించే తారాజువ్వను లేలేరా కౌగిట్లో కరగిస్తాను రరరా
నా పరువం నీకై దాచీ ఈ తరుణం కోసం వేచీ
నిలువెల్లా కన్నులు చేసీ వున్నామురా ॥కవ్వించే॥

చ1) : చురుక్కుమన్న నా చూపే తళుక్కుమంటుంది
రుసరుసమన్న నారూపే మిసమిస మంటుంది
చిక్కక చిక్కిన నా మనసే నిన్నుక్కిరిబిక్కిరి చేస్తుంది
దక్కక దక్కిన నా వలపే నిను చుక్కల్లో విసిరేస్తుంది ॥కవ్వించే॥

చ2) : సింగారాలే వడబోసి చేతికి ఇస్తాను ఒయ్యారాలే పెనవేసి
సయ్యాడిస్తాను చెక్కిట మెరిసిన చక్కని కెంపులు
మక్కువతో కురిపిస్తాను ఎక్కడో నిలచిన చిక్కని స్వర్గం
ఇక్కడనే అందిస్తాను ॥కవ్వించే॥

**కులగోత్రాలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు మాధవపెద్ది, పిఠాపురం**

ప)డు: అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే అయ్యయ్యో జేబులు ఖాళీ ఆయెనే
ఉన్నది కాస్తా వూడింది సర్వమంగళం పాడింది
పెళ్ళాం మెడలో నగలతో సహా తిరుక్షవరమై పోయింది॥అయ్యయ్యో॥
మె : ఆ మహాఁ మహాఁ నలమహారాజుకే తప్పలేదు భాయి ఓటమి తప్పలేదు భాయి
డు : మరి నువ్ చెప్పలేదు భాయి
మె : అదినా తప్పుకాదు భాయి తెలివి తక్కువగ
చీట్లపేకలో దెబ్బతింటివోయి బాబూ నిబ్బరించవోయి ॥అయ్యయ్యో॥
డు : నిలువు దోపిడీ దేవుడి కిచ్చిన ఫలితం దక్కేది
ఎంతో పుణ్యం దక్కేది– గోవిందా గోవింద
డు : చక్కెర పొంగలి చిక్కేది డు: ఎలెక్షన్లలో ఖర్చుపెడితే ఎం.ఎల్.ఏ దక్కేది
డు : మనకు అంతటి లక్కేది ॥అయ్యయ్యో॥
డు : గెల్పూ ఓటమి దైవాధీనం చెయ్యి తిరిగవచ్చు మళ్ళీ ఆడి గెల్వవచ్చు
డు : ఇంకా పెట్టుబడెవడిచ్చు డు: ఇల్లు కుదవ బెట్టవచ్చు
డు : ఛాన్సు తగిలితె యీ దెబ్బతో మన కరువుతీరవచ్చు డు: పోతే?.....
డు : అనుభవమ్ము వచ్చు డు: చివరకు జోలె కట్టవచ్చు ॥అయ్యయ్యో॥

**కులగోత్రాలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు పి.బి.శ్రీనివాస్, జమునారాణి**

ప)డు: రావే రావే బాలా హల్లో మైడియర్ లీలా ఇటు రావే ఇటు రావే ఐలయూ

మె : పోవోయ్ పోవోయ్ బావా– ఎందుకీ పెడత్రోవ ఈ పల్లెల్లో మన పల్లెల్లో
సాగవీ వేషాలు– చాలు నీ సరసాలు ఇక చాల్లే ఇక చాల్లే

డు : టిప్పు టాప్పు దొరసాని అప్టుడేట్ అలివేణి ఈ రోజుల్లో మన ఫోజుల్లో
ఇది దొరల ఫ్యాషనే రాణీ

మె : పెద్దవాళ్ళు చూస్తారూ– దేహశుద్ధి చేస్తారు డు: వాట్!

మె : పచ్చిపచ్చి లవ్ చూపావంటే పిచ్చాసుపత్రిలో వేస్తారు– నోనో ॥ఈపల్లె॥

డు : తప్పేమున్నది మేడం– నాతో షికారు రావడం

మె : ఇక్కడ పుట్టినవాళ్ళం ఎందుకు మనకీ మేళం ॥ఈ పల్లెల్లో॥

**కులగోత్రాలు** **శ్రీశ్రీ, ఎస్.రాజేశ్వరరావు పి.బి.శ్రీనివాస్,మాధవపెద్దిసత్యం**

ప) : మామా! శత్రుభయంకరనామా! అందానికి చందమామా బలమున గామా
నీవేకదమా ధీమా గుణధామా! విశ్వదాభిరామా! మామా!

డు : కారుమబ్బుల బారు సౌరునేలెడి తీరు కోరమీసము పొందు కోరుకొందు
మృగరాజు జూలునే తెగనాడ జాలు! నీ ఘన మీసము పసందు కనుల
విందు గండుచీమల దండు కదలాడినటులుండు నీ మీసము తెరంగు
నీలిరంగు హ! మెలిబెట్టి నిలబెట్టు మీసాల రోసాలు గగనమండలముపై
కాలు దువ్వు ఎవరు మోయుచున్నారు? ఈ అవని బరువు
ఆదిశేషుడా? కూర్మమ్మా? కాదు కాదు అష్టదిగ్గజకూటమా? అదియు
కాదు అయితే మారేదయ్యా? మామ మీసాలే భువికి శ్రీరామ రక్ష

**పెళ్ళికానుక** **ఆత్రేయ, ఎ.ఎమ్.రాజా** **ఎ.ఎమ్.రాజా, పి.సుశీల**

ప)డు: వాడుక మరచెదవేల నను వేడుక చేసెదవేల నిను చూడని దినము
నా కొక యుగమూ నీకు తెలుసును నిజమూ నీకు తెలుసును నిజమూ

మె : వాడుక మరువను నేను నిను వేడుక చేయగలేను నినుచూడని క్షణమూ
నా కొక దినమూ నీకు తెలుసును నిజమూ నీకు తెలుసును నిజమూ

ఇద్దరు: ఆఁ.......

డు : సంజరంగుల చల్లని గాలుల మధురరాగము మంజులగానము తేనె
విందుల తీయని కలలూ మరచిపోయిన వేళా ఇక మనకీ మనుగడ
ఏలా నీ అందము చూపీ డెందము ఊపీ ఆశ రేపెద వేలా...ఆశ రేపెద వేలా

డు : సంజరంగులు సాగినా చల్లగాలులు ఆగినా కలసి మెలసిన కన్నులలోన
మనసు చూడగ లేవా మరులు తోడగ లేవా ॥వాడుక॥

ఇద్దరు: ఆఁ.....

డు : కన్నులా ఇవి కలల వెన్నెలా చిన్నె వన్నెల
చిలిపి తెన్నులా మనసు తెలిసీ మర్మమేలా

మె : ఇంత తొందర ఏలా... ఇటు పంతాలాడుట మేలా
నా కందరికన్నా ఆశలు వున్నా హద్దు కాదనగలనా హద్దు కాదనగలనా...

ఇద్దరు: వాడని నవ్వుల తోడ నడయాడెడు పువ్వుల జాడ అనురాగము
విరిసీ...లోకము మరచీ ఏకమౌదము కలసీ... ఏకమౌదము కలసీ.....

**పెళ్ళికానుక** **ఆరుద్ర, ఎ.ఎమ్.రాజా** **ఎ.ఎమ్.రాజా, పి.సుశీల**

ప)మె: కన్నులతో పలకరించు వలపులు ఎన్నటికీ మరువరాని తలపులు రెండూ ఏకమై

డు : ఓహో.... మె: ప్రేమే లోకమై డు: ఆహా..... మె: నా మది పాడే పరాధీనమై

డు : అలాగా? మె: చల్లనివేళ మల్లెల నీడ చక్కనిదొంగా దాగెనట దారులు
కాచి సమయము చూచి దాచిన ప్రేమ దోచెనట మరల వచ్చెను....
మనసే ఇచ్చెను అతనే నీవైతే ఆమే నేనట

డు : నిజంగా? మె: ఊఁ....ఊఁ....
నల్లని మేఘం మెల్లగ రాగా నాట్యము నెమలి చేసినది
వలచినవాడు సరసకు రాగా ఎంతో సిగ్గు వేసినదీ తనివితీరా...తనలో
తానే మనసే మురిసింది.... పరవశ మొందగా...

డు : ఐ సీ.... మె: కన్నులతోపలకరించు వలపులు ॥కన్నులతో॥

**పెళ్ళికానుక** **ఆత్రేయ, ఎ.ఎమ్.రాజా** **జిక్కి**

ప)మె: పులకించని మది పులకించు వినిపించని కథ వినిపించు
అనిపించని ఆశల వించు మనసునే మరపించు గానం
మనసునే మరపించు.. రాగమం దనురాగ మొలికి

రక్తి నొసగును గానం రేపు రేపను తీపికలలకు రూపమిచ్చును గానం
చెదిరిపోయే భావములకు చేర్చికూర్చును గానం
జీవ మొసగును గానం... మది చింత బాపును గానం....
వాడిపోయిన పైరులైనా నీరు గని నర్తించును కూలిపోయిన తీగయైనా
కొమ్మ నలిమి ప్రాకును కన్నె మనసు ఎన్నుకొన్న తోడు దొరికిన మరియు
దోర వలపే కురియు.... మది దోచుకొమ్మనీ తెలుపు.....

**భార్యాభర్తలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **ఘంటసాల, జిక్కి**

ప)మె: జో జో జో జో జో జో చూచి చూచి కళ్ళు కాయలే కాచాయి
చుక్కలా నీ తండ్రి ఊడి పడ్డాడూ చక్కనీ నా బాబు జోజో
చల్లనీ నా తండ్రి జోజో

డు : రెక్కలూ గట్టుకొని రివ్వునా వాలాను రేయింబగళ్ళు నిను తలచుకొని
మురిశాను మురిపాల మొలకవూ జోజో ముద్దులూరించేవు జోజో ॥చూచి॥

మె : కాకితో ఒకసారి కబురంపినావని కలలోన నిను చాల కలవరించాను

డు : కాశీకి పోయినా గంగలో మునిగినా నిను మరువ కున్నాను జోజో
నిలువ లే కున్నాను జోజో ॥చూచి॥

మె : ఏవూళ్ళూ తిరిగావు ఏమేమి చేశావు ఎవరితో సరదాలు తీర్చుకొచ్చావు

డు : ఇంత చక్కని రంభ ఇంటిలో ఉండగా ఇతరులతో పని ఏమి జోజో
ఇది మంచి సమయము జోజో ॥ఇదిమంచి॥

**భార్యాభర్తలు** **కొసరాజు, ఎస్.రాజేశ్వరరావు** **మాధవపెద్ది,స్వర్ణలత**

ప) : కనకమా! చిట్టి కనకమా! ముద్దు కనకమా! నామాట వినుమా!
మనము కలసిమెలసుంటే అప్పీలు లేదుసుమా! కనకమా!
చిట్టి కనకమా! నామాట వినుమా!

మె : కలసి మెలిసున్నందుకేగా నీవు కరుణ జూపించావు బాగా ॥కలసి॥
కల్ల కపటములేని నా కన్నతండ్రిని 2 వేటాడి వేధించి వెళ్ళగొట్టావుగా

డు : ఆలు మగలకు మధ్య చూడు మామ అడ్డముంటే ఎంతోగోడు 2
ఆనందముగ మనము అనుభవించాలంటే 2 అడుగడుగునా మనకు
గుదిబండ అయినాడు కనకమా!... నామాట వినుమా!!

మె : అన్యాయమగు మాటలేల అవ్వ అపహాస్యములు చేయనేల 2
అల్లారుముద్దుగా నా కోరికలు తీర్చి ఉల్లాసముగ నన్ను ఓదార్చవేల
డు : మెడనిండ సొమ్ములు పెడతాను కంచి పట్టుచీరలు కట్టబెడతాను 2
ఇల్లంత స్వర్గంగ మార్చివేస్తాను 2 ఇంతకన్నా మిచి ఏమిచేస్తాను ॥కనకమా॥

**పూజాఫలము** **సి.నారాయణరావు, ఎస్.రాజేశ్వరరావు** **ఎస్.జానకి**

ప) : పగలే వెన్నెల- జగమే ఊయెల కదలే ఊహలకే- కన్నులుంటే
పగలే వెన్నెల- జగమే ఊయెల నింగిలోన చందమామ తొంగిచూచే
నీటిలోన కలువభామ పొంగివూచె ఈ యనురాగమే జీవనరాగమై
ఎదలో తేనెజల్లు కురిసిపోదా ॥పగలే॥

చ1) : కడలి పిలువ కన్నెవాగు పరుగుదీసె మురళిపాటవిన్న నాగు శిరసునూపె
ఈయనుబంధమే మధురానందమై ఇలపై నందనాలు నిలిపిపోదా ॥పగలే॥

చ2) : నీలిమబ్బు నీడలేచి నెమలి ఆడె పూలబుతువు సైగచూచి పికముపాడె
మనసే వీణగా ఝణఝణ మ్రోయగా బ్రతుకే పున్నమిగా విరిసి పోదా ॥పగలే॥

**అమరశిల్పి జక్కన్న** **సముద్రాల, ఎస్.రాజేశ్వరరావు మాధవపెద్ది, వసంత**

ప) : మల్లెపూల చెండులాంటి చిన్నదానా మనసంత నీ మీద పిల్లదాన

మె : చూడ చూడ వేడుకైన చిన్నవాడ చూడకోయి నిక్కి నిక్కి సొగసుగాడ

డు : కొమ్మల్లో పండువే మె: కోరంగ రాలునా

డు : కొమ్మనే గుంజితే మె: కొంగులోన రాలునే

డు : మన సంగతేమిటే సందెకాడ

మె : మా అన్న నడగరా అందకాడ ॥మల్లెపూల॥ చూడచూడ॥

డు : పూరించి పోతావు నువు కొంటెగా మె: పరువాలు నీపాలుఅని అంటిగా

డు : వరిచేల మీద వట్టేసి పోయే

మె : సరసోళ్ళు సూత్తారు రాలుగాయీ ॥మల్లెపూల॥ చూడచూడ॥

డు : పట్టుచీర జరీరైక పట్టుకు రానా

మె : తాళిబొట్టు నగనట్రా తప్పక తేరా

డు : అవుర బుల్లీ అల్లరి పిల్లా అత్తకూతురా మేనత్త కూతురా

మె : రంగేళీ రంగా సింగారీ సింగా రచ్చ మానరా నీ పిచ్చి మానరా॥మల్లెపూవా॥

**హంతకులొస్తున్నారు జాగ్రత్త సి.నారాయణరెడ్డి, విజయాకృష్ణమూర్తి ఘంటసాల**

ప) : అమ్మాయీ- ఓ అమ్మాయీ నువ్వు గమ్మత్తుగా ఇటు రావాలి
నీ చేయి నాచేయి- నాజూకుగా పెనవేయాలి ॥అమ్మాయీ॥

చ1) : బెళుకు చూపుల నీ నయనాలు తళుకుమంటె అదే పదివేలు
నిన్నుగని- రివ్వుమని నింగికి పొంగెను పరువాలు ॥అమ్మాయీ॥

చ2) : చిలిపి నవ్వులు దాగవులే- లే వలపు పొంగులు ఆగవులే- లే
కదలకు- బెదరకు కమ్మని కాలం మనదేలే ॥అమ్మాయీ॥

**ఆశాజీవులు విశ్వనాథం- రామ్మూర్తి మాధవపెద్ది సత్యం,ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : రారా నా ఇంటికి ఒంటిగ నిదుర రాదు నా కంటికి
బోటిమీద నాది ఇల్లు బొంగరాలబోలు తలుపు
వంగి రార వన్నెకాడ చింగు తగిలిచిన్న పోయేవు ॥రారా॥

డు : ఇంటి వెనుక బావిముందు ఒంటి జామకాయ చెట్టు నీడ
జంట చిలుక కంటబడితే జాతరౌతది నన్ను పోనీవే రానే నీ జంటకి-
తోడుగ రాను పోవె నీయింటికి

మె : రాలుగాయి సిన్నవోడ రంగులన్నీ ఎరుకలేరా
రాసకొడకా నిన్ను దలచి రాతిరంతా వేగిపోయారా ॥రారా॥

డు : ఆకులేని అడవిలోన మేకలేలామేపె దమ్మీ
ఆసలేని వానివద్ద బాస లేలా ఓ సీనల్లమ్మీ ॥రానే॥

డు : నల్లదాన్నని ఒల్లవేమో నాణెమెంతని నమ్మవేమో
నల్లరేగడ దున్నిచూడు తెల్లజొన్నలు పండవేమో ॥రారా॥

ఇద్దరు: పోదామా ఇంటికి- జోడుగ ఎగిరిపోదమే మింటికి-

**కుంకుమ రేఖ ఆరుద్ర, మాస్టర్ వేణు ఘంటసాల, పి.సుశీల**

ప) : తీరెను కోరిక తీయతీయగా హాయిగ మనసులు తేలిపోవగ
కలసి ప్రయాణం కలుగు వినోదం కలలు ఫలించెను కమ్మకమ్మగా ॥తీరెను॥

మె : ఊహలలోనికి ప్రయాణము ఉందా మచటే నివాసము

డు : తేనెలు కురిశాయి మన జీవితాన చూసెడివారలు ఈసుచెందగా ॥తీరెను॥

మె : ఊహలలోనికి ప్రయాణము ఉందా మచటే నివాసము

డు : తేనెలు కురిశాయి మన జీవితాన చూసెడివారలు ఈసుచెందగా ॥తీరెను॥

మె : ఇలలో స్వర్గం ఇదేఇదే పాడెను నా మది పదేపదే
డు : పాటకు నామనసు పరవశమొంది తన్మయ మాయెను తనివి తీరగా॥తీరెను॥

**సర్కార్ ఎక్స్‌ప్రెస్ సత్యం పి.బి.శ్రీనివాస్,ఎస్.జానకి**

ప)డు: చెలికనులే కలువలనీ వెన్నెలకే అవి నెలవులనీ
కవులన్నది నిజమే కల్పనలు కావుసుమా
మె : వలచినవే మనసులనీ వయసునకే అవి సొగసులనీ
కవులన్నది నిజమే కల్పనలుకావు సుమా!
డు : నల్లని కురులే మబ్బులనీ అవి మల్లెల జల్లులు కురియుననీ
ఆ జల్లులలో ఆ ఘుమ ఘుమలో అనురాగాలే విరబూయుననీ
కవులన్నది నిజమే కల్పనలు కావుసుమా!
మె : నింగిన వెలిగే నెలరేడు కోనేటి కలువకు చెలికాడు
నిరుపేదైనా మహారాజైనా అనురాగంతో ఒకటౌదురనీ
కవులన్నది నిజమే కల్పనలు కావుసుమా!

**సర్కార్ ఎక్స్‌ప్రెస్ సత్యం ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) : పిలిచినది ఛ ఛ ఛ ఒయ్యారి కోరికోరి పిలిచినది ఛ ఛ ఛ అందాల
పూలదారి పరచినది ఛ ఛ ఛ సింగారి తేరితేరి చూసినది
వగలే కులికే సొగసులు చిలికినది బొంబాయి బీచిలో చలికాగమన్నది
మధురాసురేసు చవిచూడమన్నది హైదరాబాదు ఛ ఛ ఛ
ఆనందబాదు ఛ ఛ ఛ చూడని ఆకనులే కనులాకాదని పలికినది
జపాను గైషాతో ఆడుకోఅన్నది ప్యారిషు ఫేషన్ నేర్చుకో అన్నది
స్విట్జర్ లాండ్ ఛ ఛ ఛ స్కేటింగులాండ్ ఛ ఛ ఛ
చూడని ఆకనులే కనులాకాదని పలికినది

**సాక్షి దాశరథి, కె.వి.మహదేవన్ ఘంటసాల, పి.సుశీల**

ప) : సిలిపోడా సిన్నోడా సీరదోచు కున్నోడా సలిసలిగా వున్నదిరా
సరసాలు సాలునురా చుక్క నిన్ను ఎతుకుతుంటే ఎక్కడోయీ దాగున్నావూ
దుబ్బుచాటూ సందమామా దబ్బున బైటికిరారా
డు : సీర దొంగిలించానే శ్రీకృష్ణుడు నైనానే శ్రీ కృష్ణుడు నైనానే
రేపల్లె గోపెమ్మను ఏపుకు తింటున్నానే సొగసైనా సినదానా
సోగాకన్నుల దానా

మె : సలిసిలిగా వున్నదిరా సరసాలు సాలునురా
చిన్నదే నీదైనాకా చీర నీకుఎందుకురా
డు : సీరిస్తే ఏమిస్తావ్?
మె : నవ్విస్తా నిను నవ్విస్తా నవ్వించీ నిను కవ్విస్తా
డు : సీకటీ సీరాగట్టి సిగ్గులా రైకా దొడిగీ టెక్కూ గిక్కూ
ఒగ్గేసి రారా టక్కరి సుక్కా....

**సాక్షి** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **పి.సుశీల**

ప) : అమ్మకడుపుచల్లగా అత్తకడుపు చల్లగా బతకరా బతకరా పచ్చగా
నీకునేనుంటా వెయ్యేళ్ళుతోడుగా నీడగా

చ1) : నా మెడలో తాళిబొట్టుకట్టరా నా నుదట నిలువు బొట్టు పెట్టరా
నీ పెదవిమీద సిరునవ్వు సెరగదురా నీ సిగపూవుల రేకైనా
వాడదురా వాడదురా బతకరా బతకరా పచ్చగా ॥అమ్మకడుపు॥

చ2) : చల్లని అయిరేణికి మొక్కరా సన్నికల్లు మీదకాలు తొక్కరా
చల్లనేళ కంటనీరు వద్దురా నా నల్లపూసలే నీకు రక్షరా రక్షరా
బతకరా బతకరా పచ్చగా ॥అమ్మకడుపు॥

చ3) : నాకొంగు నీచెంగూ ముడివేయరా నాచేయి నీచేయి కలపరా
ఏడడుగులు నాతో నడవరా ఆ యముడైనా మనమద్దికి రాడురా
రాడురా బతకరా బతకరా పచ్చగా ॥అమ్మకడుపు॥

**జ్వాలాద్వీప రహస్యం సి.నారాయణరెడ్డి,ఎస్.పి.కోదండపాణి ఘంటసాల, పి.సుశీల**

ప) : లే లే లేత వయసుగల చినదానా నువు లేచి లేచి యిటు రావేలా
రా, రా రాచవన్నెగల చినవాడా నువు రావనుకొంటిని ఈ వేళా ॥లేలే॥

చ1) : ఏ మూల దాగున్నావో ఏ పూల చాటున్నావో
ఏ గాలి పల్లకిపైన ఏతెంచినావో...
నీచెంతనె నిలుచున్నాను నీ చెక్కిలిలో వున్నాను
ముద్దుగ మెరిసే నీకనుపాపల అద్దములోనే ఉన్నాను ॥లేలే॥

చ2) : ఆనాడు కనుగొన్నాను ఆపైన కలగన్నాను
నీ నీడ లేని నాడు నిదురించలేను
నీ కలువల కన్నులు నావే నీ వలపుల వన్నెలు నావే
అందీ అందక అలలై సాగే అందాలన్నీ నావేలే ॥లేలే॥

**జ్వాలాద్వీప రహస్యం** **దాశరథి** **ఘంటసాల, పి.సుశీల**

ప) : చుక్కలన్ని చూస్తున్నాయీ చుక్కలన్ని చూచేనూ ఫక్కున నవ్వేనూ-
ఎక్కడైన దాగుందామా- చక్కనైన చినవాడా
చందమామ వస్తున్నాడు చందమామ వచ్చేనూ
నిన్ను నన్న చూసేనూ- ఎక్కడైన దాగుందామా- అందమైన చినదానా

చ1) : మల్లెతీగమాటున- కళ్ళు కలుపుకుందామా కళ్ళలోని కోరికతో
మనసు నింపుకుందామా మల్లె తీగమాటున- మల్లెలన్ని చూచేనూ
కళ్ళలోని కోరికలు- మల్లెలే కాజేయులే ॥చుక్కలన్ని॥

చ2) : కొలనులోని నీళ్ళలో కొంతసేపు వుందామా
కలలుగనే హృదయంలో వలపు నిలుపుకుందామా
కొలనులోన దాగుంటే అలలు మనను చూచేనూ
వలపులోని తీయదనం- అలలే కాజేయులే ॥చందమామ॥

చ3) : నా కన్నుల చాటుగా- నిన్ను దాచుకుంటానే
నీ కౌగిలి మాటుగా- నేను నిదురపోతాలే
నేను నీకు తోడునే- నేను నీకు తోడునే
నీవు నేను ఒకటైతే- జీవితము స్వర్గమే ॥చుక్కలన్ని॥

**ఇలవేలుపు** **ఎ.ఎమ్.రాజా, జిక్కి**

ప)మె: చల్లని రాజా ! ఓ చందమామా! నీకథలన్ని తెలిశాయి ఓ చందమామా!
నా చందమామా! ॥చల్లని॥
పరమేశుని జడలోన చామంతిని- నీలి మేఘాలనాదేటి పూబంతిని
నిను సేవించెదా- నను దయచూడవా?
ఓ వన్నెల వెన్నెల- నాచందమామా ॥చల్లని॥

డు : చల్లనిరాజా! ఓ చందమామా! నీ కథలన్ని తెలిశాయి ఓ చందమామా!
నా చందమామా! నినుచూసిన మనసెంతో వికసించుగా
తొలి కోరికలెన్నో చిగురించుగా ఆశలూరించునే- చెలి కనుపించునే
చిరునవ్వుల వెన్నెల కురిపించునే ॥చల్లని॥

మె : చల్లని రాజా! ఓ చందమామా! నీ కథలన్ని తెలిశాయి ఓ చందమామా!
నా చందమామా! ॥చల్లని॥

**లక్షాధికారి** **కొసరాజు, టి.చలపతిరావు** **మాధవపెద్ది సత్యం**

ప) : ఓహో అందమైన చిన్నదానా బంగారు వన్నెదానా
ఓహో నీలిరంగు చీరెదానా బలే నెరజాణా, నా మీద కోపమా
ఇటు చూడు ఒక్కసారి హరిలో రంగ హోరి
హల్లో మై డార్లింగ్ ఐ లవ్ యూ ॥ఓహో॥

చ1) : కులాసా నవ్వులు చిలకగదే, తుఫానుగ బుసలు ఇక మానగదే
తుఫానుగ లేచి, తమాషగా చూచి, నా మనస్సును దోచి
వేశావులే పేచి, నామీద కోపమా....ఇటు చూడు ఒక్కసారి...॥ఓహో॥

చ2) : వయ్యారము నీలో వున్నదిలే గయ్యాళి ఫోజులు ఎందుకులే
నీ పోకిరి కళ్ళు ఆ కళ్ళల్లో త్రిల్లు ఎవ్వానికి దక్కు, అవ్వానిదే లక్కు
కాదేమో చెప్పుమా– ఇటు చూడు ఒక్కసారి... ॥ఓహో॥

చ3) : తరింతును లేవే నిను వలచి, సుఖింతు హాయిగా నిను తలచి
నిన్నే కలగంటా, నువ్వే నాజంట, నీవెంటబడి వస్తా, కాదంటే పడి చస్తా
ఇంకేల కోపమా– ఇటు చూడు ఒక్కసారి హరిలో
రంగ హోరి హల్లో మై డార్లింగ్ ఐ లవ్ యూ ॥ఓహో॥

**దాగుడు మూతలు** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **పిఠాపురం, స్వర్ణలత**

ప) : డివ్విడివ్విడివ్విట్టం నువ్వంటేనే నాకిష్టం
మె : డీడిక్కంది అదృష్టం గట్టెక్కింది మన కష్టం
డు : బాజాలతో బాకాలతో– పందిట్లో ఇద్దరం ఒకటౌదాం
మె : బాజాలతో బాకాలతో– పందిట్లో ఇద్దరం ఒకటౌదాం ॥డివ్విడివ్వి॥
డు : అందరు చుట్టలు వస్తారు ఆనందమానందమంటారు
మె : అబ్బాయి తొందర చూస్తారు తాము అటు తిరిగి పకపక నవ్వేరు॥డివ్విడివ్వి॥
మె : కవ్వించి సిరులెన్ని కలిసొచ్చినా– కాబోవు పెళ్ళామె కడు పచ్చనా

డు : కొండకు వేశాను ఒక నిచ్చెనా– నీకొంగు
తగిలితే ఒళ్ళు నునువెచ్చనా ॥డివ్విడివ్వి॥

డు : బుక్కా వసంతాలు చల్లుకుంటాం– ఎంచక్కా తలంబ్రాలు పోసుకుంటాం

మె : దీవించివేస్తారు అక్షింతలు ఇక అవుతాయి సౌఖ్యాలు లక్షింతలు ॥డివ్విడివ్వి॥

**కంచుకోట** **కొసరాజు, కె.వి.మహదేవన్** **జమునారాణి, పిఠాపురం**

ప) : భం భం భం భం పట పట పట పట భజగోవిందం ఏమిటో
యీ అనుబంధం ఎందుకో ఈ ఆనంధం....

డు : జం జం జం జం జం బలె బలె బలె బలె చిటపట బంగారం
ఏనాటిదో యీ అనుబంధం చూడవే బ్రహ్మానందం.....

మె : అయ్యను మోసంచేశావు బావయ్యను మడుగులో తోశావూ
అమ్మ బాబో నిను నమ్మినందుకు నట్టనడేటను ముంచేస్తావూ.....

డు : సందేహంలో పడతావేలా ఏల అందరిలా నన్ననకే బాలా బాల
పూలలోన నీవోలలాడగా జోల పాడెదనె యిలా యిలా జోజోజోజోజో

మె : ప్రేమ ఒలక బోస్తున్నావా నాటకాలు వేస్తున్నావా అసలు
సంగతి బైటికి వస్తే అయ్యా అపుడేమౌతావూ.......

డు : ఏమౌతానా? విను! ఇంటికి అల్లుడనౌతానే నీకు ఎదురుగానే
కూర్చుంటానే మళ్ళీ మళ్ళీ మాట్టాడావా భజన చేస్తు
కూర్చుంటానే రామ భజన చేస్తు కూర్చుంటానే
హరి హరీలరంగ హరి వైకుంఠవాస హరి మనయిద్దరికి సరి
మాట్టాడబోకు మరి శ్రీమద్రమారమణ గోవిందో హరి!

**నిలువుదోపిడి** **ఆరుద్ర, కె.వి.మహదేవన్** **పిఠాపురం, ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)మె: నీ బండారం పైన పటారం నీ బతుకంతా లోన లొటారం

డు : నీ వ్యవహారం యింకా ఘోరం నీ బతుకంతా కాకి బంగారం.....

మె : ఊరివాళ్ళ కారుల్లో జోరుగ ఊరేగలేద?

డు : ఏరికోరి ఎరువు జరీ చీరలన్నీ కట్టలేద?

మె : కల్లబొల్లి దర్జాతో కాలరెత్తి తిరగలేద?

డు : చెల్లినంతకాలం నువ్ జమాయించి వెలగలేద? ॥నీబండారం॥

చ1మె: ఉన్న సరుకు తక్కువ ఊరఫోజులు ఎక్కువ
అన్నానికి గతిలేదు వన్నెమీద మక్కువ

డు : బొడ్డున మాణిక్యంతో పుట్టలేదు ఎవ్వడూ సొమ్ములెవరివైనా
నువ్వుషోకు చెయ్యక తప్పదు ॥నీబండారం॥

మె : అప్పుచేసి పప్పుకూడు ఆరగింపు లెందుకు?

డు : తప్పులేదు ప్రాప్తిలేక అప్పుకూడ పుట్టదు

మె : పేరు గొప్ప ఊరుదిబ్బ నిలువెల్ల బూటకం

డు : వివరిస్తే యింతేలే ప్రతివాడి జాతకం.... ॥నీబండారం॥

**పాడిపంటలు ఆత్రేయ, కె.వి.మహదేవన్ వసంత,పి.సుశీల**

ప) : అట్లతద్దోయ్ ఆరట్లోయ్ ముద్దపప్పోయ్ మూడట్లోయ్
ముద్దుగుమ్మ పట్నం బొమ్మకు వడ్డిద్దాం వేడట్లోయ్

చ1) : కమ్మని కొబ్బరి నీళ్లను కల్తీ చేసే దెందుకూ
కైపున మాడ్చేదెందుకు పూతలు చిగురాకంటి పెదవులను
పొగతో మాడ్చేదెందుకు పూతలు పెట్టేదెందుకు
మాగాలి వెలుగూ నీరు కావలిస్తేంత కైపెక్కిస్తాయ్
పాలు వెన్న మీగడలు పడుచుదనానికి వెన్నెలు తెస్తాయ్॥అట్లతద్దోయ్

చ2) : బట్టలు వేసేదెందుకు ఒంటిని కప్పేటందుకు
కంటికి నచ్చేటందుకు బట్ట బయలుగా బయటెట్టేవి–బట్టలుకాలేవు
పిడికిలి మూసి పెట్టినప్పుడే అందానికి అందంవచ్చేది ॥అట్లతద్దోయ్

చ3) : కట్టు బొట్టు జుట్టు పుట్టుక తెలిపేవి పెట్టని నగలే అవి హద్దు
వద్దు అణుకువలు విద్యను మించేవి ముద్దులు పెంచేవి చేతికి పెట్టు
గోరింటాకు కళ్లకు దిద్దు కాటుకరేకు తెలుగుతనాన్ని పుణికి
పుచ్చుకో తెలుగు పిల్లగా పేరు తెచ్చుకో ॥అట్లతద్దోయ్